సూర్య 17వ వసంతంలోకి... www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం | 9 ఆగస్టు 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 249
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం...నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
ప్రజ్ఞ
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, శ్రావణ మాసం శుద్ధ పంచమి రా.11.51, హస్త రా.12.47, వర్జ్యం ఉ.7.28 నుంచి 9.14 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.17 నుంచి 9.17 వరకు తిరిగి మ.12.30 నుంచి 1.20 వరకు

## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



● 582 పాయింట్ల నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్ ● ఆర్బీఐ ప్రకటన సమయంలోనే కాసేపు లాభాల్లో కనిపించిన స్టాక్స్ ● అంతర్జాతీయ ప్రతికూల సంకేతాలతో నష్టాల్లో మార్కెట్లు

5 లో

## నేడు ఆపిల్ సంస్థ హెడ్ క్వార్టర్‌కు రేవంత్




● అంగెన్ సంస్థ సీనియర్ లీడర్ షిప్‌తో చర్చలు ● పలు బిజినెస్ సంస్థలతో రౌండ్ టేబుల్ సమావేశం ● సీనియర్ ఎయిర్‌లైన్స్ లీడర్‌షిప్‌తో సైతం భేటీ ● సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన విజయవంతమయ్యే అవకాశం

7 లో

## జపాన్‌లో భారీ భూకంపం



● సునామీ హెచ్చరికలు జారీ ● రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 7.1గా నమోదు ● క్యుషు ద్వీపంలోని పలు ప్రాంతాలపై ప్రభావం ● సునామీతో పుకుషిమా దెబ్బతిన్న అణుకేంద్రం ● న్యూక్లియర్ రియాక్టర్లు సురక్షితం

6 లో

## వయనాడ్‌లో రేపు పర్యటించనున్న
# ప్రధాని మోడీ



6 లో

● 10న కేరళకు వెళ్లనున్న ప్రధాని ● హెలికాప్టర్ ద్వారా ఏరియల్ వ్యూ చేసే అవకాశం ● పార్లమెంటు సమావేశాల వల్ల కేరళ వెళ్లలేకపోయిన మోడీ ● కేంద్రం ఆదుకుంటుందని సీఎం విజయన్‌కు ప్రధాని భరోసా



కేరళలో వర్ష విధ్వంస ప్రాంతాల్లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించనున్నారు. ఈనెల 10వ తేదీన పర్యటించనున్నట్లు సమాచారం. గత నెలలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలు.. వరదలతో కొండచరియలు విరిగి పడిన విషయం తెలిసిందే. శిథిలాల కింద చిక్కుకొని దాదాపు 440 మందికిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికీ ఆ ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ఘటనలో వందమందికిపైగా ప్రజల ఆచూకీ లభించడంలేదు. పరిస్థితిపై స్పందించిన కేంద్రం బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ప్రధాని మోడీ అభయం ఇచ్చారు.

## నిబద్ధతతో పనిచేసిన వారికే
# నామినేటెడ్ పదవులు

● కేంద్ర సహకారంతో రాష్ట్ర సమగ్రాభివృద్ధి ● జగన్ రెడ్డిది నేరస్థుల గుంపు ● త్వరలోనే జన్మభూమి 2 నిర్వహిస్తాం ● 55 రోజుల్లో పాలనా విజయాల బాట ● రూ.100కే పార్టీ సభ్యత్వం పార్టీ సభ్యుల ప్రమాద బీమా రూ.5 లక్షలకు పెంపు

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది.



2 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## స్పీకర్ హక్కులను
# కాలరాస్తున్నారు
### అఖిలేశ్ వ్యాఖ్యలపై అమిత్ షా సీరియస్

● ఇది సభాపతిని అవమానించడమే ● స్పీకర్ హక్కులకు ప్రతిపక్షాలు పరిరక్షకులు కాదు ● లోక్‌సభలో నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి అమిత్ షా



6 లో

పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే లోక్సభలో కేంద్రమంత్రి అమిత్ షా, సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మధ్య మాటల యుద్ధం నడిచింది. స్పీకర్ హక్కులకు భంగం కలిగిస్తున్నారంటూ అఖిలేశ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీశాయి.

## తెలుగు రాష్ట్రాల్లో నిండుకుండల్లా
# జలాశయాలు

● భారీ వర్షాలు, వరదలతో జలకళ ప్రకాశం బ్యారేజ్ దగ్గర 70 గేట్లు ఎత్తి వేత ● అటు నాగార్జునసాగర్ దగ్గర 26 క్రస్ట్ గేట్లు ఎత్తి వేత

తెలుగు రాష్ట్రాల్లో ప్రాజెక్టులు నిండుకుండల్లా మారాయి. ప్రకాశం బ్యారేజ్‌కు వరద ఉధృతి పెరిగింది. దీంతో మొత్తం 70 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు అధికారులు. ప్రాజెక్టు దగ్గర ప్రస్తుతం ఇన్ ఫ్లో 2 లక్షల 93 వేల 141 క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 2 లక్షల 79 వేల 150 క్యూసెక్కులుగా ఉంది.



2 లో

## ఏపీకి 8
# కుంకి ఏనుగులు

● ఎకో టూరిజం అభివృద్ధికి ఏపీ, కర్ణాటక ఉమ్మడి కార్యాచరణ ● అటవీ సంపద రక్షణకు ఉపగ్రహ ఆధారిత నిఘా ● ఇరు రాష్ట్రాల మధ్య ఏడు అంశాలపై చర్చ ● మీడియా సమావేశంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ఏపీకి ఏపీకి 8 కుంకి ఏనుగులు అందించేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ తెలిపారు. గురువారం బెంగళూరులో కర్ణాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో, కర్ణాటక అటవీ అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ సమావేశమయ్యారు.



2 లో

## అంతా ఇంతే!




మళ్లీ శ్రమదానం తప్పదన్నమాట

## వక్ఫ్ చట్టం సవరణ బిల్లుపై
# విపక్షాల నిరసన

● 40 సవరణలతో లోక్‌సభ ముందుకొచ్చిన బిల్లు ● విపక్షాల వ్యతిరేకతతో కేంద్రం ఓ అడుగు వెనక్కి ● జేపీసీకి పంపడానికి ఓకే అన్న కేంద్రం ● ముస్లిం సమాజం డిమాండ్ల మేరకే సవరణలు : కేంద్రం




6 లో

వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు తెచ్చే దిశగా రూపొందించిన సవరణ బిల్లు గురువారం లోక్సభ ముందుకొచ్చింది. దీనిపై విపక్షాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని పంపుతామని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు.

## మాజీ సీఎం బుద్ధదేవ్
# భట్టాచార్య ఇకలేరు



6 లో

● అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భట్టాచార్య (80) ● 11 ఏళ్ల పాటు సీఎంగా పనిచేసిన భట్టాచార్య ● 201లో అధికారం కోల్పోయిన నాటి నుంచి రాజకీయాలకు దూరం ● జ్యోతిబసు సర్కార్‌లో డిప్యూటీగా పనిచేసిన భట్టాచార్య

## వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం
# 4 లక్షల మంది రైతులకు శాపం



● రైతుల ఆశలను కూటమి సర్కారు ఆవిరి చేస్తోంది ● రైతులు కోరిన విత్తనాలు ఇవ్వడంలేదని ఆరోపణ ● 48 గంటల్లో జేజీఎల్-384 రకం విత్తనాలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ ● ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

వివరాలు-2లో




● రైతుల ఆశలను కూటమి సర్కారు ఆవిరి చేస్తోంది ● రైతులు కోరిన విత్తనాలు ఇవ్వడంలేదని ఆరోపణ ● ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

# వ్యవసాయశాఖ నిర్లక్ష్యం 4 లక్షల మంది రైతుల పాలిట శాపం

అమరావతి బ్యూరో.... నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టు కింద సాగునీరు వచ్చిందని సంతోషపడే లోపే, వ్యవసాయశాఖ నిర్లక్ష్యం 4 లక్షల మంది రైతుల పాలిట శాపంలా మారిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. డిమాండ్ ఉన్న పంటల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతులను ఆశలను పూర్తిగా ఆవిరి చేస్తున్నారని, క్రాప్ హాలిడే నుంచి బీడు భూములను సాగులోకి తీసుకువద్దామనే రైతు ఆశను మళ్లీ చంపుతున్నారని షర్మిల మండిపడ్డారు. పోలీసులను కాపలా పెట్టి టోకెన్లు ఇవ్వడం ఏంటి? పదో, పరకో ఇచ్చి కౌంటర్లు మూసేయడం ఏంటి? రైతులు అడిగింది కాకుండా, సర్కారుకు నచ్చిన విత్తన రకం కొనాలని ఒత్తిడి చేయడం ఏంటి? మహిళలు అని చూడకుండా విత్తనాల కోసం వర్షంలో నిలబెడతారా? తొక్కిసలాట జరుగుతుంటే చోద్యం చూస్తారా? రైతు పక్షపాతి అని చెప్పుకునే కూటమి ప్రభుత్వానికి ఇది తగునా? పది రోజులుగా కాళ్లు అరిగేలా రైతులు విత్తన కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తుంటే కనిపించడం లేదా? అంటూ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. వెంటనే, 48 గంటల్లో జేజీఎల్-384 రకం విత్తనాలు 15 వేల క్వింటాళ్లు రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ విత్తనాన్ని సైతం రాయితీ జాబితాలో చేర్చాలని కోరారు. బ్లాక్ మార్కెట్ దందాను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# నిబద్ధతతో పనిచేసిన వారికే నామినేటెడ్ పదవులు

● కేంద్ర సహకారంతో రాష్ట్ర సమగ్రాభివృద్ధి ● జగన్ రెడ్డిది నేరస్థుల గుంపు ● త్వరలోనే జన్మభూమి 2 నిర్వహిస్తాం ● 55 రోజుల్లో పాలనా విజయాల బాట ● రూ.100కే పార్టీ సభ్యత్వం పార్టీ సభ్యుల ప్రమాద బీమా రూ.5 లక్షలకు పెంపు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది. మూడు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో ప్రజా రాజధాని అమరావతి-పోలవరం నిర్మాణం-నదుల అనుసంధానం, ఎనిమిది వెనకబడ్డ జిల్లాలకు కేంద్ర సహకారం, నామినేటెడ్ పోస్టుల భర్తీ, 22 ఏ దుర్వినియోగం, ఆగస్టు 15న అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవం, నరేగా, నీరు'చెట్టు బిల్లుల విడుదల, ప్రజావేదిక, ప్రజాదర్బార్‌లో వచ్చిన అర్జీల పరిష్కారానికి తగు యంత్రాంగం ఏర్పాటు, జన్మభూమి'2 ద్వారా పేదరికం లేని సమాజ నిర్మాణం, రూ.100కే పార్టీ సభ్యత్వంతోపాటు రూ.5 లక్షల ప్రమాద బీమా, ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి ఫేక్ ప్రచారం, విధ్వంస పాలనపై చర్చించారు. ఎన్నికల విజయంలో కీలకపాత్ర వహించిన చంద్రబాబునాయుడుగారిని పొలిట్‌బ్యూరో అభినందించింది. విభజన హామీల అమలుకు కేంద్ర బడ్జెట్‌లో చొరవ చూపిన కేంద్ర ప్రభుత్వాన్ని పొలిట్‌బ్యూరో అభినందించింది. పలు అంశాలపై నేతలకు చంద్రబాబు కీలక సూచనలు చేశారు. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసాలు, దోపిడీ, భూ కబ్జాలపై కూటమి ప్రభుత్వం విడుదల చేసిన ఏడు శ్వేతపత్రాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పార్టీ నేతలకు సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.... వివేక హత్య కేసులో సాక్ష్యాలు తారుమారు చేసేందుకు వైసీపీ నేతలు ఏ విధంగా ప్రయత్నించారో, మదనపల్లెలో భూ కుంభకోణాలకు సంబంధించిన సాక్షాలను తారుమారు చేసేందుకు కూడా అదే విధంగా కుట్ర చేశారు. వివేకాది గుండెపోటని ప్రచారం చేసినట్లే.. మదనపల్లెలో ఫైళ్లు దగ్ధాన్ని షార్ట్ సర్క్యూట్ అని ప్రచారం చేసి సాక్షాలు తారుమారు చేసే ప్రయత్నం చేశారు. వెంటనే స్పందించి ఉన్నతాధికారులను సంఘటనా స్థలానికి పంపడంతో వాస్తవాలు బట్టబయలయ్యాయి. పెద్దిరెడ్డి అక్రమాలపై ఒక్కరోజులోనే వేలాది మంది బాధితులు స్వచ్ఛందంగా వచ్చి ఫిర్యాదు చేశారంటే అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఏ విధంగా అరాచకాలకు పాల్పడ్డారో ఈ సంఘటన ద్వారా బట్టబయలయ్యింది.

**జగన్ రెడ్డిది నేరస్థుల గుంపు :** వైసీపీ అంటేనే నేరస్థులు, అరాచకవాదులని చంద్రబాబు అన్నారు. ఆ పార్టీలో ఉండేది ప్రజలకు సేవ చేద్దామని కాదు ప్రజల ఆస్తులను దోచుకోవడానికి. 13 లక్షలకు పైగా అసైన్డ్ భూములను కాజేయడంతో పాటు 40 వేల ఎకరాల అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారు. మరో వైపు 22ఏ అధికార దుర్వినియోగానికి ఉపయోగించి వైసీపీ నేతలు పెద్ద ఎత్తున సెటిల్మెంట్లు, దందాలు చేశారు.

**55 రోజుల్లో పాలనా విజయాలు :** కూటమి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి హోదాలో చేసిన ఐదు సంతకాల అమలును ప్రారంభించామని చంద్రబాబు నాయుడు తెలిపారు. పింఛన్లు రూ.4 వేలకు పెంపు, 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ఇవ్వడం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన వంటి వాటిని ప్రభుత్వం అమలు చేస్తుంది. దాతల నుంచి విరాళాలు సేకరించి తిరుమలలో అన్నదాన కార్యక్రమం ఏ విధంగా చేపట్టామో అదే మాదిరి అన్న క్యాంటీన్లు విజయవంతంగా నిర్వహిస్తాం. ఒక్క రోజులోనే 98 శాతానికి పైగా పింఛన్లను పంపిణీ చేసి వృద్ధులు, వికలాంగులు ఎవరూ ఇబ్బందులు పడకుండా చేశాం. పీ4 విధానం ద్వారా పేదరిక నిర్మూలన, సంపద సృష్టికి కృషి చేస్తాం. అలాగే ఇటీవల కురుసిన వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తుంది.


**త్వరలోనే జన్మభూమి 2 నిర్వహిస్తాం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి నీతి ఆయోగ్ సహకారంతో సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చంద్రబాబు నాయుడు తెలిపారు. విజన్ 2020 మంచి ఫలితాలను ఇచ్చిందని అలానే విజన్ 2047ను రూపొందిస్తాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన జన్మభూమి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. నాడు చేపట్టిన అభివృద్ధి పనులు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. ఇప్పుడు ప్రజల సహకారంతో జన్మభూమి 2 కింద ప్రజలందరి సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

**కేంద్ర సహకారంతో రాష్ట్ర సమగ్రాభివృద్ధి :** విభజన చట్టం హామీల అమలుకు సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి పొలిట్ బ్యూరో ధన్యవాదాలు తెలియజేసింది. అమరావతి నిర్మాణానికి, పోలవరం పూర్తి చేయడానికి, 8 వెనకబడ్డ జిల్లాల అభివృద్ధికి అవసరమైన నిధులు ఇవ్వడానికి సత్వరమే అంగీకరించడం శుభ పరిణామం. పోలవరం డయాం ఫ్రం వాల్ మూడు చోట్ల దెబ్బ తిన్నది. దానిపై ఏం చేయాలనేదానిపై కేంద్ర నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్రం యొక్క పునర్నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో అవసరం. ఏపీలో కూటమి ప్రభుత్వం సాధించిన అద్భుత విజయంతో ఢిల్లీలోనూ మనకు ప్రత్యేక గౌరవం లభిస్తోంది.

**రూ.100కే పార్టీ సభ్యత్వం ' పార్టీ సభ్యుల ప్రమాద బీమా రూ.5 లక్షలకు పెంపు :** పార్టీ సభ్యులకు ఇచ్చే ప్రమాద బీమాను రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతూ పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుంది వాట్సాప్ ద్వారా సభ్యత్వ నమోదు చేసుకునే వెసులుబాటును కల్పించడం జరుగుతుంది. ఓటిపి ఎంటర్ చేసి రూ.100 రుసుం చెల్లించి సభ్యత్వం తీసుకోవచ్చు. పార్టీ సభ్యత్వం తీసుకున్నవారికి వెంటనే వాట్సాప్‌లోనే కార్డు అందజేయడం జరుగుతుంది. ఆ తర్వాత ఒరిజినల్ సభ్యత్వ కార్డును బూత్‌ల ద్వారా కార్యకర్తలకు అందజేయడం జరుగుతుంది. పార్టీ సంక్షేమ విభాగం ద్వారా ఇప్పటివరకు రూ.120 కోట్లు మేర ప్రమాద బీమా అందించడం జరిగింది. సంక్షేమ విభాగం తరువున పార్టీ కుటుంబ సభ్యులైన 1,672 మంది విద్యార్థులకు వారి చదువుల నిమిత్తం సుమారు రూ.2 కోట్ల 35 లక్షలు ఆర్థికం సహాయం అందించింది. విదేశాలలో చదువుతున్న, చదవాలనుకున్న సుమారు 180 మందికి కూడా అవసరమైన సహాయ, సహకారాలు అందించడం జరిగింది. పార్టీ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంపవర్‌మెంట్ విభాగం ద్వారా 2,437 మందికి వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించింది. ఎన్‌ఆర్ఐ టీడీపీ విభాగం ద్వారా 2 వేల మందికి శిక్షణను ఇచ్చి 850 మందికి రాష్ట్రంలో రెండు వందల మందికి విదేశాల్లో ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో కార్యకర్తలు వారి కాళ్ల మీద వారు నిలబడే విధంగా ఎంపవర్ మెంట్ చేయాలని నిర్ణయించాం. కార్యకర్తల కుటుంబాల విద్య, వైద్య, ఉపాధి కోసం పార్టీ అండగా ఉంటుందని చంద్రబాబు తెలిపారు.

**నిబద్ధతతో పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు :** నిబద్ధతతో కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని చంద్రబాబు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల త్యాగాలు మర్చిపోలేవి. ప్రభుత్వానికి, పార్టీకి సమాంతర ప్రాధాన్యత ఇస్తాం. గతంలో ఎన్నడూ చేయని విధంగా రాత్రంబవళ్లు కసరత్తు చేసి సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేసి అన్ని వర్గాల ప్రజల ఆమోదం పొందడం జరిగింది. ఇప్పుడు నామినేటెడ్ పోస్టుల విషయంలో కూడా అదే విధమైన కసరత్తు నిర్వహించి అర్హులైన వారందరికీ, ప్రజామోదం ఉన్నవారందరికీ పదవులు లభిస్తాయి. సిఫార్సులతో సంబంధం లేకుండా పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను గుర్తించి దశల వారిగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయడం జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి మంత్రులు తప్పనిసరిగా రావాలి. కార్యకర్తలు, ప్రజల నుంచి అర్జీలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నాము. రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేసిన జగన్ రెడ్డిని ఇంటికి పంపించాలనే ఉద్దేశంతో ఇతర రాష్ట్రాల్లో కూలీలుగా పనిచేస్తున్నవారు, వైసీపీ విధ్వంస పాలన వల్ల ఉపాధి కోల్పోయి వలస వెళ్లిన కార్మికులు కూడావచ్చి ఎన్నికల్లో ఓటేశారు. అలానే ఎన్నికల్లో ఎన్‌ఆర్ఐలు విదేశాల నుంచి వచ్చి ఏడాదిపాటు పనిచేసినవారు కూడా ఉన్నారు. సకాలంలో వర్షాలు పడి రిజర్వాయర్లు నిండటం శుభపరిణామం. వ్యవసాయ అనుకూల వాతావరణం ఏర్పడింది. జిల్లాల జనాభా దామాషాను బట్టి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని పొలిట్ బ్యూరో ప్రతిపాదించింది. వైసీపీ తప్పుడు ప్రచారాలు, కుట్రలను పార్టీ శ్రేణులంతా వెంటనే తిప్పి కొట్టి ప్రజా చెతన్యం పెంచాలి. ఉచిత ఇసుక వంటి వాటిపై దురుద్దేశంతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తగిన కృషి చేయాలని పొలిట్ బ్యూరో నిర్ణయించడం జరిగింది. ఈ చారిత్రాత్మ విజయంలో భాగస్వాములైన పార్టీ నాయకులు, కార్యకర్తలు సేవలు మరువలేనివని, వైసీపీ అవినీతి, అరాచకాలపై పోరాడి 52 రోజులపాటు జైలుకు వెళ్లొచ్చి, సమర్థవంతమైన నాయకత్వం అందించిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి పొలిట్ బ్యూరో ధన్యవాదాలు తెలియజేసింది

## తెలుగు రాష్ట్రాల్లో నిండుకుండల్లా జలాశయాలు



అమరావతి... తెలుగు రాష్ట్రాల్లో ప్రాజెక్టులు నిండుకుండల్లా మారాయి. ప్రకాశం బ్యారేజ్‌కు వరద ఉధృతి పెరిగింది. దీంతో మొత్తం 70 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు అధికారులు. ప్రాజెక్టు దగ్గర ప్రస్తుతం ఇన్ ఫ్లో 2 లక్షల 93 వేల 141 క్యూసెక్యులు కాగా, ఔట్ ఫ్లో 2 లక్షల 79 వేల 150 క్యూసెక్కులుగా ఉంది. మరోవైపు ప్రకాశం బ్యారేజి నుంచి నీటిని విడుదల చేయడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు అధికారులు. అటు ఏపీలోని చాలా ప్రాంతాల్లో వాగులు వంకలు ఉప్పొంగుతున్నాయి. దీంతో ముంపు బాధిత ప్రాంతాల ప్రజలను అలర్ట్ చేశారు. గత కొన్ని రోజులుగా ఏపీలోని చాలా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. అటు ఎగువ నుంచి వరద నీరు వచ్చి చేరడంతో ప్రకాశం బ్యారేజ్ జలకళను సంతరించుకుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 3 లక్షల 74 వేల 309 క్యూసెక్కుల నీరు వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో 26 క్రస్టు గేట్స్ ఓపెన్ చేసి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం ఇన్ ఫ్లో 3 లక్షల 74 వేల 304 క్యూసెక్కులుగా ఉంది. ఔట్ ఫ్లో 2 లక్షల 69 వేల 562 క్యూసెక్కులు ఉంది. ప్రస్తుత నీటి మట్టం 585.30 అడుగులకు చేరింది. పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు. నాగార్జునసాగర్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలుగా కాగా, ప్రస్తుతం 298 టీఎంసీలుగా ఉంది. ఇటు సాగర్ క్రస్ట్ గేట్లు ఓపెన్ చేయడంతో పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. కృష్ణమ్మ పరవళ్లను చూసేందుకు పిల్లా పాపలతో తరలివస్తున్నారు. దీంతో ఈ ఏరియాలో రోడ్లన్నీ ట్రాఫిక్‌తో నిండిపోతున్నాయి. వరద నీరు పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరువ కావడంతో నాగార్జునసాగర్ నుంచి దిగువకు నీటి విడుదల మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉంది.

# ఏపీకి 8 కుంకి ఏనుగులు

● ఎకో టూరిజం అభివృద్ధికి ఏపీ, కర్ణాటక ఉమ్మడి కార్యాచరణ ● అటవీ సంపద రక్షణకు ఉపగ్రహ ఆధారిత నిఘా ● ఇరు రాష్ట్రాల మధ్య ఏడు అంశాలపై చర్చ ● మీడియా సమావేశంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీకి ఏపీకి 8 కుంకి ఏనుగులు అందించేందుకు కర్ణాటక ప్రభుత్వం అంగీకరించిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ తెలిపారు. గురువారం బెంగళూరులో కర్ణాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో, కర్ణాటక అటవీ అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ సమావేశమయ్యారు. వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన తరువాత మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. కర్ణాటక – ఆంధ్ర ప్రదేశ్ మధ్య ఎల్లప్పుడూ సుహృద్భావ వాతావరణం కొనసాగుతుందని, రెండు రాష్ట్రాల అధికారులు పాలకులు కలిసి పని చేస్తే చాలా సమస్యలు తీరుతాయని చెప్పారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దు వైపు ఏనుగుల సమస్య అధికంగా ఉందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు కర్ణాటక ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ కు తగిన విధంగా సహకారం అందించడం సంతోషం కలిగించిందన్నారు. ముఖ్యంగా 8 కుంకి ఏనుగులను ఆంధ్ర ప్రదేశ్ కు అందించేందుకు కర్ణాటక ప్రభుత్వం ఒప్పుకోవడం మంచి పరిణామమని చెప్పారు. సమావేశంలో ఏడు అంశాలపై చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎర్రచందనాన్ని అక్రమ రవాణా చేస్తుండగా కర్ణాటక ప్రభుత్వం పట్టుకుందని, రూ. 140 కోట్ల వరకు అక్రమ రవాణా ఎర్రచందనాన్ని కర్ణాటక అటవీ సిబ్బంది పట్టుకున్నారని చెప్పారు. దీనిపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు తగిన విధంగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అటవీ సంపద రక్షణ కోసం సాంకేతికతను ఎలా ఉపయోగించుకోవాలనే అంశంపైనా సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఉపగ్రహ ఆధారిత నిఘాపెట్టి పూర్తిస్థాయి సేవలు వినియోగించుకునే అవకాశాలను భవిష్యత్తులో తీసుకువస్తామని చెప్పారు. వన్యప్రాణులను చంపి స్మగ్లింగ్ చేసే వారిని కట్టడి చేసేలా రెండు రాష్ట్రాలు సమష్టిగా ముందుకు వెళ్లాలని నిర్ణయించాయని చెప్పారు. వన్యప్రాణులను ఇష్టానుసారం వేటాడి స్మగ్లింగ్ చేసే వారిపై కఠినంగా ఉంటామని చెప్పారు. తిరుమల, శ్రీశైలం దేవస్థానాలకు కర్ణాటక నుంచి భక్తులు ఎక్కువగా వస్తుంటారు. వీరికి అవసరమైన యాత్రి సదన్ నిర్మాణాల నిమిత్తం కర్ణాటక ప్రభుత్వం రెండు చోట్ల తగిన విధంగా భూములు కేటాయించాలని కోరిందని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి అలాగే క్యాబినెట్ దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. ఎకో టూరిజం అభివృద్ధి విషయంలోనూ కర్ణాటక ఆంధ్రప్రదేశ్ ఉమ్మడిగా ఒక పటిష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని నిర్ణయించాయని చెప్పారు. ముఖ్యంగా సమావేశంలో జరిగిన ఏడు అంశాల చర్చ చేశాము. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఎం.ఓ.యూ. చేసుకున్నాయి. దానికి అనుగుణంగా భవిష్యత్తు కార్యాచరణ ఉంటుంది. అంతర్రాష్ట్ర ఒప్పందం మేరకు రెండు రాష్ట్రాల అటవీ శాఖ అధికారులు తగిన విధంగా పనిచేసేందుకు ప్రణాళిక రూపొందించుకుంటారని చెప్పారు.

## బెజవాడ కార్పొరేషన్‌లో మారుతున్న పొలిటికల్ ఈక్వేషన్స్



అమరావతి బ్యూరో.. ఎన్డీయే కూటమి భారీ మెజార్టీ గెలువుతో బెజవాడ కార్పొరేషన్‌లో పొలిటికల్ ఈక్వేషన్స్ మారిపోతున్నాయి. వైసీపీకి గుడ్ బై చెప్పి, కూటమి గూటికి చేరేందుకు వైసీపీ కార్పొరేటర్లు రహస్య మంతనాలు జరువుతున్నారు. తాజాగా పలువురు వైసీపీ కార్పొరేటర్లు ఎమ్మెల్యే సుజన చౌదరిని కలవటం చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల ముందే బెజవాడ కార్పొరేషన్‌పై కన్నేసిన ఎన్డీయే కూటమి ఎన్నికల తర్వాత అధికారాన్ని చేజిక్కించుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఇక, ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన వైసిపి తరవు కార్పొరేటర్ సైతం కండువాలు మార్చేందుకు సిద్ధమైపోయారు. అందులో భాగంగా ఇప్పటికే బెజవాడ వ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలను కాక పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారట. ఇక బెజవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 64 డివిజన్లు ఉన్నాయి. ఇందులో గత ఎన్నికల్లో వైసీపీదే పైచేయి మొత్తం 49 మంది వైసీపీ కార్పొరేటర్లు గెలుపొందారు. 14 మంది టీడీపీ ఒకరు సీపీఎం కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ఇక డివిజన్ల వారీగా చూస్తే, విజయవాడ వెస్ట్‌లో అత్యధికంగా 22 డివిజన్లకు గాను, 19 డివిజన్లలో వైసీపీ కార్పొరేటర్లు ఉన్నారు. సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో 21 స్థానాలకు 16 స్థానాలు, తూర్పు నియోజకవర్గంలో 21 స్థానాలకు గాను 14 స్థానాలను వైసీపీ కైవసం చేసుకుంది. సెంట్రల్ లోనూ తూర్పులను టీడీపీ కాస్త గట్టి పోటీ ఇచ్చి, మిగిలిన సీట్లను సొంతం చేసుకుంది. ఇందులో టీడీపీ కార్పొరేటర్ ఒకరు ఇప్పటికే రాజీనామా చేయగా, మరొకరు అసెంబ్లీ ఎన్నికల ముందే టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. ఎన్నికల తర్వాత మళ్లీ సొంత గూటికి వచ్చేశారు. ప్రస్తుత తాజా పరిణామాలు చూస్తుంటే బెజవాడ కార్పొరేషన్ లో దాదాపు 15 మందికి పైగా కార్పొరేటర్లు కూటమి గూటికి చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అందులోనూ ముఖ్యంగా విజయవాడ వెస్ట్ నుంచి ఎక్కువ సంఖ్యలో వైసీపీ కార్పొరేటర్లు కూటమిలో చేరేందుకు మంతనాలు జరువుతున్నారట. తాజాగా ఏడు మంది కార్పొరేటర్లు బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరితో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. వీరి భేటీ ఇప్పుడు బెజవాడ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మిగిలిన నియోజకవర్గాల సైతం వైసీపీ కార్పొరేటర్లు కూటమి గూటికి వచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ దొరికిందట. ఇప్పటికే తెలిసినవారి ద్వారా మంత్రాలు జరువుతున్నారట. దీంతో అప్రమత్తమైన వైసీపీ నేతలు గోడ దూకేందుకు సిద్ధమవుతున్న కార్పొరేటర్లతో చర్చలు జరువుతున్నారు. పార్టీ మార్పుపై వారిని బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారట. బెజవాడ కార్పొరేషన్ ఎన్నికలకు మరో ఏడాదిన్నరకు పైగా గడువు ఉండడంతో కూటమి ప్రభుత్వం సైతం కార్పొరేటర్లు చేరేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారట. చేర్పులు మార్పులపై కూటమి కాస్త నెమ్మదిగానే వ్యవహరిస్తోంది. అయితే వైసీపీ కార్పొరేటర్లు సై అంటుంటే, కూటమి మాత్రం కాస్త సమయవనం పాటించండి అంటూ సందేశాలు పంవుతోందట. ప్రస్తుత పరిస్థితుల రీత్యా భారీ ఎత్తున కూటమి గూటికి వైసీపీ కార్పొరేటర్లు చేరినా, మేయర్‌ను మాత్రం మార్చే అవకాశం లేకపోవడంతో కూటమి ఆచితూచి అడుగులు వేస్తోంది. కార్పొరేటర్ల మార్పుతో కూటమి బలం పెరుగుతుంది తప్ప నిబంధన ప్రకారం చూస్తే మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలన్న 2025 మార్చి వరకు వేచి వుండాల్సిందే..! దాంతో పదవిని దక్కించుకోలేని కూటమికి ఈ ఈక్వేషన్స్ అన్ని కేవలం బల ప్రదర్శన వరకే ఉపయోగపడతాయి.

గతంలో మేయర్ ను కౌన్సిల్ సభ్యుల ఎన్నికల ద్వారా ఓటింగ్ పద్ధతితో ఎన్నుకునేవారు ఇది రెండు సార్లు మాత్రమే జరిగింది. కానీ గత కొన్ని ఏళ్లుగా అనేక మార్పులు రీత్యా సంఖ్య బలం ఎక్కువ ఉన్న వారు మాత్రమే మేయర్ ను ఎన్నుకుంటున్నారు. ఇలా నిబంధన ప్రకారం పదవి కాలం పూర్తి అయ్యేంత వరకు ఆ సభ్యత్వంతోనే ఆ సభ్యులు కొనసాగుతారు. కాబట్టి పార్టీలు ఫిరాయించిన పెద్దగా మార్పు ఉండదు. ఒకవేళ సభ్యత్వం రద్దైతే గాని బై ఎలక్షన్ వచ్చేటటువంటి అవకాశం లేదు. ప్రస్తుత పార్టీ ఫిరాయింపులతో కేవలం కార్పొరేషన్ లో కూటమి బలం పెరుగుతుంది తప్పా, మేయర్ పదవిని కైవసం చేసుకోలేరు. ఈ నేపథ్యంలోనే కూటమి నేతల సైతం కార్పొరేటర్ల విషయంలో ఒకంత వెనకడిగి వేస్తున్నారట. అయినప్పటికీ చాలా సమయం ఉండడంతో కార్పొరేటర్లు మాత్రం ఎలాగైనా కూటమి గూటికి చేరేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారట. దీన్ని కట్టడి చేసేందుకు వైసీపీ విశ్వ ప్రయత్నాలు చేస్తోందట.

# ఏపీకి పీఎమ్‌యూవై పథకం కింద 60 లక్షల దీపం కనెక్షన్లు




● ధరల స్థిరీకరణకు రూ.520 కోట్లు ● 11 సివిలో గోడౌన్ల నిర్మాణాలకు వినతి ● నాదెండ్ల మనోహర్ ఢిల్లీ పర్యటన వివరాలు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీకి ప్రస్తుతం ఉన్న 60 లక్షల దీపం కనెక్షన్లను పీఎమ్‌యూవై పథకం కింద వచ్చే విధంగా మార్పిడి చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన వినతికి కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ ఎస్ పూరి సానుకూలంగా స్పందించారని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గురువారం కేంద్ర మంత్రి హర్దీప్ ఎస్ పూరిని నాదెండ్ల మనోహర్ కలిసి రాష్ట్ర అవసరాలను వెల్లడించారు. దీపం కనెక్షన్ల మంజూరు విషయంలో వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపినట్లు వివరించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు కేంద్ర కన్స్యూమర్ అఫైర్స్, ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని నాదెండ్ల కలిశారు. ఈ సమావేశంలో గౌరవనీయ ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఈ కింది అంశాలపై చర్చించారు. ప్రధానంగా రాష్ట్రానికి కందిపప్పు కేటాయింవులు చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న ఎన్‌ఎఫ్‌ఎస్ఏ కవరేజీ కాకుండా లబ్దిదారుల కవరేజీని మరింత పెంచాల్సిందిగా కోరారు. రాష్ట్రంలో మరో 8 ప్రైస్ రిపోర్టింగ్ కేంద్రాలను పెంచేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ధరల స్థిరీకరణ నిధులను రూ.520 కోట్లను కేటాయించాల్సింది కోరారు. రాష్ట్రానికి రావాల్సిన రూ.1187 కోట్ల పెండింగ్ నిధులను వీలైనంత త్వరగా విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో 11 సివిలో గోడౌన్ల నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

వీలైనంత త్వరగా పైన పేర్కొన్న అంశాలపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి ఈ అంశాలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి వెల్లడించారు. రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్‌తో పాటు కాకినాడ, ఏలూరు ఎంపీలు, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్, రాష్ట్ర కన్స్యూమర్ అఫైర్స్, ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ శాఖ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## విశాఖ తీరంలో తునాతునకలైన ఫిషింగ్ బోటు



విశాఖపట్నం విశాఖపట్నం సముద్ర తీరంలో ఓ ఫిషింగ్ బోటు తునాతునకలైంది. అలలధాటికి కొట్టుకుని వచ్చి రాళ్ల మధ్య చిక్కుకుపోయింది. దీనిని తరలించేందుకు ప్రయత్నించగా పూర్తిగా మునిగిపోయింది. దీంతో తీరం వెంబడి బోట్ శకలాలు చెల్లాచెదురుగాపడ్డాయి. ఉదయం ఫిషింగ్ హార్బర్ నుంచి వేటకు వెళ్లిన బోటు.. తిరుగు ప్రయాణంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తాయి. ఇంజిన్ మొరాయించడంతో విశాఖ తీరానికి సమీపంలో నిలిచిపోయింది. మరమ్మత్తుల కోసం మరో రెండు బోట్లతో ఒడ్డుకు తరలించేందుకు చేసిన ప్రయత్నం విఫలం అయింది. లంగరు తెగిపోవడంతో అదువు తప్పి కొట్టుకుని వచ్చేసిందని యజమాని చెప్పారు. ప్రమాదం జరిగే సమయంలో ఐదుగురు మత్స్యకారులు వుండగా వాళ్ళంతా సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. ఆస్తినష్టం విలువ 20 లక్షలు అంచనా వేస్తున్నారు.కాగా, ఆ మధ్య విశాఖ ఫిషింగ్ హార్బర్ లో ఓ బోటులో చెలరేగిన మంటలు.. ఆ తర్వాత చాలా బోట్ల దగ్ధానికి కారణమైన ఘటన కలకలం సృష్టించిన విషయం విదితమే.

# జగన్ పులివెందుల ఎమ్మెల్యే మాత్రమే.. ప్రతిపక్ష నేత కాదు

● మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విసుర్లు



విశాఖ: జగన్ వులివెందుల ఎమ్మెల్యే మాత్రమేనని.. ప్రతిపక్ష నేత కాదని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. వైసీపీకి కేవలం 11 స్థానాలే వచ్చినా.. తాము గౌరవిస్తున్నామన్నారు. అసెంబ్లీలో అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబును జగన్ హేళన చేశారన్నారు. 23 మంది టీడీపీ ఎమ్మెల్యేలలో కొంత మందిని లాగేస్తే ప్రతిపక్ష నేత హోదా పోతుందని జగన్ అనలేదా? అని గంటా శ్రీనివాసరావు ప్రశ్నించారు. నైతిక విలువ కోసం మాట్లాడే అర్హత జగన్‌కి లేదన్నారు. జగన్‌కి చంద్రబాబు ఫోబియా పట్టుకుందని సొంత చెల్లెలే అన్నారని గంటా తెలిపారు. జగన్‌కి మానసిక పరిస్థితి బాగోలేదని ఆయన చెల్లెలె చెబుతోందన్నారు. ఢిల్లీలో జగన్ ధర్నా చేసి అభాసుపాలు అయ్యారన్నారు. త్వరలోనే విశాఖకు మెట్రో రాబోతోందని... అలాగే ఫ్లై ఓవర్లు కూడా రానున్నాయని గంటా పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులను వేగవంతం చేశామని.. నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేస్తామని తెలిపారు. విశాఖను పరిపాలన రాజధాని పేరుతో వైసీపీ నేతలు నాశనం చేశారని గంటా విమర్శించారు. మాస్టర్ ప్లాన్ కూడా మార్చేశారన్నారు. త్వరలోనే కొత్త మాస్టర్ ప్లాన్ రానుందన్నారు. విశాఖ భూ కుంభకోణాలు బయట పెడతామని.. వైజాగ్ ఫైల్స్‌పై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారన్నారు. టీడీఆర్ కుంభకోణంపై విచారణ జరిపిస్తామని గంటా వెల్లడించారు. ఋషికొండ భవనాలను ఏమీ చేయాలో తమకు అర్థం కావడం లేదని పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖలో జరిగిన స్థాయి సంఘం ఎన్నికల్లో పదికి పది గెలుచుకున్నామని గంటా శ్రీనివాసరావు తెలిపారు. కూటమి అభ్యర్థులకు అభినందనలు చెప్పారు. త్వరలో జరగబోయే అన్ని ఎన్నికలకు ఇదే నాంది అని పేర్కొన్నారు. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిని త్వరలోనే ప్రకటిస్తామన్నారు. పాఠశాలల్లో విద్యా కమిటీ ఎన్నికల్లో రాజకీయ జోక్యం ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. కూటమి గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయమని తెలిపారు. వైసీపీ మునుగుతున్న నావ అని.. ఇప్పుడు పూర్తిగా మునిగిపోయిందని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ఇప్పటి హీరోలు ఆ అడువులను నరికే వారిగా నటిస్తున్నారు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఒకప్పటి హీరోలు అడవులను కాపాడేవారిగా నటించి మెప్పిస్తే ఇప్పటి హీరోలు ఆ అడ్వువుల్ని నరికే వారిగా నటిస్తున్నారంటూ వ్యాఖ్యానించారు ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బెంగుళూరు పర్యటనలో ఉన్న ఆయన నేడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దారామయ్యను కలిశారు. అనంతరం ఆ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి ఖంద్రే భేటి అయ్యారు.. దీనికి ముందు అక్కడి మీడియాతో మాట్లాడుతూ... నియమాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం వస్తున్న సినిమాల్లో అడవుల్ను నరికివేస్తున్నారని అన్నారు. నాకు చాలా నచ్చింది ఏంటి అంటే దివంగత కన్నడ నటుడు రాజ్ కుమార్ నటించిన చిత్రం గంధడగుడి. ఈ సినిమా థీమ్ ఏంటి అంటే అడవుల్ను కాపాడ్డం. నాకు కూడా ఇలాంటి సినిమాల్లో నటించాలని అనిపించేది. ఇంతకుముందు సినిమాల్లో హీరోలు అడవులని కాపాడేవారు. కానీ ఈరోజుల్లో గొడ్డళ్లు పట్టుకొని, స్మగ్లింగ్ చేయడం అడవుల్ని నరికివేయడం హీరోయిజం అయిపోయింది. నేను ఆ పరిశ్రమలో ఉన్నానని అప్పుడ్పుడు బాధగా అనిపిస్తుంటుంది. ఇలాంటివి తగ్గి మళ్లీ అడవుల ప్రాముఖ్యత తెలిసేలా సినిమాలు రావాల్ని పవ్ష క్యాణ్ అభిప్రాయపడ్డారు.

# పార్టీని నమ్ముకున్నవారికి పదవులు

- మొన్నటి ఎన్నికలో పోటీ చేయలేని నాయకులకు, పొత్తులో సీటు కోల్పోయిన వారికి ప్రాధాన్యత
- పొలిట్ బ్యూరో సమావేశంలో నిర్ణయాలు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పార్టీని నమ్ముకున్నవారికి నామినేటెడ్ పదవులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు అధ్యక్షతన ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగేపలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నామినేటెడ్ పదవులపై సుదీర్ఘంగా చర్చించారు. గ్త ఎన్నిక్లో ఎమ్మెల్యే సీట్లు ద్క్కు వారికి, పొత్తులో భాగంగా ఎన్నిక్లో పోటీ చేయ్లేని వారికి ప్రాధాన్య ఇవ్వాల్ని ఈ స్మావేశంలో నిర్ణయం తీసుకున్న్ స్మాచారం.. అలాగే పార్టీలో న్మ్ముకున్న వారికి న్యాయం చేయాల్ని వ్వురు చేయాల్ని కొందరు సూచించారు. ఇక్ పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణంపైనా చ్రించారు.. విశాఖ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉపఎన్నిక అభ్యర్థిని ఈ భేటీలో ఖరారుపై కూడా స్మావేశంలో నేత్ల అభిప్రాయాలను చంద్ర్బాబు సేక్రించారు. జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేపట్టంతో పాటు జన్మభూమి-2ను అతి త్వరగా ప్రారంభించాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రంలో పేదరిక నిర్మూలనపై విస్తృఎతంగా చ్రించారు.

**బుద్ధదేవ్ భట్టాచార్య మృతి బాధాకరం**

బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య మరణం బాధాకరమని సీఎం చంద్రబాబు అన్నారు. ఐదు దశాబ్దాలకు పైగా ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న అంకిత భావం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. పశ్చిమ్ బెంగాల్ ఆధునిక చరిత్రను రూపొందించడంతో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. భట్టాచార్య కుటుంబానికి, మద్దతుదారులకు సీఎం ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రజలతోనే ఉండాలి... ఉందాం

**ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలతో సమావేశంలో మాజీ సీఎం జగన్**



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రజలతోనే ఉండాలని..ఉందామని వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పిలువునిచ్చారు. చంద్రబాబు ఇచ్చిన మోస పూరిత హామీల గురించి ప్రజలు త్వరలోనే అర్థం చేసుకుంటార ని జగన్ వ్యాఖ్యానించారు. తనను 16 నెలలు అక్రమంగా జైల్లో పెడితే ప్రజలు ఆదరించారని గుర్తు చేసారు. నాడు టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో 23మంది వైసీపీ ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి తమ వైపు తిప్పుకున్నారని..వారి పరిస్థితి ఏమైందని జగన్ ప్రశ్నించారు.ఎంఎల్సీ ఎన్నికల సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులతో జగన్ మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సూచనలుచేశారు. మనం పోటీ పెట్టం విశాఖ ఎమ్మెల్సీ ఎన్నిక పైన ఆ జిల్లా పార్టీ నేతలతో జగన్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో వైసీపీకి పూర్తి మెజార్టీ ఉందన్నారు. అక్కడ టీడీపీకి మెజార్టీ ఉంటే తాను పోటీ కూడా పెట్టనని చెప్పుకొచ్చారు. వైసీపీకి చెందిన వారిని టీడీపీ నేతలు ఫోన్లు చేసి ప్రలోభ పెడుతున్నారని చెప్పారు. రూ 5, రూ 10 లక్షలు ఇస్తామని ఆఫర్ చేస్తున్నారని వివరించారు.

తాను తన జీవితంలో విలువలు, విశ్వసనీయతతో కూడిన రాజకీయమే చేశానని చెప్పారు. అబద్ధం చెప్పనందుకు ఆ ఎన్నికల్లో మనం ఓడిపోయి ప్రతిపక్షంలో కూర్చున్నామన్నారు. అబద్ధాలు చెప్పలేకనే 2019-24 వరకు అధికారంలో ఉన్న సమయంలో ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చామని చెప్పారు. మొన్న ఎన్నికల్లో ఓ 10 శాతం ప్రజలు చంద్రబాబు మాటలు నమ్మారని వ్యాఖ్యానించారు. ఈ మోసపు ప్రచారంతో ఓ పది శాతం ప్రజలు మన దగ్గర నుంచి దూరమయ్యారని చెప్పుకొచ్చారు. ఇప్పటికే రెండు నెలలు అయిందని..ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు. రైతులకు ఇస్తానని చెప్పిన రూ 20 వేలు రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. మోసం, అబద్దాలతో చేసిన పాలన ఎక్కువ రోజులు ఉండదని జగన్ వివరించారు. ఆ 23 మంది ఏమయ్యారు గతంలో మన పార్టీ నుంచి 23 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలను తీసుకున్నారని గుర్తు చేసారు.

ఆ 23 మంది ఎమ్మెల్యేల్లో కేవలం ముగ్గురికి టిక్కెట్టిచ్చారన్నారు. వాళ్లకు ఒక్కొక్కరికి రూ.20 కోట్లు ఇస్తామని.. కేవలం అడ్వాన్స్ ఇచ్చారని చెప్పారు. దాంతో అటువైపు పోయిన వాళ్లందరూ మరలా వెనక్కి వచ్చేస్తామని తనకు ఫోన్ చేశారన్నారు. వాళ్ల రాజకీయ జీవితం సున్నా అయిపోయిందని వివరించారు. కష్టాల్లో ఉన్నప్పుడే మీరు ఇంకా గట్టిగా నిలబడాలన్నారు. ఐదేళ్లు కళ్లు మూసుకుంటే అయిపోతుంది. అందరూ బొత్స సత్యనారాయణకు మనస్ఫూర్తిగా సహకరించాలని జగన్ పార్టీ నేతలకు సూచించారు.

# విలువల గురించి జగన్ మాటలు హాస్యాస్పదం

- జగన్ మాటలు వింటుంటే నవ్వొస్తోంది
- త్వరలోనే పార్టీ సభ్యత్వ నమోదు
- సభ్యత్వం తీసుకుంటే రూ.5లక్షలు భీమా
- మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి: వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష అనంతరం అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు.. జగన్ చేసిన కామెంట్స్ ను ప్రస్తావిస్తూ.. ఆయన మాటలు వింటుంటే నవ్వొస్తోంది.. విలువల గురించి జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. అంతకుముందు టీడీపీ పొలిటికల్ బ్యూరో సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు కీలక కామెంట్స్ చేశారు. త్వరలోనే నామినేటెడ్ పదవులు భర్తీ చేయనున్నట్లు చెప్పారు. కూటమిలోని మూడు పార్టీల నేతలకు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ముఖ్యంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తమ సీటు త్యాగం చేసిన నేతలకు ప్రయారిటీ ఉంటుందని అన్నారు.

# ఫేక్ ప్రచారాన్ని తిప్పికొడతాం

**వైసీపీపై పల్లా శ్రీనివాసరావు విసుర్లు**



అమరావతి: వైసీపీ ఫేక్ ప్రచారాన్ని తిప్పికొడతామని తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో చంద్రబాబు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని.. భేటీ గురించిన వివరాలను మీడియాకు పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. టీడీపీ పోలిట్ బ్యూరో సమావేశం 3 గంటల పాటు జరిగిందని.. రాజధాని, పోలవరం నిర్మాణం, నామినేటెడ్ పోస్టులు, నదుల అనుసంధానంపై చర్చించామని పల్లా శ్రీనివాసరావు వివరించారు. నీరు, చెట్టు బిల్లులపై చంద్రబాబు ఆరా తీశారని చెప్పారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించిన టీడీపీ నాయకులు, ప్రజలకు పొలిట్ బ్యూరో తరవున ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ విధ్వంసక పాలన, ఫేక్ ప్రచారంపై సమర్థవంతంగా తిప్పి కొట్టాలని నిర్ణయం తీసుకున్నామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ఏపీ బ్రాండ్ దెబ్బతీసేలా పోస్టులు

- పెట్టుబడులు రాకుండా కుట్రలపై సర్కార్ సీరియస్
- సోషల్ మీడియా పోస్టులపై చంద్రబాబు ఆగ్రహం
- 36 రాజకీయ హత్యలు జరిగాయన్న దుష్ప్రచారంపై ఫైర్
- పోస్టులు పెడుతున్న వారిపై నిఘాకు ఆదేశాలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్లోని కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా విష ప్రచారం జరుగుతుంది.. అంతే కాదు.. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ను దెబ్బతీసేలా కూడా పోస్టులు పెడుతున్నారట.. అయితే, ఏపీ బ్రాండ్ దెబ్బతీసేలా వస్తున్న కొన్ని సోషల్ మీడియా పోస్టింగులపై చంద్రబాబు ప్రభుత్వం సీరియస్గా ఉంది.. ఏపీలో పెట్టుబడులు పెట్టొద్దనే రీతిలో సోషల్ మీడియా పోస్టులు పెడుతున్న వారిపై నిఘా పెట్టింది సర్కార్. యూట్యూబ్ అకాడమీ పెట్టాలన్న ప్రభుత్వ ప్రయత్నాలకు గండి కొట్టేలా.. వైసీపీ అనుకూల సోషల్ మీడియా.. దానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతోందని గుర్తించారట అధికారులు. ఏపీలో శాంతి భద్రతలు సరిగా లేవంటూ యూట్యూబ్, గూగుల్ సంస్థలను ట్యాగ్ చేస్తూ పోస్టింగులు పెట్టడంపై ప్రభుత్వం గుర్రుగా ఉంది.

పెట్టుబడులు పెట్టాలన్నా, అకాడమీ పెట్టాలన్నా హైదరాబాద్ కు వెళ్లండంటూ సోషల్ మీడియా వేదికగా సలహాలు ఇస్తున్నారు.. రాష్ట్రంలో 36 రాజకీయ హత్యలు జరిగాయి అంటూ ఇప్పటికే వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని మండిపడుతోంది ప్రభుత్వం.. తమ అనుమానాలకు బలం చేకూర్చేలా వైసీపీ సోషల్ మీడియా పోస్టింగులున్నాయంటున్నారు ప్రభుత్వ పెద్దలు.. ఏపీకి పెట్టుబడులు రాకుండా, సంపద సృష్టి జరగకుండా వైసీపీ పన్నాగాలు పన్నిందంటూ చంద్రబాబు సర్కార్ ఫైర్ అవుతోంది.

# గ్రామ స్వరాజ్ అభియాన్ పథకానికి వార్షిక కార్యాచరణ ప్రణాళిక

**- శశిభూషణ్ కుమార్**




ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం 2024-25 వార్షిక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి, పంచాయతీ రాజ్ సంస్థ నందు గల ప్రజాప్రతినిధులు, అధికారులు అనుసంధానంతో సామర్ధ్యతను పెంపొందించుటకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నట్లు పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృాఎద్ధి ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సుస్థిరాభివృాఎద్ధి కొరకు నిర్దేశించిన లక్ష్యాలలో భాగంగా 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయుటకు నిర్ణయం తీసుకున్నట్లు గ్రామీణాభివృాఎద్ధి సంచాలకులు వి.ఆర్. కృాఎష్ణ తేజ మైలవరవు తెలిపారు. గ్రామాలలో అత్యంత ప్రధానమైన పరిశుభ్రత సక్రమంగా నిర్వహించుటకు ప్రతీ ఇంటి నుండి చెత్త సేకరించి ఘన పదార్థాల నిర్వహణ కేంద్రాలకు తరలించి, సంపదను సృాఎష్టించడం కొరకు కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంచాయతీ అభివృాఎద్ధి ప్రణాళికలో పొందుపరచడం కొరకు ఈ - గ్రామ స్వరాజ్ పోర్టల్ నందు అప్ లోడ్ చేయడం జరుగుతుందని సంచాలకులు తెలిపారు. రాష్ట్రం లోని 660 మండలాల్లో 13 వేల 325 గ్రామ పంచాయతీలు ఉండగా 13 వేల 189 మంది సర్పంచ్ లు, 14 వేల 989 కార్యదర్శిలకు ఆగష్టు 8వ తారీఖు నుండి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా పంచాయతీ అధికారులు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు గ్రామీణాభివృాఎద్ధి సంచాలకులు కృాఎష్ణ తేజ తెలిపారు. ఒక మండలంలో 50 మంది కంటే ఎక్కువ ఉంటే అదనపు తరగతి ఏర్పాటు చేయడం జరుగుతుందని, శిక్షణా అనంతరం క్షేత్ర స్థాయిలో అందరు సర్పంచ్ లు, కార్యదర్శిలు పర్యటించి చేపట్టవలసిన విధి విధానాలను సమగ్రంగా తెలుసుకోవాల్సి ఉంటుందని మహమ్మద్ దివాన్ మైదీన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పేదరిక నిర్మూలనకు పీ4 ఫార్ములా

- ప్రతి ఎకరాకు నీరందించేందుకు కట్టుబడి ఉన్నాం
- అందుకే నదుల అను సంధానం
- సంపద సృష్టి, సంక్షేమానికి ప్రాధాన్యం
- మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు



అమరావతిః జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పట్టుదల ఈ రాష్ట్రానికి అవసరమని ప్రజలు ఎన్డీఏ కూటమిని గెలిపించారని మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు అన్నారు. పార్టీ నాయకులను, పార్టీని అనుసంధానం చేస్తామని వివరించారు. తొలి ఐదు సంతకాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ప్రజలు, రైతులు, నిరుద్యోగులకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.రాష్ట్రానికి అమరావతి, పోలవరం రెండు కళ్లు అని ఉద్ఘాటించారు. నదులను అను సంధానం చేస్తే ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వవచ్చని అన్నారు. కృాఎష్ణా, గోదావరి జలాలను పోతిరెడ్డి పాడు ప్రాజెక్టులో ఎత్తి పోస్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. పేదరికాన్ని నిర్మూలించేందుకే చంద్రబాబు పీ4 ఫార్ములా తెస్తున్నారని చెప్పారు.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 30.09.2023 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.12.2023 and MSGB, SME Suvarna & EMI due up to 30.06.2024 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 20.08.2024 & 21.08.2024 న ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**AUCTION DATE: 20.08.2024 - ARAGONDA-CHITOOR:** 373200069, 373200070, 373200071, 373200077, 373200079, 373200085, 373200090, 373200098, 373200108, 373200110, 373200113, 373200131, 373200132, 373200151, 373200161, 373200162, 373200167, 373200168, 373200169, 373200178, 373200199, 373200200, 373200208, 373200209, F8725. **BAIREDDIPALLE-CHITTOOR:** 370200150, 370200168, 370200176, 370200192, 370200200, 370200201, 370200213, 370200219, 370200225, 370200226, 370200227, 370200239, 370200251, 370200265, 370200279, 370200300, 370200309, 370200326, 370200328, 370200329, 370200330, 370200353, 370200368, 370200372, 370200385, 370200393, 370200402, 370200414, 370200424, 370200428, 370200436, 370200442, 370200444, 370200446, 370200447, F13724, F15329, F15824, F15915, F15993, F16212, F16257, F16258. **BANGARUPALEM:** 330000104, 330000166, 330000173, 330000174, 330000182, 330000195, 330000201, 330000206, 330000216, 330000222, 330000227, 330000230, 330000250, 330000253, 330000254, 330000258, 330000294, 330000295, 330000296, 330000339, 330000352, 330000355, 330000361, 330000364, 330000377, 330000382, 330000385. **CHITTOOR-GANDHI ROAD:** 379100203, 379100216, 379100217, 379100220, 379100226, 379100227, 379100232, 379100233, 379100271, 379100280, 379100310, 379100313, 379100346, 379100358, 379100363, 379100364, 379100367, 379100368, 379100384, 379100386, 379100392, 379100393, 379100400, 379100410, 379100413, 379100425, 379100427, 379100440, 379100442, 379100444, 379100446, 379100458, 379100461, 379100465, 379100467, 379100475, 379100482, 379100487, 379100493, 379100495, 379100497, 379100500, F12225, F12230, F12539, F13097. **CHITTOOR-KONGAREDDYPALLY:** 289800102, 289800103, 289800109, 289800111, 289800119, 289800124, 289800125, 289800131, 289800138, 289800139, 289800144, 289800150, 289800151, 289800156, 289800157, 289800161, 289800165, 289800183, 289800193, 289800195, 289800205, 289800207, 289800211, 289800230, 289800231, 289800235, 289800236, 289800241, 289800242, 289800244, 289800246, 289800247, 289800250, 289800259, F8528. **CHITTOOR-PAGADAMANU ST.:** 156600156, 156600157, 156600158, 156600161, 156600178, 156600180, 156600201, 156600202, 156600228, 156600230, 156600233, 156600244, 156600254, 156600262, 156600268, 156600272, 156600279, 156600282, 156600289, 156600291, 156600308, 156600312, 156600323, 156600324, 156600343, 156600345, 156600348, 156600353, 156600363, 156600375, 156600378, 156600390, 156600395, F10824. **CHITTOOR:** 049900199, 049900207, 049900231, 049900253, 049900270, 049900273, 049900282, 049900285, 049900293, 049900296, 049900298, 049900301, 049900302, 049900307, 049900317, 049900318, 049900340, 049900341, 049900352, 049900363, 049900411, 049900424, 049900426, 049900431, 049900452, 049900463, 049900475, 049900479, 049900484, 049900496, 049900522, 049900536, 049900552, 049900555, F18530, F18544, F18660, F19001. **KALLUR - CHITOOR:** 374200082, 374200143, 374200145, 374200153, 374200177, 374200184, 374200195, 374200197, 374200198, 374200199, 374200206, 374200218, 374200226, 374200239, 374200241, 374200246, 374200258, 374200262, 374200264, 374200274, 374200275, 374200277, 374200285, 374200292, 374200294, 374200309, 374200323, 374200335, 374200346, 374200347, 374200348, 374200353, 374200361, 374200363, 374200374, 374200385, F14656. **KUPPAM:** 119000202, 119000304, 119000312, 119000314, 119000317, 119000322, 119000330, 119000361, 119000366, 119000368, 119000371, 119000372, 119000375, 119000376, 119000383, 119000386, 119000391, 119000396, 119000415, 119000428, 119000441, 119000443, 119000467, 119000477, 119000482, 119000485, 119000488, 119000506, 119000507, 119000524, 119000526, 119000529, 119000536, 119000541, 119000543, 119000550, 119000557, 119000558, 119000560, 119000566, 119000568, 119000606, 119000609, 119000635, 119000636, 119000642, 119000649, 119000650, 119000665, 119000670, 119000678, 119000680, 119000681, 119000684, 119000687, 119000692, 119000696, 119000698, 119000710, 119000730, 119000733, 119000740, 119000742, 119000747, 119000750, 119000757, 119000768, 119000775, 119000785, 119000800, 119000801, 119000804, 119000806, 119000808, 119000810, 119000813, 119000826, 119000831, 119000843, 119000845, 119000849, 119000852, 119000860, 119000863, 119000866, 119000871, 119000879. **MADANAPALLE-NTR CIRCLE:** 202700266, 202700269, 202700290, 202700300, 202700301, 202700303, 202700311, 202700336, 202700371, 202700374, 202700380, 202700382, 202700398, 202700418, 202700420, 202700429, 202700436, 202700441, 202700454, 202700479, 202700486, 202700495, 202700512, 202700521, 202700523, 202700525, 202700527, 202700545, 202700552, 202700558, 202700581, 202700585, 202700588, 202700592, 202700599, 202700611, 202700646, 202700649, 202700652, 202700659, 202700668, 202700675, 202700685, 202700686, 202700691, 202700696, 202700704, 202700709, 202700719, 202700730, 202700735, 202700744, F26581. **MADANAPALLE:** 048100189, 048100238, 048100266, 048100286, 048100448, 048100459, 048100473, 048100488, 048100489, 048100498, 048100528, 048100533, 048100535, 048100569, 048100582, 048100583, 048100594, 048100602, 048100603, 048100606, 048100611, 048100626, 048100660, 048100664, 048100676, 048100677, 048100683, 048100692, 048100716, 048100733, 048100736, 048100739, 048100749, 048100760, 048100781, 048100792, 048100797, 048100807, 048100812, 048100817, 048100844, 048100847, 048100862, 048100866, 048100884, 048100887, 048100899, 048100910, 048100912, 048100933, 048100945, 048100949, 048100950, 048100965, 048100979, 048100983, 048100990, 048100991, 048100995, 048101022, 048101025, 048101028, 048101072, 048101082, 048101091, 048101113, 048101116, 048101117, 048101118, 048101120, 048101129, 048101136, 048101142, 048101148, 048101180, 048101192, 048101193, 048101209, 048101210, 048101212, 048101220, 048101224, 048101253, 048101259, 048101263, 048101265, 048101268, 048101278, 048101287, 048101296, 048101308, 048101315, 048101334, 048101337, 048101339. **PAKALA-MAIN ROAD:** 282900035, 282900073, 282900107, 282900123, 282900141, 282900176, 282900195, 282900215, 282900217, 282900230, 282900242, 282900246. **PALAMANER:** 097300100, 097300187, 097300189, 097300195, 097300214, 097300225, 097300231, 097300233, 097300240, 097300241, 097300247, 097300260, 097300264, 097300272, 097300274, 097300277, 097300284, 097300285, 097300287, 097300309, 097300322, 097300328, 097300329, 097300332, 097300333, 097300334, 097300342, 097300346, 097300351, 097300362, 097300365, 097300366, 097300367, 097300372, 097300373, 097300380, 097300382, 097300389, 097300395, 097300398, 097300425, 097300437, 097300444, 097300447, 097300448, 097300481, 097300483, 097300487, 097300490, 097300498, 097300502, 097300506, 097300507, 097300524, 097300531, 097300551, 097300555, 097300556, 097300574, 097300578, 097300581, 097300594, 097300599. **PUNGANOOR:** 339700119, 339700162, 339700163, 339700175, 339700176, 339700187, 339700200, 339700201, 339700205, 339700224, 339700237, 339700239, 339700240, 339700245, 339700250, 339700258, 339700260, 339700264, 339700273, 339700277, 339700278, 339700293, 339700294, 339700296, 339700307, 339700315, 339700324, 339700327, 339700331, 339700332, 339700340, 339700348, 339700354, 339700364, 339700365, 339700368, 339700370, 339700371, 339700376, 339700381, 339700383, 339700398, 339700402, 339700403, 339700413, 339700419, 339700421, 339700427, 339700432, 339700438, 339700440, 339700449, 339700453, 339700456, 339700458, 339700470, 339700476, 339700486, 339700493, 339700497, 339700502. **VENKATAGIRI KOTA:** 119100094, 119100105, 119100155, 119100167, 119100169, 119100176, 119100179, 119100191, 119100215, 119100223, 119100245, 119100265, 119100266, 119100268, 119100277, 119100278, 119100288, 119100293, 119100294, 119100297, 119100306, 119100335, 119100348, 119100351, 119100353, 119100369, 119100372, 119100385, 119100389, 119100397, 119100410, 119100417, 119100418, 119100425, 119100438, 119100441, 119100443, 119100446, 119100451, 119100471, 119100474, 119100475, 119100478, 119100480, F20193.

**AUCTION DATE: 21.08.2024 - KALIKIRI-CHITOOR:** 370600102, 370600161, 370600162, 370600164, 370600172, 370600188, 370600204, 370600207, 370600224, 370600225, 370600230, 370600256, 370600259, 370600315, 370600337, 370600356, 370600401, 370600413, 370600417, 370600425, 370600431, 370600438, 370600441, 370600443, 370600463, 370600476, 370600485, F15653, F15671, F17094, F17095, F6358, F6529. **MADANAPALLE-CTM ROAD:** 369600173, 369600177, 369600180, 369600186, 369600195, 369600212, 369600217, 369600219, 369600241, 369600252, 369600255, 369600260, 369600261, 369600276, 369600287, 369600306, 369600307, 369600315, 369600320, 369600321, 369600323, 369600325, 369600335, 369600336, 369600342, 369600355, 369600361, 369600369, 369600370, 369600374, 369600377, 369600392, 369600398, 369600400, 369600419, 369600420, 369600421, 369600427, 369600428, 369600447, 369600457, 369600461, 369600465, 369600466, 369600496, 369600507, 369600526, 369600527, 369600532, 369600533, 369600535, 369600547, F12229. **MADANAPALLE-PUNGANUR ROAD:** 372800132, 372800201, 372800298, 372800312, 372800322, 372800344, 372800353, 372800356, 372800371, 372800372, 372800385, 372800407, 372800424, 372800428, 372800441, 372800457, 372800462, 372800479, 372800481, 372800485, 372800488, 372800491, 372800493, 372800499, 372800500, 372800509, 372800512, 372800514, 372800516, 372800528, 372800573, 372800578, 372800583, 372800600, 372800618, 372800620, 372800622, 372800631, 372800632, 372800633, 372800651, 372800659, 372800666, 372800677, 372800684, 372800686, 372800694, 372800723, 372800735, 372800740, 372800766, 372800777, 372800785, 372800795, 372800801, 372800815, 372800816, 372800819, 372800834, 372800837, 372800842, 372800845, F11403, F16756. **NAGARI-PRAKASHAM ROAD:** 369500055, 369500127, 369500133, 369500135, 369500146, 369500148, 369500150, 369500165, 369500182, 369500215, 369500219, 369500223, 369500241. **PENUMURU:** 424300050, 424300060, 424300062, 424300065, 424300072, 424300080, 424300114, 424300134, 424300135, 424300139, 424300145, 424300146, 424300150, 424300156, 424300161. **PILER-CHITTOOR:** 370300009, 370300066, 370300076, 370300134, 370300145, 370300165, 370300192, 370300194, 370300215, 370300217, 370300233, 370300238, 370300243, 370300251, 370300268, 370300277, 370300282, 370300293, 370300308, 370300309, 370300310, 370300324, 370300325, 370300327, 370300341, 370300352, 370300361, 370300386, 370300415, 370300420, 370300434, 370300438, 370300445, 370300452, 370300457, 370300459, 370300477, F13190, F8219. **PUTTUR-AP:** 153900027, 153900043, 153900048, 153900049, 153900059, 153900061, 153900062, 153900085, 153900089, 153900090, 153900102, 153900105, 153900110, 153900118, 153900122, 153900126, 153900128, 153900129, 153900132, 153900145, 153900149, 153900154, 153900168, 153900175, 153900188, 153900190, 153900193, 153900201, 153900209, F5468. **RENIGUNTA:** 344000079, 344000096, 344000112, 344000137, 344000148, 344000171, 344000197, 344000203, 344000204, 344000223, 344000251, 344000259, 344000262, 344000264, 344000266, 344000269, 344000271, 344000275, 344000287, 344000295, 344000297, 344000299, 344000318, 344000322, 344000643, F11225, F12630. **SRIKALAHASTI:** 048300004, 048300040, 048300102, 048300104, 048300110, 048300111, 048300115, 048300146, 048300154, 048300155, 048300162, 048300170, 048300250, 048300252, 048300255, 048300257, 048300262, 048300267, F12159, F14379. **THIRUCHANOOR-CHITTOOR:** 355000030, 355000037, 355000040, 355000041, 355000098, 355000099, 355000252, 355000267, 355000283, 355000306, 355000309, 355000322, 355000334, 355000339, 355000342, 355000348, 355000355, 355000359, 355000366, 355000373, 355000376, 355000405, 355000411, 355000414, 355000415, 355000417, 355000420, 355000446, 355000458, 355000461, 355000466, 355000471, 355000487, 355000502, F13196, F14275. **TIRUPATHI 1:** 036500094, 036500099, 036500110, 036500114, 036500129, 036500137, 036500143, 036500144, 036500149, 036500154, 036500161, 036500173, 036500184, 036500189, 036500191, 036500194, 036500195, 036500213, 036500215, 036500216, 036500217. **TIRUPATHI I 2:** 056200031, 056200057, 056200067, 056200080, 056200081, 056200104, 056200129, 056200168, 056200197, 056200218, 056200240, 056200242, 056200245, 056200254, 056200255, F14398, F14406, F14431, F14844, F15223. **TIRUPATHI-MUTHYALAREDDYPALLY:** 292500105, 292500129, 292500134, 292500154, 292500161, 292500202, 292500232, 292500249, 292500259, 292500267, 292500276, 292500290, 292500299, 292500326, 292500329, 292500330, 292500331. **TIRUPATI-KARAKAMBADI MAIN ROAD:** 370400132, 370400144, 370400153, 370400195, 370400204, 370400220, 370400232, 370400248, 370400260, 370400270, 370400291, 370400292, 370400301, 370400302, 370400311, 370400312, 370400320, 370400333, 370400336, 370400338, 370400339, 370400340, 370400357, 370400360, 370400381, 370400388, 370400390, 370400393, F10222. **VALMIKIPURAM-CHITOOR:** 373300184, 373300223, 373300232, 373300290, 373300296, 373300302, 373300307, 373300318, 373300319, 373300321, 373300325, 373300340, 373300350, 373300354, 373300361, 373300368, 373300385, 373300403, 373300404, 373300436, 373300442, 373300464, 373300467, 373300477, 373300480, 373300489, 373300510, 373300518, 373300529, 373300532, 373300541, 373300563, 373300567, 373300592, 373300602, 373300628, 373300633, 373300644, 373300650, 373300653, 373300654, 373300658, 373300665, 373300668, 373300671, 373300672, 373300677, 373300684, 373300702, 373300709, 373300716, 373300730, 373300763, 373300770, 373300773, 373300781, 373300783, 373300805, 373300806, 373300836, 373300837, 373300839, 373300840, F13495, F13623, F13693, F13721. **VARADAIAHPALEM-CHITOOR:** 367300047, 367300128, 367300165, 367300168, 367300221, 367300316, 367300320, 367300325, 367300328, 367300332, 367300334, 367300337, 367300341, 367300349, 367300352, 367300357, 367300367, 367300384, 367300394, 367300395, 367300397, 367300414, 367300419, 367300420, 367300432, 367300434, 367300447, 367300460, 367300465, 367300469, 367300476, 367300500, 367300508, 367300511, 367300513, 367300520, 367300525, 367300526, 367300577, 367300578, 367300580, 367300584, 367300591, 367300592, 367300593, 367300596, 367300598, 367300599, 367300602, 367300644, 367300645, 367300648, 367300660, 367300663, 367300668, 367300671, 367300675, 367300679, 367300686, 367300688, 367300691, 367300693, 367300694, 367300701, 367300729, 367300732, 367300777, 367300784, 367300794.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 30.08.2024 & 31.08.2024 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., First Floor, Krishnaveni Towers, 20-2-678, Tirumala Bypass road, Korlagunta Jn, Opposite Arogya Pharmacy, Tirupathi, Andhra Pradesh - 517501. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

# సంపాదకీయం

editpage@suryaa.com

నేటికి 79 ఏండ్ల క్రితం జపాన్కు చెందిన హిరోషిమా, నాగసాకి పట్టణాలపై ప్రపంచ చరిత్రలోనే తొలి సారి జరిగిన అణుబాంబుల విధ్వంసాగ్నిలో లక్షల మంది పౌరుల ప్రాణాలతో పాటు అపార ఆస్తి నష్టం కూడా జరిగిన మహావిషాదకర ఘటనగా ప్రపంచ చరిత్రలో రక్తాక్షరాలతో లిఖించబడింది. 06 ఆగష్టు 1945న హిరోషిమా నగరంపై 'లిటిల్ బాయ్' అనే బాంబు, 09 ఆగష్టు 1945న నాగసాకి నగరంపై 'ఫ్యాట్ మ్యాన్' అనే బాంబు విస్ఫోటనాల్లో అపార ఆస్తి ప్రాణ నష్టాలు జరిగిన తర్వాత 14 ఆగష్టు 1945న జపాన్ లొంగిపోవడంతో రెండవ ప్రపంచ యుద్ధం ఆగి పోయింది. హిరోషిమాపై యురేనియం అణు

**అణు బాంబు విస్ఫోటనాలతో మిగిలేది శవాల దిబ్బలే**

విస్ఫోటనంలో దాదాపు 1.66 లక్షలు మరణించగా, నాగసాకిపై ప్లుటోనియం అణు బాంబు విధ్వంసంలో 80,000ల వరకు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతిలో ముంచిన తీరని విషాదకర ఘటనలుగా నిలిచి పోయాయి. ఈ రెండు బాంబు విస్ఫోటనాల్లో దాదాపు 2.46 లక్షల మంది పౌరులు చనిపోవడం, లక్షలు దీర్ఘకాలం పాటు అనారోగ్యాల పాలుకావడం అత్యంత విచారకరం. దక్షిణ జపాన్లోని ప్రధాన ఓడరేవుగా పేరుగాంచిన నాగసాకి నగరం మందుగుండు సామాగ్రి, నావలు, మిలటరీ ఉపకరణాలు, ఇతర యుద్ధ సామాగ్రిని తయారు చేసే పారిశ్రామిక కేంద్రంగా గుర్తింపు పొందింది. నాగసాకి నగర జనాభాలో 90 శాతం జనులు పరిశ్రమల్లో పని చేసే శ్రామిక వర్గాలకు చెందిన వారుగా గుర్తించాలి. 2.63 లక్షల జనాభా కలిగిన నాగసాకి నగరంలో బాంబు పేలిన ఫలితంగా కనీసం 80,000 మంది శవాల దిబ్బలుగా ప్రాణాలు కోల్పోగా, ఇతరులు తీవ్రంగా గాయపడ్డారు. కేవలం 10 శాతం జనాభా మాత్రమే బాంబు ప్రభావానికి దూరంగా ఉండి ప్రాణాలు కాపాడుకోవడం జరిగింది. అణు విస్ఫోటనం తర్వాత ఏర్పడిన రేడియేషన్, విషవాయువుల ప్రభావంతో హిరోషిమా/నాగసాకి నగరాల జపనీయులు దీర్ఘకాలం పాటు తీవ్ర మానసిక వేదనలు, వర్ణనాతీత బాధలను అనుభవించారు. ఈ అణు దుర్ఘటనలు కళ్ళ ముందు జరిగిన ఘోర మారణహోమంగా అభివర్ణించబడినవి. అణు బాంబుల విస్ఫోటనంతో క్షణాల్లో ప్రాణ ఆస్తి నష్టాలతో పాటు దీర్ఘకాలం పాటు విషవాయువులు, వికిరణాల ప్రభావంతో జీవించడం ఓ దుర్భర అనుభవం. అపార అణుశక్తిని విధ్వంసానికి వాడకుండా మానవాళి శాంతి సంక్షేమాలకు వినియోగించాలనే ప్రచారాలను పెంచాల్సి ఉంది. అణు బాంబుల వినియోగానికి నిషేధం విధించాలని, ప్రయోగించిన దేశాన్ని ప్రపంచ దేశాలు బహిష్కరించాలని ఉద్యమిద్దాం, విశ్వ శాంతి కపోతాన్ని స్వేచ్ఛగా ఎగరనిద్దాం.

## విలువలు, విశ్వసనీయతల గురించి మీరు మాట్లాడితే ఎలా?

- మాటతప్పడి, మడం తిప్పడం ఎన్నిసార్లు జరిగాయో?
- బరితెగించిన వాడు సిగ్గు ఎరుగడన్న తీరుగా తమ రీతి
- నవ్వి పోదురుగాక నాకేమీ సిగ్గు అన్న చందంగా మాటలు
- ఎన్నికలలో ఓటమిని తట్టుకో లేక పోతున్న మాజీ సిఎం
- ఎందుకు ఓడిపోయానో గుర్తించడానికి ఇష్టపడటం లేదు

నీరుకొండ ప్రసాద్
9849625610



ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రబాబు తన నైజాన్ని చూపిస్తున్నారు,అధర్మ యుద్ధం చేసే ప్రయత్నం చేస్తున్నారు.డబ్బుతో ప్రలోభ పెట్టాలని చూస్తున్నారు,రాజకీయాల్లో విలువలను దిగజారుస్తున్నారు,విలువలు,విశ్వసనీయత రాజకీయాలే చిరస్థాయిగా ఉంటాయి, విలువలు,విశ్వసనీయతకు కట్టుబడి ఉన్నా,విలువలు,విశ్వసనీయతతోనే మనం రాజకీయాలు చేశాం,చంద్రబాబు మళ్ళీ అధికారంలోకి వచ్చాడు. కానీ ఏం జరిగింది? రెండు నెలలు అయినా ప్రజలకు ఏమి జరగడం లేదంటూ పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి సూక్తులు, నీతి సూత్రాలు వల్లించడం చూసి గురివిందలు సిగు పడుతున్నాయి. బరితెగించిన వాడు సిగ్గు ఎరుగడట. నవ్వి పోదురుగాక నాకేమీ సిగ్గు అన్నచందంగా తను విలువలు ,విశ్వసనీయతలు గురించి మాట్లాడితే ప్రజలు ఏమన్నా అనుకొంటారేమో అన్న ఇంగితం లేకుండా తాను విలువలు,విశ్వసనీయతతో రాజకీయాలు చేశానడం వింటుంటే ఆయన మానసిక పరిస్తితి ఎంత ఆందోళనకరంగా వుందో అర్ధం అవుతుంది. జగన్‌రెడ్డి ఎన్నికలలో ఓటమిని తట్టుకో లేక పోతు న్నాడు. తన అధికారాన్ని చంద్రబాబు ఆక్రమించుకొన్నారన్న విధంగా అక్కసుతో ఆక్రోసిస్తున్నారు. అధికారం తన జాగీరు అన్నవిధంగా,తన వద్ద పథకాల సొమ్ము తిని తనకు ద్రోహం చేశారని ప్రజలను తప్పుపడు తున్నాడు తప్ప, ప్రజలు తనకు కనీసం ప్రతి పక్ష హోదా కూడా దక్కకుండా ఎందుకు పాతాళంలో పాతరేశారన్న ఆత్మవిమర్శ చేసుకోకుండా కుర్చీ నాది, నా కుర్చీలో కూర్చోవడానికి చంద్ర బాబు ఎవరు అన్న విధంగా అధికారం కోల్పోయిన నెలరోజులు నుంచే ఆవేశంతో వూగి పోతున్నాడు.ఎన్నికల్లో తాను ఎందుకు ఓడిపోయానో గుర్తించడానికి జగన్ రెడ్డి ఇష్టపడటం లేదు. తన ఓటమికి తానే బాధ్యుడినని తెలుసుకోకపోవడం అహంభావమే అవుతుంది. తాను అధికారం నుంచి తప్పుకొన్న ఈ రెండు నెలల్లోనే రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తన పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని జగన్ రెడ్డి భ్రమిస్తున్నారు.ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఆ కుర్చీ గుంజుకోవాలని ఆరాటపడటం చూస్తే ఆయన మానసిక పరిస్థితి అత్యంత ఆందోళనన కరంగా వుందని ఆయన అంత రంగికులే చెప్పుకొంటున్నారు. ఆయన ఆలోచనలు,ఆవేశం,మానసిక పరిస్తితి,విపరీత ధోరణి చూసి దగ్గరగా మసలే వారు భయపడి పోతున్నారు. జగన్ రెడ్డి వల్లించే విలువలు,విశ్వసనీయతలు విని నీకు విలువలు,విశ్వసనీయతలు కూడానా జగన్‌రెడ్డి అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆధునిక ప్రజాస్వామ్యంలో తండ్రి అధికారాన్నిపెట్టుబడిగా మార్చిన జగన్ అవినీతి విస్మయకర గాథ ప్రపంచమంతటికి తెలుసు. అంతా ప్రజల కోసమేనంటూ అవినీతి గోపురాలు నిర్మించు కొని విలువలు ,విశ్వసనీయతలు అంటూ బిల్డప్ ఇవ్వడం పై ప్రజలు ఈ విధంగా ప్రశ్నిస్తున్నారు .తన తండ్రి ముఖ్యమంత్రి కాక ముందు 2004 లో హైదరాబాద్ లో ఇల్లు అమ్ముకోవాల్సిన పరిస్తితి వుందని మొరపెట్టుకొన్న కుటుంబం కర్ణాటక లో 22.5 మెగావాట్ల చిన్న సెకండ్ హ్యాండ్ విద్యుత్తు ప్లాంట్ నడుపుకొంటున్న జగన్ రెడ్డి కి అయిదేళ్ళ లో ఇన్ని వేల కోట్ల ఆస్తులు,ఇన్ని కంపెనీలు, ఇన్ని రాజప్రసాదాలు, ఇంత వ్యాపార సామ్రాజ్యం స్థాపించడం ఎలా సాధ్యమైందో? ఆ విజయ రహస్యమేమిటో వివరించి విలువలు,విశ్వసనీయతలు పై నీతులు చెపితే అర్ధవంతంగా వుంటుంది అంటున్నారు.తండ్రి అధికారాన్ని పెట్టుబడిగా మార్చి క్విడ్- ప్రోకో విధానం ద్వారా ఆర్ధిక ఉగ్రవాదానికి పాల్పడిన ఆర్ధిక నేరస్తుడి నోటి తో విలువలు,విశ్వసనీయతలు అనే మాటలు వినాల్సి వస్తున్నందుకు తాము సిగ్గుతో తల దించుకొంటున్నాము అంటున్నారు. ప్రజల్ని ఎదో విధంగా మోసం చెయ్యడమే జగన్ లక్ష్యం. తాను విలువలు, విశ్వసనీయతతో రాజకీయాలు చేశాను అంటూ సుద్దులు చెబుతున్న జగన్ ప్రజలు అడుగుతున్న ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ప్రజాస్వామ్యాన్ని,పాలన వ్యవస్థను విధ్వంసం చేసి దాదాపు లక్షకోట్ల ప్రజాధనం దోపిడీ చేసి 16 నెలలు జైలుకి వెళ్లి దాదాపు 16 చార్జి షీట్లలో ఏ1 ముద్దాయిగా వుండటం, అన్నిటిలో 420 కేసులు నమోదు చెయ్యడం,ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్లాల్సి రావడం విలువలు,విశ్వసనీయతలా ?అదికారం అండతో అడ్డగోలుగా నిబందనలు మార్చి సొంత సంస్థల్లోకి నిధులు మళ్లించారని, రూ 43 వేలకోట్ల ప్రజాధనం అవినీతి జరిగిందని సీబీఐ ప్రాధమికంగా నిర్ధారించడం, ఇంత తక్కువ సమయంలో ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించారని సుప్రీం కోర్టు న్యాయవాదులు ప్రశ్నించడం,నా సర్వీసులో ఇన్ని కోణాలున్న కేసును చూడలేదని సీబీఐ డైరెక్టర్ వ్యాఖ్యానించడం మీ విలువలు,విశ్వసనీయతలా? అవినీతి డబ్బు రూ 1250 కోట్లతో పత్రిక,టీవిలతో మీడియా సామ్రాజ్యం నిర్మించి నిత్యం అబద్దాలు ప్రచారం చేసి నిజాయితీ పరుడను అని,జనోద్దారకుడిని అని ప్రజల కళ్ళు కప్పి అధికారంలోకి వచ్చి ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగ వ్యవస్థలను,ప్రతిపక్షాలను ఏ కీలుకాలు విరిచెయ్యడం,రాష్ట్ర ప్రయోజనాలు కాల రాయడం మీ విలువలు,విశ్వసనీయతలా? సొంత బాబాయి హత్యకాబడితే శవానికి కుట్లువేసి గుండె పోటుగా నమ్మించడం, వివేకా హత్యని ఉదయం సహజ మరణంగా ప్రచారం చేసి తర్వాత స్వరం మార్చి చంద్రబాబే వివేకాను హత్య చేయించారని ప్రచారం చెయ్యడం, సొంత సాక్షి పేపర్ లో నారా సుర రక్త చరిత్ర అంటూ చంద్రబాబుపై తప్పుడు కధనం రాయడం. ప్రతిపక్షంలో ఉండగా సీబీఐ తో విచారణ జరిపించాలని డిమాండ్ చేసి కోర్టును ఆశ్రయించడం, అధికారంలోకి వచ్చాక సీబీఐ విచారణ అవసరం లేదని కేస్ వాపస్ తీసుకోవడం. వివేకానందరెడ్డి హత్యద్వారా కూడా రాజకీయ లబ్ది పొందడం ,వివేకానందరెడ్డి పై గొడ్డలి వేటు వేసిన నేరగాళ్ళను కాపాడటం మీ విలువలు,విశ్వస నీయతలా? రాజకీయ అవసరాలకు తల్లిని,చెల్లిని వాడుకొని తండ్రి జయంతి రోజే తల్లిని పార్టీ నుండి గెంటి వెయ్యడం,చెల్లిని మోసం చెయ్యడం కూడా విలువలు,విశ్వసనీయలా? ప్రజలు అద్భుతమైన అధికారం ఇస్తే కన్ను ,మిన్ను గానకుండా వ్యవహరించి విలువలకు నిలువ పాతరేసి వికృత పోకడలకు నాంధి పలికి విలువలు, విశ్వసనీతలు గురించి నీతులు చెప్పడం చూసి జనం నవ్వుకొంటున్నారు.తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్ర సర్వతో ముఖాభివృధికి దోహద పడాల్సిన వనరులతో హవాలా నడిపి లెక్కలేనన్ని బినామీ కంపెనీలతో చట్టం కళ్ళు గప్పి నేరపూరిత కుట్రలకు పాల్పడటం విలువలు,విశ్వసనీయతలా? ప్రజలు తన అవినీతి, అసమర్ధ పాలనకు ఘోరీ కట్టారన్న అక్కసుతో చంద్రబాబును తిట్టి పోస్తున్నారు.నీకు విలువలు,విశ్వసనీయత వుంటే కూటమి ప్రభుత్వం విడుదల చేసిన వివిద శ్వేత పత్రాల పై అసెంబ్లీకి వచ్చి మీ విశ్వసనీయత ఎందుకు నిరూపించుకోలేదు అంటున్నారు ప్రజలు ? పేదలను మభ్యపెట్టి పేదలకు పేలాలు పంచి దులాలు దోచుకోవడం జగన్ విశ్వస నీయతా అంటున్నారు. జగన్ బొక్కింది గాలికి పోయే ప్యాలపిండి కాదని ప్రజలకు దక్కాల్సిన వేల కోట్ల ప్రజాధనం అని తెలిసికూడా విలువలు,విశ్వసనీయతలు అంటూ విన్యాసాలు చేస్తారా ? గత అయిదేళ్ల అంతర్జాతీయ వేదికల పై ఒక వెలుగు వెలిగిన ఆంధ్రప్రదేశ్ ను కక్ష పూరిత విధానాలతో అధోగతి పాలు చెయ్యడం, అధికారంలోకి వచ్చిన వైసీపీ అయిదేళ్లలో వేలకోట్లు దోపిడి చెయ్యడం,ఒక్క ఇళ్ల పట్టాల పంపిణీ లోనే రూ 17 వేల కోట్ల అవినీతికి పాల్పడటం మీ విలువలు విశ్వసనీయతనా ? 2019 ఎన్నికలు ముందు రాజధానిని మార్చను,రాజధాని అమరావతిలోనే ఉంటుందని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం,అసెంబ్లీ సాక్షి గా విజయవాడ, గుంటూరు మధ్య కేపిటల్ సిటీని ఏర్పాటు చేయడాన్ని ఆహ్వానిస్తున్నాను,క్యాపిటల్ సిటీని మీరు ఎక్కడైనా పెట్టండి అలా పెట్టే చోట కనీసం 30 వేల ఎకరాలు ఉండాలి అనడం,నేను ఇక్కడే ఇల్లు కట్టుకున్నాను రాజధాని ఇక్కడే ఉంటుందని రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చాక మాట మార్చి మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలు చేయడానికి పూనుకొని 33 వేల ఎకరాలు భూములు ఇచ్చిన 29 వేల మంది రైతులను మోసం చేయడం, విలువలు,విశ్వసనీయతలా? అయిదేళ్లలో సొంత మీడియాకు మాత్రం రూ 500 కోట్ల విలువైన ప్రకటనలు ఇచ్చుకోవడం,గిట్టని పత్రికలకు ప్రకటనలు ఇవ్వక పోవడం మీ విలువలు, విశ్వసనీయతలా? ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజాభ్యుదయానికి ఉపయోగించకుండా రాజకీయ ప్రయోజనాలకు,వేధింపులకు,సాధింపులకు,కక్షసాధించడానికి ఉపయోగించడం విలువలు,విశ్వసనీయతలా? అధికారంలోకి వస్తే అంచెలంచెలు గా మద్యనిషేధం విధిస్తానని, మద్యనిషేధం అమలు చేసి అక్కాచెల్లెళ్ల కన్నీళ్లు తుడుస్తానని,మద్యాన్ని 5 స్టార్ హొటల్స్ కే పరిమితం చేస్తానని బులిపించి అధికారం లోకి వచ్చిన జగన్ ఆదాయం కొరకు నకిలీ మద్యాన్ని ఏరులై పారిస్తూ మద్యం ఆదాయాన్ని రూ 14 వేలకోట్లనుండి రూ వేల 25 కోట్ల పెంచడం. పైగా బేవరేజెస్ బాండ్లు తనఖా పెట్టి రూ.25 వేల కోట్ల రుణ సమీకరణ చెయ్యడం మీ,విలువలు,విశ్వస నీయతలా? ఈ విధంగా విలువలకు ,విశ్వసనీయతకు గోరీ కట్టిన జగన్ రెడ్డి తాను విలువలు, విశ్వసనీయతతో రాజకీయాలు చేశాను అంటూ సుద్దులు చెప్పడం అంటే ఇంతకన్నా ఇంగితం కానీ,నీతి బాహ్యత కానీ ఎముటుంది? జగన్ రెడ్డి తాను ఇంకా నీతులు చెబితే ప్రజలు నమ్ముతారు అనుకొంటున్నారు. దగా నాయకుడి చరిత్ర ఏమిటో,తన సమర్ధత ఏమిటో ప్రజలు తెలుసుకోన్నారు.జగన్ భ్రమలు నుండి బయటపడి తన మానసిక పరిస్తితి పై వైద్యులను సంప్రదిస్తే మంచిది.నరరూప రాక్షసుడు కి ప్రతిరూపం జగన్ ఓటమి చెందడంతో యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం వూపిరి పీల్చుకొన్నది. నాజీ నియంతను ఓడించినందుకు ఆంధ్రుల విజ్ఞత అభినందనీయం.రాష్ట్ర రక్షకుడు చంద్రబాబేనని ప్రజలు గుర్తించారు. అందుకే అభివృద్ధికి అనుభవజ్ఞుడు, సమర్ధుడు,దార్శనికుడు కావాలని చంద్రబాబు మళ్ళి అధికారంలోకి రావాలని తెలుగుదేశాన్ని గెలిపించారు. జగన్ రెడ్డిని గెలిపిస్తే జరిగే పరిణామాలు ఏమిటో ప్రజలు గుర్తించారు. అందుకే విజ్ఞత ప్రదర్శించి విపత్తు నివారించు కొంన్నారు ప్రజలు.,విశ్వసనీయత, విలువలు అంటూ జగన్ వేసిన వల్లే వేతలను ప్రజలు విశ్వసించ లేదు.

## దేశ మూలవాసులైన ఆదివాసీల అస్తిత్వం కాపాడాలి!

- నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం
- కల్మషం లేని అమాయకపు జీవులు వారంతా
- అడవుల మధ్య బతుకుతూ ప్రకృతిలో సహజీవనం
- గిరిజనుల ఆచార వ్యవహారాలు మరింత విభిన్నం
- భూగోళం పై దాదాపు 20% భూభాగంలో ఆదివాసులు నివాసం

ఎన్. సీతారామయ్య
9440972048



దేశ మూలవాసులైన అడవి బిడ్డలు కొండ కోనల్లో అడవుల మధ్య బతుకుతూ ప్రకృతిలో సహజీవనం చేస్తు కల్మషం లేని అమాయకపు జీవులు.కొండకోనల్లో ప్రకృతి ఒడిలో జీవనం సాగించే గిరిజనుల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. జీవవైవిధ్య పరిరక్షణలో వారు కిలకంగా నిలుస్తారు.ప్రపంచీకరణ ,పర్యావరణ మార్పుల వల్ల ఆదివాసీల జీవితాలు తీవ్ర ఒడ్డిదోడుకులకు లోనవుతున్నాయి. మౌలిక వసతులు కరవై తీవ్ర వెనుకబాటూతో వారు కొట్టుమిట్టాడుతున్నారు. కష్టమైన నష్టమైన అడవి తల్లిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఎందరో పాలకులు మారిన ఆదివాసులు బతుకులు మారడం లేదు. ప్రపంచం వ్యాప్తంగా 90 దేశాల్లో 50 కోట్ల మంది దాకా ఆదివాసీలు ఉన్నారు. ప్రపంచ జనాభాల వారు 5% లోపే కానీ ఏడు వేల దాకా భాషలు వారు మాట్లాడుతారు 5 వేల విభిన్న సంస్కృతులను ఆచరిస్తున్నారు. వారి జీవన విధానం పర్యావరణ అనుకూలంగా ఉంటుంది. వాతావరణ మార్పులు, అటవీ నిర్మూలన, కాలుష్యం తదితరాలు ఆదివాసుల జీవితాలను పోను పోను సంక్లిష్టంగా మారుస్తున్నాయి. ప్రపంచీకరణ ప్రభావం వారి సంస్కృతిని దెబ్బతీస్తోంది.ఈ క్రమంలొ ఆదివాసుల సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి విద్యా, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ( యునెస్కో) ఏటా అంతర్జాతీయ ఆదివాసుల దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. అనాదిగా ఆదివాసులు తమ హక్కులకు దూరమై సమస్యల సుడిలొ కొట్టుమిట్టాడుతున్నారు భూగోళం పై దాదాపు 20% భూభాగంలొ ఆదివాసులు నివసిస్తున్నారు. అయితే, ప్రపంచ వ్యాప్తంగా 80% జీవనవైవిధ్యం ,40% రక్షిత అటవీ ప్రాంతాలు, పర్యావరణం, సహజ వనరుల పరంగా కీలక ప్రదేశాలు వారు నివసించే చోటే ఉన్నాయి. పుడమి, జీవవైవిధ్య పరిరక్షణలొ ఆదివాసుల పాత్ర కీలకమైనది. భూతాపం ప్రభావాన్ని తొలిత ఎదుర్కొంటున్నది ఆదివాసులే పర్యావరణ మార్పుల వల్ల వరదలు, తుఫానులు ఆదివాసుల భూములు, ఆవాసాలను దెబ్బతీస్తున్నాయి. కరువులు ఎడారీకరణ వల్ల అడవులు క్షీణిస్తున్నాయి. కర్చిచ్చులు, పచ్చదనాన్ని హరిస్తున్నాయి. ఆదివాసుల ప్రాంతాల్లో ఆయా అభివృద్ధి ప్రాజెక్టులతో పాటు మైనింగ్ కార్యకలాపాలు పెద్దయెత్తున సాగుతున్నయి.దానివల్ల తరతరాలుగా జీవనం సాగిస్తున్న మాతృభూమికి వారు దూరం కావాల్సి వస్తోంది. భారత దేశంలో 10.47 కోట్ల ఆదివాసి జనాభా ఉంటుందని అంచనా. భారత్ లో 90% ఆదివాసులు అటవీ ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్నారు. సాగు, వేట, అటవీ ఉత్పత్తులు వారి జీవనాధారం. భారతదేశంలో 705 ఆదివాసీ సమూహాలను అధికారికంగా షెడ్యూల్డ్ తెగలుగ గుర్తించారు. దేశీయంగా గిరిజన గ్రామాలను రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ లో చేర్చారు. కొన్ని చోట్ల ఆదివాసీలు ఉన్న వందల గ్రామాలను అయిదో షెడ్యూల్లో చేర్చకపోవడం వల్ల అసలైన గిరిజనులకు రాజ్యాంగ పరమైన హక్కులు దక్కడంలేదు. నిరక్షరాస్యత, పేదరికం, మౌలిక వసతుల కొరతతో సతమతం అవుతున్నారు.గిరిజన ప్రాంతాల్లో ఒకటో తరగతిలో నమోదైన పిల్లల్లో 40% పదో తరగతి దాకా వస్తున్నట్లు ఆదివాసి లభివృద్ధి నివేదిక వెల్లడించింది. దేశీయంగా 46% ఆదివాసీలు దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారనీ గతంలోనే పలు అధ్యయనాలు తెలియజేప్పాయి. సరైన వైద్య వసతులు లేమి కారణంగా ఆదివాసి ప్రాంతాల్లో నవజాతి శిశువుల మరణాలు జాతీయ సగటు పోలిస్తే 63% అధికంగా ఉన్నట్లు అధికరిక నీవేదికలె తేటతెల్లం చేస్తున్నాయి. భారత రాజ్యాంగం ఆదివాసీలకు చట్టపరమైన రక్షణలు కల్పించింది ఆదివాసుల సంరక్షణ, అభివృద్ధి కోసం భారత రాజ్యాంగంలొ ఆర్టికల్ 164(4),46,275, 330,243డి, 5,6 షెడ్యూల్లు ప్రకారం గిరిజన ప్రాంతాల్లో ఉండే గవర్నర్లకు విచక్షణ అధికారాలను కల్పించారు. వీటిని ఉపయోగించి జాతీయ, రాష్ట్ర చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి, వాటివల్ల ఆదివాసుల సంస్కృతికి ఏమైనా ముంపు సంభవిస్తే ,వాటిని ఆపే హక్కు గవర్నర్లకు ఉంది. అత్యంత వెనుకబడిన ఆదివాసి తెగలవారు(పివిటిజిలు) దేశీయంగా 20 లక్షలకు పైగా ఉన్నారు. వీరు కనీస వసతుల నోచుకోక అత్యంత దుర్భరంగా జీవనం సాగిస్తున్నారు. ఆదివాసుల సంక్షేమ, అభివృద్ధి కోసం ప్రభుత్వాలు పలు చట్టాలు చేస్తున్న, పథకాల ప్రారంభిస్తున్నా క్షేత్రస్థాయిలో సరైన ఫలితాలు ఉండటం లేదు. కొన్ని చోట్ల ఓట్ల కోసం పార్టీలు మైదాన ప్రాంతాల్లో జీవించేవారు, ఇతర వర్గాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చాలని చూస్తున్నయి. ప్రగతికి అత్యంత కీలకమైన విద్యను సక్రమంగా అందించడం లేదు. ఇప్పటికే ఆదివాసి గ్రామాల్లో రవాణా సౌకర్యాలు, కనీస వైద్య సౌకర్యాలు మృగ్యమయ్యాయి. అనారోగ్యం పాలైనప్పుడు అత్యవసరంగా హాస్పిటల్ కి వెళ్ళవలసి వచ్చినప్పుడు వాగులు, వంకలు ఈదుకుంటూ ఆధునిక కాలంలో కూడా కావడి ద్వారా మోసుకుంటూ వెళ్ళాలాల్సి రావడం విచారకరం. భూ బదలాయింపు నిషేధ చట్టం 1/70, వడ్డీ నియంత్రణ చట్టం, గ్రామసభ, గ్రామ పంచాయతీలకు విశేష అధికారాన్ని కల్పించే 1996 పిసా చట్టం, ఆదివాసి ప్రాంతాలలొ ఏర్పడిన ఉద్యోగాలను 100% వారికే కేటాయించే విధంగా జీవో నెంబర్ 3 ని తీసుకురావడం, అటవి హక్కుల గుర్తింపు చట్టం 2006 తేవడం జరిగింది. కానీ మనదేశంలో చట్టాలు చేసినంత హడావుడి వాటి అమలులొ ఉండదు.ఇప్పుడు ఈ చట్టాలు ఏవి కూడా సక్రంగా అమలు కావడం లేదు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వీటిని నిర్వీర్యపరచడం జరుగుతుంది.ప్రస్తుతం జీవో నెంబర్ 3ను సుప్రీంకోర్టు కొట్టేసింది.దానిని పునరుద్ధరించుటకు దాని అవసరాన్ని గుర్తింపచేయడానికి బలంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించుటకు ప్రభుత్వాలు విఫలం చెందిన్నాయి.ఆదివాసి జీవితాల్లో నిజమైన అభివృద్ధికి నెలకొంటేనే దేశం ప్రగతి పథంలొ పయనిస్తున్నట్టు పాలకులు ఈ విషయాన్ని గుర్తించి వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో పటిష్ట చర్యలు తీసుకోవాలి. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, రహదారులు,తాగునీరు తదితర మౌలిక వసతుల కల్పనకు నడుం కట్టాలి. అప్పుడే దేశీయంగా ఆదివాసుల బతుకు చిత్రం మారడానికి మార్గం సుగమవుతుంది.నిజమైన ఆదివాసి గిరిజన దినోత్సవం అంటే వారి అవసరాలు ఆకాంక్షలు నెరవేర్చేదిగా, అభివృద్ధి వైపు నడిపించే విధంగా ఉండాల్సిన అవసరం అందరి ఫైన ఉన్నది.

## ఆదివాసీల అభివృద్ధికి చిత్త శుద్ధి మూలం.

ఆగష్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని వివిధ దేశాలు జరుపుకుంటున్నాయి. ఆ రోజు గిరిజన సంస్కృతి, సంక్షేమం, అభివృద్ధి తదితర విషయాలు వివిధ కార్యక్రమాల ద్వారా సమాజం దృష్టికి వస్తాయి. మన రాష్ట్రం నలుమూలలా ప్రభుత్వం, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగనుండడం హర్షనీయం. భారత రాజ్యాంగం సామాజిక న్యాయం, సమానత్వం భావనల కేంద్రకంగా రూపుదిద్దు కుంది. అందులో భాగంగానే అత్యంత వెనుకబడిన వర్గాలైన దళితులు, ఆదివాసీలకు ప్రత్యేక రక్షణలు, చట్టాలు అందుబాటులో ఉన్నాయి. ఆ స్ఫూర్తి తోనే ప్రభుత్వాలు పని చేయాల్సి ఉంది. అలా పనిచేసేందుకు పౌర సమాజం నుండి నిరంతర పర్యవేక్షణ, వత్తిడి అవసరమతాయి. పౌర సమాజం లో, ముఖ్యంగా బాధిత వర్గాల లో తమ హక్కులు, బాధ్యతలు, ప్రత్యేక రక్షణల పట్ల చైతన్యం ఉంటేనే అది సాధ్యం. ఆదివాసీల విషయమే తీసుకుంటే వారు జీవికకై ముఖ్యంగా ఆధారపడుతున్నది అడవులు, భూమి, ప్రభుత్వ ఉద్యోగాలు. వారి అభివృద్ధి ఈ మూడు అంశాల సమర్థ నిర్వహణపై ఆధారపడి ఉంది. ప్రపంచీకరణ ప్రభావంతో అడవులు తగ్గుతున్నాయి. వివిధ ప్రాజెక్టులు, తవ్వకాలమూలంగా ఆదివాసీలు నిర్వాసితులవుతున్నారు. వారు స్థిరత్వం పొందడానికి, న్యాయం పొందడానికి కృషి ఎంతవరకూ జరుగుతోంది అన్నది ప్రశ్నార్థకమే. సేకరిస్తున్న అటవీ ఫలసాయాలు సరైన లాభం తెస్తున్నాయా? గ్లోబల్ మార్కెట్ కి అనుసంధానం చేసి వారి ఆదాయాల్ని, జీవితాల్ని మెరుగు పర్చగలమా అన్నది చూడాలి న. అటవీహక్కుల్ని సక్రమంగా అమలు చేసి, వాటి ద్వారా మెరుగైన పంట దిగుబడి, రాబడి పెరిగేలా చూడాలి. (నంద్యాల ప్రాంతంలో వెదురు బుట్టల్ని అల్లి ఎరుకలు జీవనోపాధి పొందుతుంటారు. వారు వెదురు సేకరించడానికి అటవీశాఖ అధికారులతో రోజూ గొడవ పడాల్సిందే.) ఇక భూమి. గిరిజనులే వారి ప్రాంతంలో హక్కుదార్లు గా ఉంటే ఇతరుల చేతిలో మోసపోవడం ఉండదన్న ఉద్దేశ్యంతో షెడ్యూల్డ్ ప్రాంతాల్ని రాష్ట్రపతి ద్వారా రాజ్యాంగం ప్రత్యేక గుర్తింపు కలగ జేసింది. అయినా అందులో సగ భాగం అన్యాక్రాంతమై గిరిజనేతరుల ఆధీనంలో ఉంది. షెడ్యూల్డ్ ప్రాంతంగా గుర్తింపు పొందడానికి అన్ని అర్హతలూ ఉన్న ఎంతో భూభాగం, వందల కొద్ది గ్రామాలు ఆ గుర్తింపుకి ఇంకా నోచుకోలేక పోతున్నాయి. చట్టాలున్నా లాభం పొందలేక పోతున్నారు. అంతో ఇంతో భూమి ఉన్నవారు స్వల్పం. కూలీలే అత్యధికం. ప్రభుత్వ ఉద్యోగాల విషయం. ఆదివాసీల్లో నిరుద్యోగం పెరిగింది. ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో జీవో 3 ని సుప్రీం కోర్టు రద్దు చెయ్యడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందం. గిరిజన ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు వచ్చేలా ఉన్న ఈ ప్రభుత్వ ఆదేశం వెనుక చారిత్రక కారణాలున్నాయి. ఆ ప్రాంతాల్లో విద్యా శాతం తక్కువ. బయట ప్రాంతం నుండి వచ్చిన ఉద్యోగులు అక్కడ పరిస్థితుల వల్ల నిరంతరం అందుబాటులో ఉండడం అయ్యేది కాదు. అలా కాకుండా స్థానికులకే ఆ ఉద్యోగ అవకాశం కల్పిస్తే అక్కడి భాష, కట్టుబాట్లు, చుట్టరికం కలిసి వారి ఉపాధి, జీవితం మెరుగవ్వడంతో పాటు, విద్యా శాతం పెరగడం, కళ్లెదుట తమ బిడ్డ ఉద్యోగి కావడం,ఆ లాభం చూసి తమ పిల్లల్ని చదివించే సంస్కృతి ఆ సమాజంలో పెరుగుతుందన్న ఉన్నత ధ్యేయం తో తెచ్చిన జీవో అది.ఈ ముప్ఫై ఏళ్ళలో ఆ జీవో వల్ల కలిగిన సామాజిక ఆర్థిక మార్పుల్ని శాస్త్రీయంగా మదింపు చేసి,న్యాయస్థానం ముందు ఉంచితే దాని అవసరం తెలిసి వచ్చి తీర్పు పై ప్రభావం ఉంటుంది. విద్యా, వైద్య రంగాల సేవలు గూడెం దాకా చేరాలి.పౌష్టికాహారం, ఆహార భద్రత,ఉపాధి అవకాశాల్ని పెంచాలి.సమగ్ర ప్రణాళికలు, చట్టాలు, నిధులు, వాటిని సాధించగల యంత్రాంగం అన్నీ వున్నాయి.సాధ్యం చెయ్యగల రాజకీయ సంకల్పం ఇప్పుడు అవసరం.

డా. డి వి. జి.శంకరరావు, మాజీ ఎంపీ,
పార్వతీపురం,విజయనగరం. 944083691.

## ఉద్యమపు ఆదర్శ ధృవతార

కొన్ని దశాబ్దాలుగా వివక్షతకు మరియు అసమానతకు గురై, అన్యాయాన్ని ఎదుర్కొలేక ఒక ప్రత్యేక రాష్ట్ర జన సమూహపు బ్రతుకులు ఆందోళన చెందుతూ తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉద్యమిస్తుంటే ఆ నాలుగు కోట్ల జనం భవిష్యత్తు కోసం,వారి బ్రతుకు రాతలను మార్చడం కోసం, నీళ్ళు , నిధులు, నియామకాలే ఎజెండాగా 1952 నుంచి 2011 వరకు తన యావత్ జీవితాన్ని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం త్యాగం చేసిన మహానుభావుడు, భారతీయ మేధావి,మన తరాలకు మరియు భవిష్యత్తు యువతరాలకు ఆదర్శవ్యక్తి మన సార్ ప్రొఫెసర్ జయశంకర్ సార్. తను చదువుకోవడానికి వరంగల్ లో డిగ్రీ కళాశాల కావాలని పోరాటం చేసిన ఓయువకుడిగా 30 సంవత్సరాల తర్వాత అదే వరంగల్ లోని ప్రతిష్టాత్మక కాకతీయ విశ్వవిద్యాలయం కు వైస్ ఛాన్సలర్ గా విద్యా రెక్కలతో ఆకాశమే హద్దుగా ఎదిగిన తీరు కొన్ని కోట్ల మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకం మరియు అనుసరణీయం. వరంగల్ లోని అక్కంపేట వంటి చిన్న గ్రామంలో 1934 ఆగష్టు 06 న ఉదయించిన జయశంకర్ చదువు అనే ఆయుధంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో పిహెచ్.డి పట్టా పొందారు.ఉపాధ్యాయుడిగా, అధ్యాపకుడిగా, ప్రొఫెసర్ గా ఇలా ఎన్నో బాధ్యతలతో తన విద్యార్థులకు అందమైన భవిష్యత్ ఇవ్వడమే కాకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నిర్మాణమే తెలంగాణ రాష్ట్ర ప్రజల గొంతుక అయ్యేలా తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త గా తన జీవితాంతం మేధో మథనం చేసారు.తను ఇంటర్ చదువుకునే రోజుల్లోనే నిజాంను కీర్తించడాన్ని వ్యతిరేకిస్తూ వందేమాతరం అంటూ స్ఫూర్తి శంఖం పూరించాడు.1952 ముల్కీ ఆందోళనలో పాల్గొన్న ఆయన 1969 మలి ఉద్యమానికి నాయకుడు అయ్యారు.తెలుగు,హిందీ మరియు ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం కలిగి వుండి,ప్రత్యేక రాష్ట్ర విభజన జరగాలంటే మొదట తెలంగాణ ప్రజల్లోకి తెలంగాణ భావజాల వ్యాప్తి జరగాలని విశ్వసించి తెలంగాణ వివిధ అంశాలకు సంబంధించిన వివిధ సమస్యలపైఎన్నో వ్యాసాలు రాశారు.పట్టుమని పదిమంది తన వెంట లేకున్నా నిరాశ, నిస్పృహలకు లోనుకాకుండా, ఓ ఆదర్శం కోసం వెనుకడుగు వేయకుండా కొన్ని కోట్ల మంది ఆకాంక్షల కోసం ఉద్యమించారు. ఉపన్యసించారు. తన ఆఖరి శ్వాస అస్తమించే జూన్ 21,2011 వరకు జై తెలంగాణ ను తన గుండె శబ్దంగా యావత్ ప్రపంచానికి తెలిసేలా ప్రతిధ్వనించారు. 1999 లో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. అమెరికన్ తెలుగు అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు ప్రాంతీయ అసమానతలపై అనర్గళంగా ఉపన్యసించారు.నదీజలాల అసమాన పంపిణీ వల్లే తెలంగాణ రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎలుగెత్తి చాటారు.ఆర్థికంగా ఇక్కడి ప్రజలు ఎదగాలని,విద్య ద్వారే అది సాధ్యమవుతుందని నమ్మారు."తెలంగాణ ప్రజల గురించి ఎట్టికైనా,మట్టికైనా మనోడే వుండాలంటే చితి వెలిగించాలన్నా, వ్యవసాయం చేయాలన్నా మన వాళ్ళే కావాలన్న తన దృక్పథానికి కేవలం ఇక్కడి బలమైన రాజకీయ ప్రాంతీయ పార్టీ వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరుగుతుందని విశ్వసించారు.అలాంటి వ్యక్తుల కోసం ఎన్నో ఏళ్లుగా నిరీక్షించారు తన పోరాటపటిమను ఆపకుండానే...ఎన్ని అవాంతరాలు ఎదురైనా తను ఎక్కడ ఆగకుండానే...! అలాంటి తరుణంలో కెసిఆర్ లోని తెలంగాణపై వున్న కమిటి మెంట్, రాజకీయ చతురత, వాక్చాతుర్యం ,పోరాట స్ఫూర్తి తదితర అంశాలు జయశంకర్ సార్ ను ఆకర్షించాయి. కొన్ని వ్యక్తిగత అభిప్రాయాల్లో కెసిఆర్ తో ఆయన విభేధించిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు రాజకీయంగా కెసిఆర్ నాయకత్వమే సరైనదని బలంగా విశ్వసించి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటు దగ్గరి నుంచి 2009 డిసెంబర్ కెసిఆర్ నిరాహారదీక్ష విరమణకు నిమ్మరసం ఇచ్చేవరకు కెసిఆర్ కు మార్గదర్శిగా ఆయన వెంటే వున్నారు.శనివారం ఉపవాసాన్ని, తెలంగాణ వాదాన్ని విడిచిపెట్టేదే లేదంటూ తన ఆత్మవిశ్వాసాన్ని తరుచుగా ప్రకటిస్తుండేవారు జయశంకర్. జవహర్ లాల్ నెహ్రూ, మన్మోహన్ సింగ్,పివి నరసింహారావు, కృష్ణకాంత్, శంకర్ దయాళ్ శర్మ, రంగరాజన్ తదితర ప్రముఖులతో అనుబంధాన్ని కొనసాగించారు.ఆలోచనలను పంచుకున్నారు.కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసిన జయశంకర్ సార్ పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు ను తనకు స్ఫూర్తి ప్రదాతగా మరియు గురువుగా భావించేవారు."కాళోజీ ఒకవిధంగా ఉద్యమాల లో ఆయనే నాకు గురువు.స్టూడెంట్ లైఫ్ నుంచి దాదాపు ఆయన్ను ఉద్యమాలలో చూసిన, పెద్దయినంక ఆయనతోని కలిసి పనిచేసిన తెలంగాణ ఉద్యమం దాక.నిజాం వ్యతిరేక పోరాటం రోజుల్నుంచి ఆయన చనిపోయే వరకు ఏ ఉద్యమాలలో అయినా ఒక కార్యకర్తగా ఆయనతోనే పాల్గొన్న.ఆవిధంగా ఉద్యమ స్ఫూర్తి నాలో నాటింది కాళోజీ గారే"అంటారు జయశంకర్. సార్ తన కల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను చూడకుండానే అస్తమించారు.ఓ సందర్భంలో ఆంధ్ర ప్రజలనుద్దేశించి"తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వల్ల ఆంధ్రప్రజలకు అన్యాయమైతే మళ్ళీ వెంటనే నేను మీతరపున ఉద్యమం చేస్తా.నా పోరాటం అసమానతలు, వివక్షతలు, అన్యాయాలు,సమస్యలపైనే కానీ మనుషులు మధ్య విద్వేషాలు సృష్టించడంలో కాదు" అన్న మాటలు ఆయనలోని విశ్వమానవీయతకు నిదర్శనం.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్ది వేడుకలు కూడా జరిగాయి.మరి మన జయశంకర్ సార్ కలలుగన్న తెలంగాణ పునర్నిర్మాణంలో ఇంకా మనం చాలా సాధించాల్సింది వుంది.తెలంగాణ యావత్ దేశానికి అభివృద్ధి ముఖచిత్రంగా వుండాలంటే అన్ని రాజకీయ పార్టీలు,ప్రజలు బాధ్యతతో సార్ ఆశయాలకనుగుణంగా పనిచేయాలి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ సార్ జీవితానికి సంబంధించి ఎన్నో ప్రత్యేక కార్యక్రమాలు ఆయన జయంతి, వర్ధంతి సందర్భంగా నిర్వహించాలి.వీలైతే హైదరాబాద్లో ట్యాంక్ బండ పై జయశంకర్ సార్ విగ్రహాన్ని ప్రతిష్టించి, ఆయన జయంతి రోజును తెలంగాణ ఉపాధ్యాయ మరియు అధ్యాపక దినోత్సవంగా ప్రకటించాలి. జయశంకర్ సార్ ఆశయాలకనుగుణంగా డాక్టర్ కత్తి వెంకటస్వామి నాయకత్వంలోని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టియల్ఎఫ్) ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జయంతి వారోత్సవాలతో పాటు విద్యా రంగంలో రావాల్సిన మార్పులపై రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ తెలంగాణ పునర్నిర్మాణంలో తమవంతు బాధ్యతను పోషిస్తుంది.ఆయనస్ఫూర్తిని దేశం గుర్తించేలా కేంద్రప్రభుత్వం ఆయనకు భారతరత్న ప్రకటించాలి.జయశంకర్ సార్ భౌతికంగా మన మధ్యలో లేకున్నా ఆయన అక్షరాలు,ఆలోచనలు ఇంకా కొన్ని దశాబ్దాలు మనందరిలో ఆదర్శపు వ్యక్తిత్వానికి మార్గదర్శనం చేస్తూనే వుంటాయి.మనల్ని భావి భారత పౌరులుగా మారుస్తూనే వుంటాయి.మన జయశంకర్ సార్ కు వారిపాదాల వద్ద నా నివాళులు అర్పిస్తూ....

ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## టీ రా బ్యూటీతో ఈట్యూడ్ ప్రత్యేక ఈవెంట్

కొరియన్ బ్యూటీ సెన్సేషన్, ఈ ట్యూడ్ , తన మొట్టమొదటి ఈవెంట్తో హైదరాబాద్లో అబ్బురపరిచింది. శరత్ సిటీ మాల్లోని అత్యాధునిక తీరా స్టోర్లో జరిగిన ఈ కార్యక్రమం అందం మరియు ఆవిష్కరణల ఉత్సాహభరితమైన వేడుక. అత్యధికంగా అమ్ముడవుతున్న డియర్ డార్లింగ్ వాటర్ టింట్ నుండి హృదయాన్ని కదిలించే హార్ట్ పాప్ బ్లషర్, కర్ల్-డిఫైనింగ్ కర్ల్ ఫిక్స్ మాస్కరా మరియు బహుముఖ ప్లే కలర్ ఐస్ పాలెట్ వరకు, ఈ ఈవెంట్ ఈ ట్యూడ్ ఉత్పత్తుల యొక్క బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించింది. కొత్త డియర్ డార్లింగ్ ఆయిల్ టింట్ పరిచయం "పింక్ మీ అప్" రూపానికి మంత్రముగ్ధులను జోడించింది.

తన అసమానమైన నైపుణ్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ప్రఖ్యాత మేకప్ ఆర్టిస్ట్ రిహన్నా నిర్వహించిన ప్రత్యేకమైన మాస్టర్ క్లాస్ ఈవెంట్ యొక్క హైలైట్. ఈట్యూడ్ యొక్క ప్రియమైన ఉత్పత్తి శ్రేణిని ఉపయోగించి, రిహన్న అద్భుతమైన మేకప్ రూపాన్ని సృష్టించింది, అది అప్రయత్నంగా పగలు నుండి రాత్రికి మారుతుంది, హాజరైన వారి ప్రత్యేక సౌందర్యాన్ని స్వీకరించడానికి ప్రేరేపిస్తుంది. ఈట్యూడ్ రంగులతో తమను తాము అలంకరించుకున్న అనేక మంది అందం ప్రభావశీలులు మరియు మీడియా ప్రముఖులను ఆకర్షించింది. హాజరైనవారు అందం పట్ల తమకున్న మక్కువను పంచుకోవడంతో పాటు ఎటుడే మాయాజాలాన్ని ఆవిష్కరించడంతో వాతావరణం ఉత్సాహంగా ఉంది. అన్నారు.



## ఒప్పో ఇండియా "మీ ఎవ్రీడే ఏఐ కంపానియన్"



ఒప్పో భారతదేశం "యువర్ ఎవ్రీడే ఊఐ కంపానియన్" రెనో12 సిరీస్లో కొత్త లైవ్ఫోటో ఫీచర్ను ప్రవేశపెట్టింది, ఇది వినియోగదారులు దాని వైడ్-యాంగిల్, మెయిన్ కెమెరా లేదా టెలిఫోటో లెన్స్తో షార్ట్-మూవింగ్ చిత్రాలను క్యాప్చర్ చేయడానికి అనుమతిస్తుంది. వినియోగదారులు వివిధ కీఫ్రేమ్లను ఎంచుకోవచ్చు, సృజనాత్మక ప్రభావాలను వర్తింపజేయవచ్చు, వారి ఫోటోలను సవరించవచ్చు మరియు వాటిని కుటుంబం మరియు స్నేహితులతో పంచుకోవచ్చు. లైవ్ఫోటో ఫీచర్ మీ రోజువారీ క్షణాలను గుర్తుండిపోయేలా చేయడానికి స్పష్టత కోసం లైటింగ్, రంగులు మరియు ఇతర అంశాలను స్వయంచాలకంగా ఆప్టిమైజ్ చేయడానికి ఏఐటచ్-అప్ల అధునాతన అల్గారిథమ్లను అనుసంధానిస్తుంది. ఒప్పో సభ్యుల మెగా సేల్ డే రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ఒప్పో ఇండియా ఆగస్టు 31 వరకు తన ఇ-స్టోర్ మరియు రిటైల్ స్టోర్లలో ప్రత్యేకమైన డీల్లను కూడా అందిస్తుంది. ఒప్పోసభ్యులు-కొత్త మరియు ఇప్పటికే ఉన్న-రెనో12 ప్రో, రెనో12, ఎఫ్27 ప్రోం, %×ూ% ఉత్పత్తులు, ఉపకరణాలు మరియు ఇతర స్మార్ట్ఫోన్లపై అద్భుతమైన డీల్లను ఆశించవచ్చు.

## అల్ట్రాటెక్ లైమ్స్టోన్ గనికి ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ మైన్స్ మినిస్ట్రీ 5-స్టార్ రేటింగ్



ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ద్వారా అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ యొక్క పన్నెండు లైమ్స్టోన్ మైన్స్ ఆర్థిక ఏడాది 2022-23కి 5 నక్షత్రాలుగా రేట్ చేయబడ్డాయి. ఈ అవార్డులను 7 ఆగస్టు 2024న ఢిల్లీలో కేంద్ర బొగ్గు %ద% గనుల శాఖ మంత్రి ప్రదానం చేశారు. అవార్డు పొందిన పన్నెండు గనులలో ఒకటి తుమ్మలపెంట సున్నపురాయి గని, ఇది ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్, ఆంధ్రప్రదేశ్లోని అనంతపూర్ జిల్లాలో అల్ట్రాటెక్ యొక్క ఇంటిగ్రేటెడ్ యూనిట్లో భాగమైనది. యూనిట్ ఈ అవార్డును గెలుచుకోవడం ఇది వరుసగా రెండోసారి. ఈ కార్యక్రమానికి గుర్తుగా జరిగిన కార్యక్రమంలో, గనుల తవ్వకంలో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు మరియు భారతదేశానికి సహకారం అందించినందుకు గాను భారతదేశంలోనే అతిపెద్ద సిమెంట్ మరియు రెడీ-మిక్స్ కాంక్రీట్కం పెనీ అయిన అల్ట్రాటెక్ను గౌరవనీయులైన కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సత్కరించారు. మైనింగ్ రంగం. గౌరవనీయులైన బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి సతీష్ చంద్ర దూబే కూడా ఈ సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నియామకా లలో నౌక రీ జాబ్స్ పిక్ 12% పెరుగుదల

నౌక రీ జాబ్స్ పిక్ ఇండెక్స్ అనేది, వైట్ కాలర్ హైరింగ్ యాక్టివిటీకి సంబంధించి భారతదేశం యొక్క ప్రముఖ సూచిక, జూలై 2024లో 2877 పాయింట్లకు పెరిగింది, జూలై 2023తో పోలిస్తే 12% ఏడాది పెరుగుదల మరియు జూన్ 2024తో పోలిస్తే 11% ఎంఓఎం సీక్వెన్షియల్ పెరుగుదలను నమోదు చేసింది. రియల్ ఎస్టేట్ (23%), ఎఫ్ఎంజిసి (26%), ఫార్మా/బయోటెక్ (26%), మరియు ఏఐ-ఎంఎల్ (47%) ముందంజలో ఉండటంతో, చాలా పరిశ్రమలు రెండంకెల వృద్ధిని సాధించాయి. ఏది ఏమయినప్పటికీ, ఐటి రంగం యొక్క కష్టాల కారణంగా ఇండెక్స్ విలువలో విలక్షణమైన తగ్గుదల కనిపించిన జూలై'23 నాటి ప్రభావవంతమైన బేస్ కారణంగా కొంత మేలు జరగవచ్చని గమనించాలి. ఫార్మా, రియల్ ఎస్టేట్ మరియు ఎఫ్ఎంసిజి 20% కంటే ఎక్కువ వృద్ధితో ప్యాక్లో అగ్రగామిగా ఉన్నాయి. ఫార్మా/బయోటెక్ రంగం గణనీయమైన 26% ఏటా పెరుగుదలను నమోదు చేసింది, బరోడా (61%) మరియు హైదరాబాద్ (39%) పెరుగుదలను నమోదు చేసింది. ఫార్మాలో సేల్స్ %ద% బిజినెస్ డెవలప్మెంట్ మరియు ప్రొక్యూర్మెంట్ %ద% సప్లై చైన్ వంటి కీలక పాత్రలు నియామకంలో 42% పెరిగాయి. అదేవిధంగా, ఎఫ్ఎంజిసి సెక్టార్లో నియామకాలు 26% పెరిగాయి, బెంగళూరు (52%) మరియు కోల్కతా (43%), %ఖీ% లో మార్కెటింగ్ మరియు కమ్యూనికేషన్ విభాగాలు 57% పెరుగుదలను సాధించాయి. రియల్ ఎస్టేట్ రంగం కూడా హైరింగ్లో బలమైన 23% వృద్ధిని ప్రదర్శించింది, ఎక్కువగా ఢిల్లీ- (ం51%) మరియు హైదరాబాద్ (ం28%) ప్రభావం చూపింది.

## బాటా ఇండియా తొలి త్రైమాసిక ఫలితాల ప్రకటన

గురుగ్రామ్ : ఫుట్వేర్ మేజర్ బాటా ఇండియా లిమిటెడ్ జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం రూ. 9,446 మిలియన్ వర్సెస్ రూ. తొలి త్రైమాసిక ం 24కి 9,581 మిలియన్లు. నికర లాభం రూ. 1,744 మిలియన్లు. త్రైమాసిక ఫలితాలు త్రైమాసికంలో వినియోగం మందగించిన నేపథ్యంలో స్థూల మార్జిన్లను కొనసాగించడం ద్వారా ప్రీమియమైజేషన్, మార్కెటింగ్ మరియు టెక్నాలజీలో పెట్టుబడులు, కస్టమర్ అనుభవాన్ని పెంపొందించడంపై మా వ్యూహాలను క్రమశిక్షణతో అమలు చేయడాన్ని ప్రదర్శిస్తాయి. బాటా కూడా ఆస్తి అమ్మకంపై ఒక్కసారిగా రూ. 1,340 మిలియన్లు. త్రైమాసిక ఫలితాలు రూ. రూ. టెక్నాలజీలో పెట్టుబడుల కోసం మొత్తం 147 మిలియన్లు. బాటా కూడా మధ్యంతర డివిడెండ్గా రూ. ఒక్కో షేరుకు 10, మొత్తం రూ. 1285.28 మిలియన్లు. 1916 (కోకో మరియు ఫ్రాంచైజ్) స్టోర్ల నెట్వర్క్తో కొనసాగుతున్న విస్తరణ. ఇ-కామర్స్ పనితీరు ప్రోత్సాహకరంగా ఉంది. గత త్రైమాసికంలో



బాటా డిజిటల్ విక్రయాల్లో గణనీయమైన వృద్ధిని సాధించింది. పవర్ నేతృత్వంలోని స్నీకర్ వర్గంతో పోర్ట్ఫోలియో క్యాజువలైజేషన్ వ్యూహం బాగా పని చేస్తూనే ఉంది. స్నీకర్ స్టూడియోస్ మరియు ఫ్లోట్జ్ కియోస్క్ విస్తరించబడ్డాయి. ఈ త్రైమాసికంలో 37 స్టోర్లు స్టైల్ %ద% టెక్నాలజీ ప్రతిపాదనలతో పోర్ట్ఫోలియో న్యూనెస్ వైపు గణనీయమైన జోష్తో పునరుద్ధరించబడ్డాయి. షూలను ప్రయత్నించడం కోసం పరిశ్రమలో మొదటి ప్రోమోను ప్రారంభించింది - ఫుట్వేర్లను గీయడానికి "ట్రై అండ్ ఫ్లై" ప్రచారం.

తొలి త్రైమాసిక ఫలితాల 25 పనితీరుపై బాటా ఇండియా లిమిటెడ్ ఎండి - సిఈఓ గుంజన్ షా మాట్లాడుతూ "బాటా ఇండియా గత త్రైమాసికంలో ఎన్నికలు మరియు విపరీతమైన వేడి తరంగాల కారణంగా స్లాగింగ్ వినియోగ వాతావరణంలో బాగా నావిగేట్ చేసింది. మార్కెటింగ్ మరియు టెక్నాలజీ ప్లాట్ఫారమ్లలో పెట్టుబడులను కొనసాగిస్తూనే మేము మా ప్రీమియమైజేషన్ వ్యూహంతో మా స్థూల మార్జిన్ను కొనసాగించాము. మేము త్రైమాసికంలో 33 ఫ్రాంచైజ్ స్టోర్లను జోడించాము, ప్రధానంగా టైర్ 3 - 5 పట్టణాలలో బ్రాండెడ్ ఉత్పత్తులకు డిమాండ్ను తీర్చడానికి మరియు మూలధనంపై మెరుగైన రాబడిని సాధించడానికి. బాటా తన 2వ పవర్ ఈబీఓను కూడా ఢిల్లీలో ప్రారంభించింది. ఖర్చులపై జాగ్రత్తగా నియంత్రణ మరియు సామర్థ్యం మరియు ఉత్పాదకతపై దృష్టి సారించడంతో పాటు, పండుగల సీజన్లో వినియోగ పెరుగుదలను ఊహించి, తాజా సరుకుల బలమైన ఇన్వెంటరీ లభ్యతను కలిగి ఉండగా, మేము మా ఇన్వెంటరీని నిర్వహించడం కొనసాగించామన్నారు.

## మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం- 2024

తిరుపతి %-% ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) మరియు నేషనల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ లాబొరేటరీ సహకారంతో జాతీయ అంతరిక్ష దినోత్సవం ( "నేషనల్ స్పేస్ డే) - 2024"ని మోహన్ బాబు యూనివర్సిటీ (ఎంబియు) నిర్వహించింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం భారతదేశంలో విద్య మరియు అంతరిక్ష అన్వేషణ భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఇది ఇస్రో మరియు ఎన్ఏఆర్ఎల్ భాగస్వామ్యంతో హై-ఆల్టిట్యూడ్ బెలూన్ శాటిలైట్ని విజయవంతంగా ప్రయోగించడంతో సహా ఇటీవల ఎంబియు యొక్క విద్యార్థుల విజయాలను కూడా వెల్లడించింది.
చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతంలో చంద్రయాన్-3 మిషన్ , విజయవంతంగా సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన ఆగస్టు 23ను "జాతీయ అంతరిక్ష దినోత్సవం" గా నిర్వహిస్తున్నారు. చంద్రుని పై శివశక్తి పాయింట్ కు చేరిన రోజును "జాతీయ అంతరిక్ష దినోత్సవం" గా చేయాల్సిందిగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచించారు. చంద్రయాన్-3 మిషన్ విజయవంతం అయి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమం అంతరిక్ష పరిశోధనలో భారతదేశం యొక్క మార్గదర్శక స్ఫూర్తిని ప్రదర్శించింది మరియు ఎంబియు క్యాంపస్ను శాస్త్రీయ ఆవిష్కరణ మరియు పరిశోధనల యొక్క శక్తివంతమైన కేంద్రంగా మార్చింది. దాదాపు 30 కళాశాలలు %ద% 25 పాఠశాలల నుండి 1,000 మందికి పైగా విద్యార్థులు, అంతరిక్ష కమ్యూనిటీ మరియు విద్యాసంస్థల నుండి ప్రముఖ వ్యక్తులు ఈ ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే, ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్. సోమనాథ్ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం, అతని దూరదృష్టితో కూడిన పరిజ్ఞానం భారతదేశ అంతరిక్ష విజయాలు మరియు భవిష్యత్తు ఆకాంక్షలను నొక్కిచెప్పాయి. షార్ డైరెక్టర్ ఎ. రాజరాజన్ సహా ప్రముఖులు ఎన్ఏఆర్ఎల్ డైరెక్టర్, డాక్టర్ ఎ.కె. పాత్రబీ మరియుపిఆర్ఎల్ డైరెక్టర్, డాక్టర్ అనిల్ భరద్వాజ్ ఈ సందర్భం యొక్క ప్రాముఖ్యతను పెంచారు.



ఈ కార్యక్రమంలో భాగంగా "స్పేస్ ఆన్ వీల్స్" ఎగ్జిబిషన్ నిర్వహించారు. అత్యాధునిక అంతరిక్ష సాంకేతిక అనుభవాలు, చంద్ర ఉపరితలం యొక్క వర్చువల్ రియాలిటీ సిమ్యులేషన్లు మరియు ఇంటర్ ప్లానెటరీ మిషన్లపై ఆలోచింపజేసే ఉపన్యాసాలు సైతం ఇవ్వబడ్డాయి. అంతరిక్ష పరిశోధన యొక్క సామాజిక ప్రభావాలను వర్క్షాప్లు అన్వేషించగా, %ూఫంబతీవ, ూాఎతీశీశీ% మరియు ఎల్ఈఓఎస్ వంటి ఉత్సాహపూరిత స్టార్టప్లు తమ అద్భుతమైన సహకారాన్ని అందించాయి. తరువాతి తరం అంతరిక్ష ఔత్సాహికులు మరియు నాయకులకు స్ఫూర్తినిచ్చేలా మరియు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన ఉపన్యాసాలు, క్విజ్లు మరియు ప్రదర్శనల ద్వారా వేడుక మరింత ఉత్సాహంగా మారింది. మోహన్ బాబు యూనివర్శిటీ ఛాన్సలర్ పద్మశ్రీ డా. ఎం. మోహన్ బాబు మాట్లాడుతూ, " జాతీయ అంతరిక్ష దినోత్సవం - 2024 కోసం ఇస్రో మరియు ఎన్ఏఆర్ఎల్తో మా భాగస్వామ్యం అకడమిక్ ఎక్సలెన్స్ను పెంపొందించడంలో మోహన్ బాబు విశ్వవిద్యాలయం యొక్క తిరుగులేని నిబద్ధతకు ఇది ఉదాహరణ. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం అంతరిక్షంలో భారతదేశం యొక్క అద్భుతమైన విజయాలను వేడుక జరుపుకోవడమే కాకుండా, మా విద్యార్థులను పెద్దగా కలలు కనేలా మరియు సాధ్యమయ్యే వాటి సరిహద్దులను ముందుకు తీసుకురావడానికి ప్రేరేపించింది. భారతదేశం యొక్క తరువాతి తరాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు మేము గర్విస్తున్నాము మరియు మా విద్యార్థులు అసమానమైన అవకాశాలను అందుకుంటూ ఆకాశానికి చేరుకోవడానికి మేము మద్దతు అందించడం కొనసాగిస్తాము.." అని అన్నారు.
మోహన్ బాబు యూనివర్సిటీ ప్రో-ఛాన్సలర్ విష్ణు మంచు మాట్లాడుతూ, "మోహన్ బాబు యూనివర్సిటీ క్యాంపస్ వద్ద ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంను నిర్వహించడం మాకు చాలా గర్వంగా ఉంది. ఈ విజయం, మా విద్యార్థులకు ప్రపంచ స్థాయి అవకాశాలను అందించడానికి మరియు వారిని ఆకాశాన్ని చేరుకునేలా చేయడంలో ప్రోత్సహించటానికి చూపుతున్న మా అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. భారతదేశ అంతరిక్ష కార్యక్రమం యొక్క భవిష్యత్తును రూపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా ముఖ్యమైనవి మరియు ఈ పరివర్తన ప్రయాణంలో భాగం కావటాన్ని ఒక గౌరవంగా భావిస్తున్నాము" అని అన్నారు.

## ఫోన్ పే ప్రీ-అప్రూవ్డ్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్

ఫోన్పే తన ప్లాట్ఫారమ్లో 'ప్రీ-అప్రూవ్డ్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్' ఫీచర్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. పాలసీ కొనుగోలు సమయంలో ఆదాయ రుజువు అవసరాన్ని మినహాయించడం ద్వారా లక్షలాది మంది భారతీయులకు బీమా కవరేజీని మరింత అందుబాటులోకి తీసుకురావడమే ఈ ఫీచర్ లక్ష్యం. ఈ ప్రారంభంతో, విస్తృతమైన ఆదాయ ధృవీకరణ అవసరం లేకుండా, జీవిత బీమా కవరేజీకి శీఘ్ర మరియు అనుకూలమైన యాక్సెస్తో కూడిన అదనపు ప్రయోజనంతో బీమా ఉత్పత్తులను కలుపుకుని, ఫోన్పే భారతదేశంలో ఆర్థిక చేరిక యొక్క కొత్త శకానికి నాంది పలికింది. కంపెనీ తన ప్లాట్ఫారమ్లో ఈ ఫీచర్ను ప్రారంభించడానికి ప్రముఖ బీమా సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఆదాయ రుజువు లేకపోవడంతో గతంలో టర్మ్ ఇన్సూరెన్స్ను పొందలేకపోయిన 30 మిలియన్లకు పైగా వ్యక్తులకు, ప్రత్యేకంగా 30 మిలియన్లకు పైగా వ్యక్తులకు ఇప్పుడు మరింత మంది వినియోగదారులకు సేవలందించేందుకు ఈ భాగస్వామ్యం బీమా ప్రొవైడర్లకు మద్దతునిస్తుంది. వ్యాపారులు, స్వయం ఉపాధి పొందిన వ్యక్తులు, గిగ్ కార్మికులు మరియు జీతం లేదా ఆదాయానికి సంబంధించిన అధికారిక రుజువు లేని అనేక మంది వినియోగదారు సమూహా లతో సహా మిలియన్ల మంది వినియోగదారులు ఇప్పుడు ఫోన్పే ప్లాట్ఫారమ్లో టర్మ్ ఇన్సూరెన్స్ ఉత్పత్తులను సజావుగా పొందవచ్చు. నిజానికి, కంపెనీ ఈ ఆఫర్ను విపరీతంగా పెంచడంపై దృష్టి సారించింది మరియు ఈ సంవత్సరం చివరి నాటికి 50 మిలియన్ల మంది వినియోగదారులకు అందుబాటులో ఉండేలా దాని పరిధిని విస్తరించింది. లాంచ్ గురించి ఫోన్పే ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్ సిఈఓ విశాల్ గుప్తా మాట్లాడుతూ "మా ప్లాట్ఫారమ్లో 'ముందస్తుగా ఆమోదించబడిన సమ్ అష్యూర్డ్ ' ఫీచర్ను ప్రారంభించడాన్ని మేము సంతోషిస్తున్నాము.

## మెర్సిడెస్ నుంచి ఏఎంజిజిఎల్సి 43 4 మెటిక్ కూప్



మెర్సిడెస్- ఏ ఎం జి జి ఎల్ సి 43 4 మెటిక్ కూప్ మొదటి సారి చేతితో ప్రత్యేకంగా తయారు చేసిన ' ఒక్క మనిషి ఒక్క ఇంజన్' ని భారత దేశంలో థ్రిల్లింగ్, గ్రాండ్ పిక్సెల్ స్థాయి పనితీరు ని ఏ ఎం జి కి అందించడానికి ఎస్ యు వి కూప్ యొక్క ఆకర్షణీయమిన ఫీచర్స్ తో అందుబాటులో ఉంటుంది. సి ఎల్ ఈ 300 కేబ్రియోలెట్ ఏ ఎం జి లైన్ మెర్సిడెస్ బెంజ్ యొక్క అద్భుతమైన పోర్ట్ఫోలియో కి కేబ్రియోలెట్ లను అందిస్తుంది. ఇది ఎక్కడ చూడని నిర్వహణ అనుభవాన్ని వినియోగదారులకి అందిస్తుంది." జి ఎల్ సి 43 4 మెటిక్ కూప్ మరియు సి ఎల్ ఈ 300 కేబ్రియోలెట్ ఏ ఎం జి లైన్ తో మేము రెండు అత్యంత ఆకర్షణీయమైన టాప్ ఎండ్ వాహనాలను ఇండియన్ వినియోగదారులు కోరుకునే పనితీరు మరియు జీవన విధానానికి సరిపోయే వాహనాలను అందిస్తుంది. మా టాప్ ఎండ్ వాహనాలు( టి ఈ వి) బలమైన వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాయి మరియు కావాల్సిన టి ఈ వి విభాగాన్ని భవిష్యత్తు లో మరింత మెరుగుపరుస్తాయి. మొట్టమొదటి సారిగా మేము ఏ ఎం జి జి ఎల్ సి 43 ఎస్ యు వి కూప్ తో మెరుగైన " ఒక్క మనిషి ఒక్క ఇంజన్' అనే నినాదంతో భారత దేశంలో ఎక్కడ చూడని మోటార్ స్పోర్ట్స్ ని వినియవగదరులకి అందిస్తుంది. ఏ ఎం జి జి ఎల్ సె 43 ఎస్ యు వి భారత దేశ ఏ ఎం జి లో గొప్ప విజయాన్ని పొందింది. ఈ కొత్త మోడల్ దాని గొప్పతనాన్ని మరింత మెరుగుపరుస్తుంది. సి ఎల్ ఈ 300 ఇంకొక పక్క కేబ్రియోలెట్ యొక్క ఎలాంటి వాంతరాలు లేని స్పోర్టీ డైనమిక్స్ తో మెర్సిడెస్ బెంజ్ యొక్క వియాలసవంతమైన సంప్రదాయాన్ని వారి కళలను చేరుకునే కార్ల తయారీ తో తయారు చేయబడినది." అని అన్నారు. "కావలసిన ఉత్పత్తులను అందించడంతో పాటు, ఆధునిక లగ్జరీ డీలర్ షిప్ ల రూపంలో ప్రపంచ స్థాయి రిటైల్ మౌలిక సదుపాయాలను అందించడంపై మేము దృష్టి సారించాము. 2024లో దేశవ్యాప్తంగా 11 డీలర్ షిప్ లను ప్రారంభించి అప్ గ్రేడ్ చేశాం. ఆధునిక లగ్జరీ అంశాలు, లేటెస్ట్ డిజిటల్ ప్రాసెస్ లు మరియు బొటిక్ కన్సల్టెన్సీలతో కూడిన ఈ లగ్జరీ గమ్యస్థానాలు వినియోగదారుల లగ్జరీ అనుభవాన్ని పెంచుతాయి మరియు ఇమ్మర్సివ్, ఫిజికల్ బ్రాండ్ అనుభవం యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటిస్తాయి. మెర్సిడెస్ బెంజ్ కు పోటీగా ఇబ్బంది లేని లగ్జరీ అనుభవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి 'మొబిలిటీ డిలైట్' వంటి వినూత్న కస్టమర్ సేవా కార్యక్రమాలను ప్రారంభించడం మాకు సంతోషంగా ఉంది.." అని మెర్సిడెస్ బేజ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సి ఈ ఓ సంతోష్ అయ్యర్ అన్నారు

## వండర్లాలో 1 టిక్కెట్కు మరొకటి ఉచితం

హైదరాబాద్, 8 ఆగస్ట్ 2024 - వండర్లా హాలిడేస్, భారతదేశపు అతిపెద్ద వినోద ఉద్యానవనం గొలుసు, బెంగళూరు, హైదరాబాద్, భువనేశ్వర్ మరియు కొచ్చిలోని అన్ని పార్కులలో ఆగస్ట్ 6 నుండి ప్రారంభమయ్యే రాబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం ప్రత్యేక ఫ్రీడమ్ ఆఫర్ను ఆవిష్కరించడానికి ఉత్సాహంగా ఉంది.

ఆగస్ట్ 6 నుండి, అతిథులు ఆన్లైన్లో బుక్ చేసినప్పుడు ప్రత్యేకమైన "2 కొనుగోలు 1 పొందండి" టిక్కెట్ డీల్ని ఆస్వాదించవచ్చు. ఈ పరిమిత-కాల ఆఫర్ 15 నుండి 19 ఆగస్టు 2024 మధ్య సందర్శనల కోసం అందుబాటులో ఉంది, దీని ద్వారా కుటుంబాలు మరియు స్నేహితులు కలిసి మరపురాని జ్ఞాపకాలను సృష్టించుకోవచ్చు. ఫ్రీడమ్ ఆఫర్ (ఆఫ్లైన్): ఆగస్ట్ 6 నుండి, అతిథులు 11 ఉదయం లోపు పార్క్ టిక్కెట్ కౌంటర్లలో ఆఫ్లైన్లో బుక్ చేసుకున్నప్పుడు ప్రత్యేకమైన "3 కొనుగోలు చేయండి, 1 ఉచితంగా పొందండి" టిక్కెట్ డీల్ని ఆస్వాదించవచ్చు. ఈ పరిమిత-కాల ఆఫర్ 6వ తేదీ నుండి 31 ఆగస్టు 2024 మధ్య బెంగళూరు మరియు హైదరాబాద్ పార్కులలో మాత్రమే సందర్శనలకు అందుబాటులో ఉంటుంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల స్ఫూర్తితో, ఈ ముఖ్యమైన సందర్భాన్ని పురస్కరించుకుని వండర్లా వరుస ప్రత్యేక ఆఫర్లను ప్రకటించడం ఆనందంగా ఉంది. వినోదం, ఆహారం మరియు మరపురాని అనుభవాలతో దేశం యొక్క స్వేచ్ఛను జరుపుకోవడానికి వండర్లాలో మాతో చేరండి. వేడుకల గురించి వండర్లా హాలిడేస్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె. చిట్టిలపిల్లి మాట్లాడుతూ: "స్వాతంత్ర్య దినోత్సవం అనేది మన దేశ స్వేచ్ఛ మరియు మనల్ని ఏకం చేసే సామూహిక స్ఫూర్తిని జరుపుకునే సమయం. మా ఫ్రీడమ్ మాస ఆఫర్లు కుటుంబాలు మరియు స్నేహితులను తీసుకురావడానికి ఒక మార్గం. ఐక్యత మరియు ఆనందాన్ని పెంపొందించడం అనేది కేవలం ఒక వినోద ఉద్యానవనం మాత్రమే కాదు,

## వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండండిలా

వర్షాకాలం తీవ్రమైన వేసవి వేడి నుండి చక్కని ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది లాంగ్ రైడ్లు, వేడి వేడి చాయ్ మరియు పకోడీల సీజన్. సంవత్సరంలో ఈ సీజన్ ఆనందాన్ని, అనేక ప్రయోజనాలను తీసుకు వచ్చిన్నప్పటికీ, వరదలతో నిండిన వీధులు, ట్రాఫిక్ జామ్లు మరియు కాలానుగుణ ఆరోగ్య సమస్యలు వంటి అనేక సవాళ్లు కూడా వెంట వస్తాయి. జలుబు మరియు ఫ్లూ గ్యాస్ట్రోఇంటెస్టినల్ మరియు వెక్టార్ ద్వారా సంక్రమించే వ్యాధులు సాధారణంగా వర్షాకాలంలో పెరుగుతాయి. 1,2,3 ఈ కాలంలో మీ ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం చాలా ముఖ్యం. డాక్టర్ ఎం సురేంద్రనాథ్, పీడియాట్రిషియన్, హెచ్ఓడీ పీడియాట్రిక్స్, విజయ్ మేరీ హాస్పిటల్, హైదరాబాద్ ఇలా అన్నారు, "వర్షాకాలంలో మనం సాధారణంగా, జ్వరం, గొంతు నొప్పి, పొత్తికడుపు తిమ్మిర్లు లేదా ఇతర ఫిర్యాదులు వంటి వివిధ లక్షణాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారిలో 50% పెరుగుదలను చూస్తాము. ఈ సమయంలో సాధారణమైన ఈ పరిస్థితులను అర్థం చేసుకోవడం, నివారణ చర్యలు తీసుకోవడం మరియు వ్యాధులను ముందుగానే గుర్తించడం ముఖ్యం.

## కియా 1 మిలియన్ డొమెస్టిక్ సేల్స్

న్యూఢిల్లీ : దేశంలో ఐదవ సంవత్సరాన్ని జరుపుకుంటున్న కియా ఇండియా, దేశీయ విపణిలో 1 మిలియన్ యూనిట్ల విక్రయ మైలురాయిని సాధించినట్టు ప్రకటించింది. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రీమియం కార్ల తయారీ సంస్థ భారత్ కార్యకలాపాలు ప్రారంభించిన 59 నెలల్లోనే ఈ మైలురాయిని సాధించింది. ఫ్లాగ్షిప్, కియా సెల్టోస్, కంపెనీకి గణనీయమైన విజయవంతమైన డ్రైవర్గా ఉంది, దాని మొత్తం దేశీయ అమ్మకాలలో 48% పైగా ఉంది. సెల్టోస్ను అనుసరించి, కియా ఇండియా యొక్క మొత్తం దేశీయ పంపకాలలో సోనెట్ మరియు కారెన్స్ వరుసగా 34% మరియు 16% సహకారం అందించాయి. ఈ మైలురాయిపై వ్యాఖ్యానిస్తూ, తకియా ఇండియా చీఫ్ సేల్స్ ఆఫీసర్ జోన్స్, "రికార్డ్ సమయంలో ప్రారంభించినప్పటి నుండి మేము నిరంతరం మైలురాళ్లను సాధిస్తున్నాము. మీరు ఈ దేశంలోని అడుగడుగునా వైవిధ్యాన్ని ఎదుర్కొన్నప్పుడు ఈ మైలురాళ్ళు మరింత ముఖ్యమైనవిగా మారతాయి మరియు ఒక దశాబ్దానికి పైగా అనుభవం ఉన్న లెగసీ ప్లేయర్ల నుండి వచ్చిన పోటీ భారతీయ మార్కెట్పై మా నిరంతర దృష్టికి మరియు మాపై విశ్వాసం చూపిన మా కస్టమర్లందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు బ్రాండ్ మరియు మమ్మల్ని దేశంలో అత్యంత ఇష్టపడే కార్ల తయారీదారులలో ఒకరిగా చేసింది." అని అన్నారు. "కియా ఆవిష్కరణకు పర్యాయపదంగా ఉంది. మా తాజా సాంకేతికత, డిజైన్ మరియు కారులో ఫీచర్లతో, మేము భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా స్థిరపడిన పద్ధతులను నిరంతరం సవాలు చేస్తాము. మేము ఈ సంవత్సరం భారతదేశంలో మా గ్లోబల్ ఫ్లాగ్షిప్లను త్వరలో ప్రారంభిస్తాము. , స్వదేశీ-పెరిగిన కొత్త మోడల్, ఇది ఆటోమోటివ్ కంపెనీలకు భారతదేశం అభివృద్ధి చెందుతున్న మైదానమని రుజువు చేస్తుంది మరియు మా వినూత్నమైన



మరియు ఆకాంక్షించే ఉత్పత్తులు మరియు సేవలతో, మేము ఖచ్చితంగా వృద్ధికి ప్రధాన ఉత్ప్రేరకాలు అవుతాము. భారతీయ ఆటోమోటివ్ పరిశ్రమ." కంపెనీ 2019లో 45,226 యూనిట్ల వార్షిక విక్రయాల పరిమాణంతో ప్రారంభమైంది, ఇది 2020లో 140,505 యూనిట్లకు, 2021లో 181,583 యూనిట్లకు మరియు 2022లో 254,556 యూనిట్లకు పెరిగింది. గత ఏడాది 025 యూనిట్ల విక్రయాలతో %ఖఋ% తన ఉనికిని పదిలం చేసుకుంది. ఇప్పటి వరకు, కియా దేశీయ మార్కెట్లో 2024 మొదటి 7 నెలల్లో దాదాపు 1.5 లక్షల యూనిట్లను విక్రయించింది, ఇది రాబోయే పండుగ సీజన్కు ఆరోగ్యకరమైన పురోగతిని సూచిస్తుంది. బ్రాండ్ 256 నగరాల్లో 588 టచ్పాయింట్ల విస్తృత నెట్వర్క్తో దేశంలో తన పాదముద్రను విస్తరించింది.
కియా కార్పొరేషన్కు భారతదేశం కూడా ముఖ్యమైన ఎగుమతి స్థావరం, కియా ఇండియా 2.6 లక్షల యూనిట్లను 100కి పైగా ఎగుమతి మార్కెట్లకు పంపింది. కియా ఇండియా యొక్క సంచిత అమ్మకాలు (విదేశీ పంపకాలతో సహా) దాదాపు 1.3 మిలియన్ యూనిట్లుగా ఉన్నాయి.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**
Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427


దిగువ శాఖలనుండి 30.09.2023 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.12.2023 and MSGB, SME Suvarna & EMI due up to 30.06.2024 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 19.08.2024 న ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**ALLUR:** 417800074, 417800080, 417800088, 417800089, 417800093, 417800105, 417800112, 417800118, 417800119, 417800135, 417800142, 417800152, 417800158, 417800176, 417800186, 417800196, 417800201, 417800215, F217. **ATMAKUR:** 192500250, 192500251, 192500288, 192500289, 192500302, 192500303, 192500312, 192500318, 192500340, 192500346, 192500382, 192500387, 192500396, 192500418, 192500420, 192500434, 192500437, 192500441, 192500446, 192500468, 192500472, 192500476, 192500479, 192500480, 192500503, 192500536, 192500548, 192500552, 192500553, 192500560, 192500563, 192500567, 192500568, 192500576, 192500604, 192500606, 192500615, 192500619, 192500624, 192500639, 192500642, 192500643, 192500650, 192500657, 192500660, 192500667, 192500682, 192500692, 192500708, 192500710, 192500714, 192500715, 192500718, 192500721, 192500728, 192500730, 192500743. **BUCHIREDDYPALEM:** 170200111, 170200119, 170200134, 170200135, 170200136, 170200157, 170200160, 170200178, 170200180, 170200196, 170200198, 170200204, 170200207, 170200226, 170200235, 170200243, 170200245, 170200267, 170200273, 170200275, 170200285, 170200292, F13815, F7875, F7917, F7973, F7977, F9425. **GUDUR:** 075800020, 075800149, 075800153, 075800168, 075800171, 075800178, 075800187, 075800195, 075800206, 075800213, 075800222, 075800244, 075800256, 075800266, 075800284, 075800290, 075800315, 075800317, 075800320, 075800323, 075800344, 075800350, 075800356, 075800357. **KAVALI-GNT ROAD:** 292400102, 292400134, 292400141, 292400149, 292400150, 292400156, 292400161, 292400169, 292400182, 292400183, 292400185, 292400188, 292400191, 292400192, 292400202, 292400214, 292400233, 292400262, 292400268, 292400306, 292400318, 292400319, 292400341, 292400344, 292400356, 292400358, 292400364, 292400388, 292400399, 292400401, 292400414, 292400419. **KOTA-NELLORE:** 332300204, 332300219, 332300227, 332300231, 332300238, 332300243, 332300244, 332300254, 332300261, 332300266, 332300274, 332300290, 332300298, 332300301, 332300313, 332300317, 332300325, 332300326, 332300333, 332300334, 332300340, 332300346, 332300354, 332300355, 332300359, 332300365, 332300366, 332300372, 332300376, 332300377, 332300379, 332300381, 332300389, 332300413, 332300414, 332300416, 332300418, 332300426, 332300427, 332300435, 332300438, 332300441, 332300446, 332300452, 332300458, 332300459, 332300461, 332300462, 332300463, 332300473, 332300485, 332300488, 332300492, 332300495, 332300500, 332300502, 332300518, 332300524, 332300529, 332300530, 332300540, 332300543, 332300550, 332300557, 332300565, 332300568, 332300569, 332300572, 332300576, 332300582, 332300589, 332300592, 332300595, 332300601. **KOVUR-NELLORE:** 414100042, 414100061, 414100062, 414100117, 414100118, 414100125, 414100126, 414100145, 414100152, 414100154, 414100176, 414100184, 414100185, 414100186, 414100192, 414100195, 414100200, 414100201, 414100203, 414100205, 414100218, 414100221, 414100224, 414100227, 414100228, 414100229, 414100232, 414100245, 414100254, 414100255, 414100262, 414100264, 414100266. **MUTHUKUR - NELLORE:** 331600086, 331600122, 331600123, 331600127, 331600128, 331600131, 331600150, 331600158, 331600168, 331600169, 331600171, 331600172, 331600173, 331600176, 331600180, 331600213, 331600214, 331600223, 331600270, 331600273, 331600286, 331600289, F8499. **NAIDUPETA:** 177200168, 177200172, 177200181, 177200241, 177200254, 177200257, 177200266, 177200270, 177200272, 177200305, 177200310, 177200320, 177200321, 177200326, 177200327, 177200334, 177200339, 177200345, 177200354, 177200355, 177200356, 177200371. **NELLORE-GNT ROAD:** 166400129, 166400134, 166400138, 166400144, 166400171, 166400181, 166400187, 166400191, 166400192, 166400203, 166400219, 166400220, 166400237, 166400247, 166400249, 166400256, 166400259, 166400263, 166400270, 166400272, 166400282, 166400295, 166400305, 166400321, 166400324, 166400327, 166400329, 166400336, 166400343, 166400345, 166400347, 166400348, 166400350, 166400354, 166400355, 166400373, 166400376, 166400378, F12771, F12772, F13417, F9547, F9706, F9847. **NELLORE-NETAJI NAGAR:** 372900023, 372900063, 372900161, 372900179, 372900182, 372900196, 372900213, 372900257, 372900259, 372900266, 372900273, 372900280, 372900283, 372900286, 372900310, 372900323, 372900330, 372900334, 372900335, 372900336, 372900340, 372900344, 372900365, 372900373, 372900379, 372900399, 372900405, 372900408, 372900416, 372900429, 372900430, 372900445, 372900486, 372900490, 372900498, F11020, F5634, F7666, F7677, F8388, F8793. **NELLORE-PODALAKUR:** 373100171, 373100177, 373100191, 373100195, 373100197, 373100205, 373100207, 373100209, 373100221, 373100224, 373100225, 373100227, 373100243, 373100247, 373100286, 373100296, 373100325, 373100329, 373100333, 373100346, 373100359, 373100377, 373100394, 373100406, 373100422, 373100428, 373100437, 373100484. **NELLORE-STONEHOUSEPET:** 373000176, 373000181, 373000206, 373000210, 373000215, 373000223, 373000230, 373000248, 373000256, 373000260, 373000269, 373000281, 373000317, 373000324, 373000340, 373000371, 373000388, 373000403, 373000404, 373000413, 373000415, 373000421, 373000422, 373000424, 373000430, 373000448, 373000457, 373000458, 373000459, 373000462, 373000466, 373000475, 373000476, 373000481, 373000485, 373000496, 373000498, F10289, F10933, F10936, F10981, F10993, F11063, F11201, F11352, F11422, F9745, F9940. **NELLORE:** 043700107, 043700110, 043700146, 043700160, 043700162, 043700182, 043700188, 043700193, 043700194, 043700198, 043700200, 043700201, 043700205, 043700206, 043700208, 043700210, 043700211, 043700213, 043700220, 043700222, 043700224, 043700230, 043700233, 043700238, 043700239, 043700246, 043700248, 043700262, 043700272, 043700278, 043700282, 043700285, 043700286, 043700290, 043700296, 043700297, 043700300, 043700301, 043700308, 043700312, 043700313, 043700315, 043700316, 043700324, 043700328, 043700333, 043700334, 043700336, 043700345, 043700346, 043700353, 043700354, 043700357, 043700359, 043700389, 043700395, 043700396, 043700406, 043700421, 043700426, 043700432, 043700437, 043700441, 043700451, 043700459, 043700462, 043700464, 043700468, F34305, F34398, F41874, F41910, F41981, F42007. **SULLURUPET-NELLORE:** 383200133, 383200160, 383200167, 383200181, 383200189, 383200200, 383200219, 383200222, 383200228, 383200231, 383200233, 383200235, 383200244, 383200251, 383200276, 383200281, 383200294, 383200304, 383200310, 383200313, 383200326, 383200327, 383200328, 383200331, 383200332, 383200338, 383200347, 383200353, 383200354, 383200357, 383200361, 383200380, 383200385, 383200386, 383200391, 383200417, F13503. **UDAYAGIRI-NELLORE:** 374800169, 374800180, 374800194, 374800202, 374800205, 374800207, 374800209, 374800214, 374800227, 374800247, 374800250, 374800287, 374800302, 374800307, 374800316, 374800341, 374800367, 374800384, 374800406, 374800407, 374800424, 374800457, 374800465, 374800476, 374800482, 374800503, 374800509, 374800511, 374800538, F3012. **VENKATAGIRI-NELLORE:** 310800071, 310800109, 310800117, 310800151, 310800156, 310800163, 310800172, 310800175, 310800180, 310800195, 310800199, 310800230, 310800231, 310800238, 310800249, 310800266, 310800272, 310800273, 310800283, F6142.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 29.08.2024 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., First Floor, CCS Complex, 15-184, RR Street, Above Life Style Furniture, Nellore, Andhra Pradesh - 524002. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.
ముథూట్ ఫిన్కార్ప్ లిమిటెడ్

# వయనాడ్‌లో పర్యటించనున్న మోడీ

- ఈనెల 10న కేరళకు వెళ్లనున్న ప్రధాని
- హెలికాప్టర్ ద్వారా ఏరియల్ వ్యూ చేసే అవకాశం
- పార్లమెంటు సమావేశాల వల్ల కేరళ వెళ్లలేకపోయిన మోడీ
- కేంద్రం ఆదుకుంటుందని సీఎం విజయన్‌కు ప్రధాని భరోసా



ఢిల్లీ: కేరళలో వర్ష విధ్వంస ప్రాంతాల్లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించనున్నారు. ఈనెల 10వ తేదీన పర్యటించనున్నట్లు సమాచారం. గత నెలలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలు.. వరదలతో కొండచరియలు విరిగి పడిన విషయం తెలిసిందే. శిథిలాల కింద చిక్కుకొని దాదాపు 440 మందికిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికీ ఆ ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ఘటనలో వందమందికిపైగా ప్రజల ఆచూకీ లభించడంలేదు. పరిస్థితిపై స్పందించిన కేంద్రం బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ప్రధాని మోడీ అభయం ఇచ్చారు. ఎప్పటికప్పుడు పూర్తి వివరాలు తెలియ జేయాలని ప్రధాని మోడీ సీఎం పినరయి విజయన్ కు ఫోన్ ద్వారా తెలియజేశారు. ఘటన తర్వాత పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండడంతో ఇన్ని రోజులు సభలో ఉన్న ప్రధాని మోడీ.. ఈ నెల 10న వయనాడ్ లో వరదలు, ల్యాండ్ స్లైడ్ అయిన ప్రాంతాల్లో పర్యటించేందుకు బయల్దేరి వెళ్లనున్నారు. వయనాడ్ వరద బాధిత ప్రాంతంలో హెలికాప్టర్ ద్వారా ఏరియల్ వ్యూ నిర్వహించనున్నట్లు సమాచారం.

# స్పీకర్ హక్కులను కాలరాస్తున్నారు

- అఖిలేశ్ వ్యాఖ్యలపై అమిత్ షా సీరియస్
- ఇది సభాపతిని అవమానించడమే
- స్పీకర్ హక్కులకు ప్రతిపక్షాలు పరిరక్షకులు కాదు
- లోక్‌సభలో నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి అమిత్ షా

ఢిల్లీ: పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే లోక్సభలో కేంద్రమంత్రి అమిత్ షా, సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మధ్య మాటల యుద్ధం నడిచింది. స్పీకర్ హక్కులకు భంగం కలిగిస్తున్నారంటూ అఖిలేశ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీశాయి.

"లోక్సభ స్పీకర్ ఓం బిర్లా హక్కులతో పాటు ప్రతిపక్ష ఎంపీల హక్కులను కాలరాస్తున్నారు. మీ (స్పీకర్) హక్కులను లాక్కొంటున్నారు. మీ తరఫున మేము పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాం" అని అఖిలేశ్ యాదవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై స్పందించిన అమిత్ షా ఆయన వ్యాఖ్యలను ఖండించారు. ఇది సభాపతిని అవమానించడమే అంటూ నిప్పులు చెరిగారు. స్పీకర్ హక్కులకు ప్రతిపక్షాలు పరిరక్షకులు కాదంటూ మండిపడ్డారు.

"సభలో అఖిలేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. ఇది స్పీకర్ పదవిని అవమానించడమే అవుతుంది. ప్రతిపక్ష ఎంపీలు స్పీకర్ హక్కుల పరిరక్షకులు కాదు. మీరు ఇలాంటి వ్యాఖ్యలు చేయకండి" అంటూ షా ధ్వజమెత్తారు. అనంతరం ఇదే అంశంపై స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. స్పీకర్ను ఉద్దేశించి ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదంటూ అఖిలేశ్కు సూచించారు. కాగా.. కేంద్ర ప్రభుత్వం లోక్సభలో వక్ఫ్ చట్టం సవరణ బిల్లును ప్రవేశపెట్టింది. అనంతరం దీనిపై సభలో చర్చ ప్రారంభించారు.



# వక్ఫ్ చట్టం సవరణ బిల్లుపై విపక్షాల నిరసన

- 40 సవరణలతో లోక్‌సభ ముందుకొచ్చిన బిల్లు
- విపక్షాల వ్యతిరేకతతో కేంద్రం ఓ అడుగు వెనక్కి
- జేపీసీకి పంపడానికి ఓకే అన్న కేంద్రం
- ముస్లిం సమాజం డిమాండ్ల మేరకే సవరణలు : కేంద్రం

ఢిల్లీ: వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు తెచ్చే దిశగా రూపొందించిన సవరణ బిల్లు గురువారం లోక్సభ ముందుకొచ్చింది. దీనిపై విపక్షాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని పంపుతామని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు.



పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా కిరణ్ రిజిజు గురువారం దీన్ని లోక్సభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై సభలో చర్చ ప్రారంభించారు. ఈ సందర్భంగా విపక్ష నేతలు మాట్లాడుతూ కేంద్రంపై ధ్వజమెత్తారు. ఈ బిల్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, మతపరమైన విభజనకు దారితీస్తుందని కాంగ్రెస్ దీన్ని ఖండించింది. ముస్లింల హక్కుల్ని లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనిని తాము అంగీకరించేదే లేదని విపక్ష నేతలు భగ్గుమన్నారు.

అయితే, విపక్షాల ఆరోపణలను కిరణ్ రిజిజు తోసిపుచ్చారు. "సచార్ కమిటీ నివేదిక మేరకు బిల్లును రూపొందించాం. బిల్లుపై దేశవ్యాప్తంగా సంప్రదింపులు జరిపాం. దీని వల్ల మతపరమైన స్వేచ్ఛకు ఆటంకం ఉండదు. ఇతరుల హక్కులను హరిస్తుందనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఇప్పటివరకు హక్కులు పొందని వారికి దీంతో ప్రయోజనం చేకూరుతుంది. వక్ఫ్ బోర్డులను మాఫియా ఆక్రమించిందని చాలా మంది ఎంపీలు చెప్పారు. కొందరు ఎంపీలు వ్యక్తిగతంగా ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కొన్ని పార్టీలు సిద్ధాంతపరంగా మద్దతు ఇవ్వలేమని చెప్పాయి. వక్ఫ్ బోర్డులో వివిధ మతాల సభ్యులుండాలని మేం చెప్పట్లేదు. పార్లమెంట్ సభ్యుడు మాత్రం బోర్డులో ఉండాలంటున్నాం" అని కేంద్రమంత్రి వివరించారు. అయితే, విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నట్లు రిజిజు వెల్లడించారు.

వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసే విధంగా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈ మేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి.

కొత్త బిల్లు అమలులోకి వస్తే జిల్లా కలెక్టర్లు రూపొందించిన వాస్తవ అంచనా విలువల మేర వక్ఫ్ బోర్డులు తమ ఆస్తులను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. బీజేపీ సర్కారు ఎప్పట్నుంచో ఈ సవరణల గురించి ఆలోచిస్తోందని, ఇది సరైన నిర్ణయం కాదని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఇదివరకే ఈ బిల్లును వ్యతిరేకించింది.

# బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య ఇకలేరు

- అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భట్టాచార్య (80)
- 11ఏళ్లపాటు సీఎంగా పనిచేసిన భట్టాచార్య
- 2011లో అధికారం కోల్పోయిన నాటి నుంచి రాజకీయాలకు దూరం
- జ్యోతిబసు సర్కార్‌లో డిప్యూటీగా పనిచేసిన భట్టాచార్య



కోల్కతా: పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య (80) గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన కోల్కతాలోని తన నివాసంలో కన్నుమూశారు. ఈమేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సలీం వెల్లడించారు. భట్టాచార్య 2000-2011 వరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు భార్య, కుమారుడు సుచేతన్ ఉన్నారు.

సీపీఎంలో నిర్ణయాధికార విభాగం పొలిట్బ్యూరోలో కీలకంగా వ్యవహరించారు. కమ్యూనిస్టు యోధుడు జ్యోతి బసు తర్వాత 2000 సంవత్సరంలో బెంగాల్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. 2011లో జరిగిన ఎన్నికల్లో ఆయన నేతృత్వంలోని ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయింది. 34 ఏళ్ల కమ్యూనిస్టు రూల్కు ప్రస్తుత ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ చెక్ పెట్టింది. దీంతో క్రమంగా భట్టాచార్య ప్రజాజీవితం నుంచి దూరమయ్యారు. కొన్ని సంవత్సరాలుగా ఆయన ఆరోగ్యం సరిగా లేదు. చూపు మందగించింది. ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో కొంతకాలంగా చికిత్స పొందుతున్నారు.

బుద్ధదేవ్ కోల్కతాలోని ప్రెసిడెన్సీ కాలేజ్ పూర్వ విద్యార్థి. ఆయన పూర్తిస్థాయిలో రాజకీయాల్లోకి అడుగుపెట్టేముందు ఉపాధ్యాయుడిగా పనిచేశారు. 1977లో తొలిసారి కాశిపుర్-బెల్గాచియా నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంచలంచెలుగా తన వృత్తి జీవితంలో ఎదిగిన బుద్ధదేవ్.. జ్యోతి బసు ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2001, 2006లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయ తీరాలకు చేర్చారు. ఆయన అత్యంత సాధారణ జీవితాన్ని గడిపారు. బాలీగంజ్లోని చిన్న ఇంట్లోనే నివసించేవారు. సీఎంగానూ అక్కడి నుంచే విధులు నిర్వర్తించారు. ఇప్పుడు అక్కడే తుదిశ్వాస విడిచారు.

# అభివృద్ధి కోసం అక్కడే మకాం..!

- పార్టీ అధిష్టానం వద్ద ఎమ్మెల్యే పట్టుదల
- నెలలో సగం రోజులు రాష్ట్ర రాజధానిలోనే జగిత్యాల ఎమ్మెల్యే

సూర్య జగిత్యాల : బి ఆర్ ఎస్ పార్టీ నుండి రెండోసారి జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్తిగా టికెట్ సాధించి రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొనసాగుతున్నప్పటికీ ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ సంజయ్ కుమార్ ఆరు నెలల తర్వాత జూన్ 23 రోజు బిఆర్ఎస్ పార్టీని వీడి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే రోజు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో జైలు జీవితం గడుపుతున్న నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత వివాహ వార్షికోత్సవం కావడం గమనార్హం. అయితే నియోజకవర్గ అభివృాఎద్ధి కోసమే పార్టీ మారినట్టు ప్రకటించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందుకోసం పార్టీ అధిష్టానాన్ని అంటిపెట్టుకొని ఉంటున్నారు. ఎప్పటికప్పుడు నియోజకవర్గ సమస్యల్ని సీఎం, ఆయా శాఖల మంత్రులతో చర్చించి అందుకు అవసరమైన నిధుల మంజూరుకు కృాఎషి చేస్తున్నారని ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నియోజకవర్గంలో కంటే రాష్ట్ర రాజధానిలోనే ఎక్కువ కాలం ఉంటూ అక్కడి మంత్రులు కాంగ్రెస్ అధిష్టానానికి సన్నిహితంగా మెదులుతూ కాంగ్రెస్ పార్టీలో పట్టు కోసం ప్రయత్నిస్తూనే నియోజకవర్గ అభివృాఎద్ధికి కృాఎషి చేస్తున్నారని ఎమ్మెల్యే వర్గీయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుండి నెలలో సగం రోజులు రాష్ట్ర రాజధానిలోనే ఉంటూ నిధుల మంజారికి కృాఎషి చేస్తున్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తన పదవీ కాలం పూర్తయ్యే వరకు నియోజకవర్గాన్ని విశేషంగా అభివృాఎద్ధి చేసి చూపిస్తారని ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. జూన్ 24 రోజు రెవెన్యూ గృాఎహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తి చేయాలని,టిఆర్ నగర్ లో కుల సంఘాల భవనాలకు స్థలం కేటాయించామని, జర్నలిస్టులకు సైతం ఇండ్ల నిర్మాణం కోసం స్థలం కోరారు. జూన్ 26 రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిశారు. ఇదే రోజు నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మిషన్ భగీరథ పనులకు రూపాయలు 1415 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది జూలై 1 రోజు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసి నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విద్యుత్ శక్తి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. అదే రోజు రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ పరిశ్రమల వాణిజ్య శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబుని కలిశారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నియోజకవర్గ అభివృాఎద్ధి అంశాలపై చర్చించారు. జులై 1 రోజు నూకపల్లి డబుల్ కాలనీ అభివృాఎద్ధి కోసం ట్రాన్స్పోర్ట్, రోడ్స్ అండ్ బిల్డింగ్ శాఖ నుండి రూపాయలు 18.21 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జూలై 10 రోజు రాష్ట్ర నీటిపారుదల శాఖ, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి నియోజకవర్గంలో ఇరిగేషన్ అభివృాఎద్ధికి సహకరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. జూలై 11 రోజు హైదరాబాద్ జల సౌధలో నీటిపారుదల ఈఎన్సి అనిల్ ను ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ నాగేందర్ ను కలిసి నియోజకవర్గంలో రోళ్ళవాగు ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని, జగిత్యాల అర్బన్ మండలం మోతె చెరువు మత్తడి శాశ్వతంగా ఏర్పాటు చేయాలని, ఆయా గ్రామాల్లో చెక్ డ్యాములు త్వరగా పూర్తి చేయాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారు. జులై 29 రోజు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసి లక్ష్మీపూర్ లో సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ కు అవసరమైన 3 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారు. ఆగస్టు 5న తెలంగాణ సీడ్ ప్రాసెస్ కార్పొరేషన్ చైర్మన్ సుంపేట అన్వేష్ రెడ్డిని కలిసి జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ సీడ్ ప్రాసెస్ ప్లాంట్ కు కరీంనగర్లో మూతపడిన పరిశ్రమ నుండి యంత్రాలు లక్ష్మీపూర్ కి మార్చాలని కోరగా వారు ఈనెల 9న పరిశీలనకు వస్తానని తెలిపారు.

# జపాన్‌లో భారీ భూకంపం

- సునామీ హెచ్చరికలు జారీ
- రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 7.1గా నమోదు
- క్యుషు ద్వీపంలోని పలు ప్రాంతాలపై ప్రభావం
- సునామితో పుకుషిమా దెబ్బతిన్న అణుకేంద్రం
- న్యూక్లియర్ రియాక్టర్లు సురక్షితం

టోక్యో: జపాన్ను భారీ భూకంపం వణికించింది. గురువారం దక్షిణ తీర ప్రాంతంలో క్యుషు ద్వీపం సమీపంలో ఇది సంభవించింది. రిక్టర్ స్కేల్పై దాని తీవ్రత 7.1గా నమోదైందని జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించింది. 30 కి.మీ. లోతులో భూకంప కేంద్రం నమోదైందని తెలిపింది. దాంతో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. భూకంపకేంద్రం సమీపంలోని విమానాశ్రయం అద్దాలు దెబ్బతిన్నాయని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

క్యుషు ద్వీపంలోని నిచినాన్, మియాజాకి సమీపంలోని కొన్ని ప్రాంతాలపై భూకంపం ప్రభావం ఎక్కువగా కనిపించింది. 1.6 అడుగుల ఎత్తులో అలలు కనిపించినట్లు జపాన్ వాతావరణ శాఖ వెల్లడించింది. అధికారులు నష్ట తీవ్రతను అంచనా వేస్తున్నట్లు చీఫ్ క్యాబినెట్ సెక్రటరీ వెల్లడించారు. ప్రభావిత ప్రాంత ప్రజలు తీరానికి దూరంగా ఉండాలని సూచించారు. అలాగే క్యుషు, షికోకు ప్రాంతంలోని న్యూక్లియర్ రియాక్టర్లు సురక్షితంగానే ఉన్నాయని న్యూక్లియర్ రెగ్యులేషన్ అథారిటీ వెల్లడించింది. 2011లో సంభవించిన భూకంపం, సునామితో పుకుషిమా అణుకేంద్రం దెబ్బతింది. అప్పటి నుంచి ప్రకృతి ప్రకోపించినప్పుడల్లా ఈ న్యూక్లియర్ ప్లాంట్స్ భద్రతపై ఆందోళన వ్యక్తం అవుతూ ఉంటుంది.

జపాన్లో అత్యధిక భూకంపాలు..

జపాన్లో ఏటా సగటున 5 వేల చిన్నాపెద్దా భూకంపాలు వస్తుంటాయి. అక్కడి ప్రజలు వీటిని ఎదుర్కోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. జపాన్ పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్లో ఉంటుంది. 40వేల కిలోమీటర్ల పొడవైన ఈ రింగ్ ఆఫ్ ఫైర్లో 450 అగ్నిపర్వతాలున్నాయి. అందులో మెజారిటీ అగ్నిపర్వతాలు జపాన్లోనే కనిపిస్తాయి. అవి నిరంతరం క్రియాశీలకంగా ఉంటాయి. జపాన్ 4 కాంటినెంటల్ ప్లేట్స్ చర్యలతో సంబంధం కలిగి ఉంది.

ద పసిఫిక్, ద ఫిలిప్పీన్, ద యురేసియన్, ద నార్త్ అమెరికా ఫలకాలు తరచూ కదులుతూ ఉంటాయి. దాంతో కదలికలు ఏర్పడి భూప్రకంపనలు, భూకంపాలు వస్తుంటాయి. ఇవే కాకుండా జపాన్ ట్రెంచ్గా పిలుస్తున్న జపనీస్ అగాధం కూడా భూకంపాలు రావడానికి మరో కారణం. పసిఫిక్ వాయువ్య ప్రాంతంలోని ఈ సముద్ర అగాధం 800 మీటర్ల లోతులో ఉంటుంది. అందులో కదలికలు ఏర్పడినప్పుడు భూకంపాలు, సునామీలు వస్తుంటాయి.



ఇదిలా ఉంటే.. భూకంపంతోపాటు, సునామీ వస్తే టోక్యో నగరంలోకి భారీగా నీరు వస్తుంది. ఆ నీటిని మళ్లించేందుకు నగర శివారులో పెద్ద టన్నెల్స్ను ఏర్పాటు చేశారు. తుపానులు, వరదల కారణంగా వచ్చిన నీరు మొత్తం ఈ టన్నెళ్ల ద్వారా ఎడో నదిలోకి మళ్లిస్తారు. కాగా..ఈ ఏడాది మొదటి రోజే జపాన్లో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. దానిలో 200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

# అండర్ పాస్‌లు అభివృద్ధి చేయండి

- పార్లమెంట్‌లో ఎంపీ ఈటల రాజేందర్
- రోడ్లు అభివృద్ధి చేయకపోవడంతో ప్రమాదాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని ప్రధానంగా ఉన్న హైదరాబాద్ చుట్టుపక్కల గల ఫ్లైఓవర్లు అభివృాఎద్ధి చేయాలని పార్లమెంటులో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ అండర్ పాస్ లు, ఫ్లై ఓవర్ల గురించి ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రంలో 1947 నుండి 2004 లోపు ఎన్ని కిలోమీటర్ల నేషనల్ హైవేలు నిర్మాణం అయ్యాయో గత పదేళ్లలో అంతకంటే ఎక్కువ కిలోమీటర్లు హైవేలు నిర్మాణం అయ్యాయి. హైదరాబాద్ నుండి విజయవాడ,హైదరాబాద్ నుండి ఛత్తీస్గఢ్,హైదరాబాద్ నుండి నాగపూర్ జాతీయ రహదారులు నిర్మాణం అయ్యాయి.కానీ హైదరాబాద్ సిటీ లోపల ట్రాఫిక్ పెరిగిపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగాయి. అందుకోసం అండర్ పాస్, ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంది. దీనికి సంబంధించి రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పార్లమెంట్ లో మాట్లాడుతూ కోరారు. జీడిమెట్ల చౌరస్తా దగ్గర పది ఇంజనీరింగ్ కాలేజీకి సంబంధించిన దాదావు 60 మంది విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మరణించారు. మంత్రి చాలా క్రియాశీలకంగా స్పందిస్తారు కాబట్టి మీద్వారా వారిని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ నేషనల్ హైవే పై రెండు ఓవర్ బ్రిడ్జెస్. అలాగే ఛత్తీస్ గడ్ హైవే పై రెండు ఓవర్ బ్రిడ్జెస్, కొంపల్లి నుంచి నాగపూర్ హైవేపై ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మార్గాలలో మెట్రో రైలు నిర్మాణం చేయాలని డిమాండ్ కూడా ఉంది. ఓవర్ బ్రిడ్జి పనులు జరుగుతున్నాయి కాబట్టి ఈ రెండిటిని కలిపి కోఆర్డినేట్ చేసుకొని కన్స్ట్రక్ట్ చేస్తే తక్కువ ఖర్చు అవుతుంది. కాబట్టి దీన్ని పరిశీలించాలని మంత్రిని పార్లమెంట్ లో కోరారు. దీనికి జాతీయ రహదారుల శాఖ మంత్రినితిన్ గడ్కారీ మాట్లాడుతూ ఈటల రాజేందర్ చాలా పనులు అడిగారు. హైదరాబాద్ రింగ్ రోడ్ కోసం 70 వేల కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ పనులు మేము చేస్తామని చెప్పారు. 50% ల్యాండ్ అక్విజిషన్ కి సంబంధించిన డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్నారు. అది పూర్తి అవ్వగానే నిర్మాణం చేపడతాం. ప్రస్తుతమున్న ముఖ్యమంత్రిని కూడా కలపడం జరిగింది. విజయవాడ నుంచి హైదరాబాద్ హైవే రోడ్డుపై చాలా యాక్సిడెంట్లు అవుతున్నాయి. చాలామంది విద్యార్థులు చనిపోయారని కూడా మా దృాఎష్టికి వచ్చింది. దీనికి మేము కూడా చింతిస్తున్నాము. ఈ విషయంపై త్వరలోనే ఒక నిర్ణయానికి వస్తాం. మిగతా పనులు అన్నీ కూడా చేపడతామని తెలియజేశారు.

# తప్పిన భారీ ప్రాణ నష్టం...

- వారం రోజుల తర్వాతా వెలుగులోకి....
- బిఆర్ఎస్ కమిషన్ల కక్కుర్తికి నిన్న మేడిగడ్డ.. నేడు సుంకిశాల...
- కూలిందన్న కాంగ్రెస్....
- కాంగ్రెస్ నిర్లక్ష్యమే కారణం అంటున్న ... బిఆర్ఎస్

నాగార్జునసాగర్, మేజర్ న్యూస్ : నాగార్జునసాగర్ జలాశయంలో డెడ్స్టోరేజీకి దిగువన నీటి మట్టంలోనూ హైదరాబాద్కు కృాఎష్ణాజలాల తరలింపు కోసం చేపట్టిన సుంకిశాల టన్నెల్ పంప్హౌజ్ రిటెయినింగ్(రక్షణ గోడ) వాల్ కూలిపోయిన ఘటన సంచలనంగా మారింది. అదృాఎష్టవశాత్తు రిటెయినింగ్ వాల్ కూలిన సమయంలో కూలీలు షిఫ్ట్మారే సమయం కావడంతో భారీ ప్రాణ నష్టం తప్పింది. సుంకిశాల పంప్హౌజ్ లోకిసొరంగాల్లోకి సాగర్ జలాలు రాకుండా ఉండేందుకు రక్షణగా నిర్మించినకాంక్రీట్ రిటెయినింగ్ వాల్ ఒక్కసారిగా కుప్పకూలడంతో సుంకిశాలపంపుహౌస్ నీట మునిగింది. నిత్యం వందమందికిపైగా కూలీలు పని చేస్తున్ననిర్మాణం తమకళ్లముందే రక్షణ గోడ కూలీ నిమిషాల్లో పంప్హౌజ్ జలమయమైనదృాఎశ్యాలను చూసి కూలీలు తాము పెను ప్రమాదం నుంచి తృాఎటిలో తప్పించుకున్నవైనాన్ని తలుచుకుని భీతిల్లిపోయారు. ఈ ప్రమాదం ఆగస్టు 1వ తేదీనజరిగినప్పటికి జలమండలి అధికారులు రహస్యంగా ఉంచడం అనుమానాలకు తావిస్తుంది.ప్రమాదం జరగడానికి ఇంజనీర్ల అవగాహన, అంచనా వైఫల్యమే కారణమన్నవిమర్శలు వినిపిస్తున్నాయి.ఒకవైవు నాగార్జున సాగర్కు ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటం, ప్రమాదసమయంలో 528అడుగుల నీటి మట్టం ఉండటం..ఎగువ నుంచి భారీగా వరద వస్తున్నసమయంలో 462-580 అడుగుల స్థాయిలో ఉండే సొరంగంలో గేటు అమర్చి,పూర్తిస్థాయిలో ఓపెన్ చేయడం వల్లనే జలాల ఒత్తిడికి సొరంగం గేటు, రక్షణగోడ తట్టుకోలేకపోయాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాద ఘటనతోసుంకిశాల పంప్హౌజ్ జలమయమమైన నేపథ్యంలో ఇక వేసవి వచ్చేదాకా పనులుసాధ్యంకావంటున్నారు సాంకేతిక నివుణులు. గత ప్రభుత్వం కమిషన్లకు కక్కుర్తిపడి ఫౌండేషన్ నాణ్యత లేకుండా రిటెయినింగ్ వాల్ నిర్మించడంతోనే ఈ ప్రమాదంజరిగిందని, దీంతో తెలంగాణ ప్రజల సంపద వృాఎధా అయ్యిందని, ఇదంతా మన మెగాకన్స్ట్రక్షన్ మహత్యమని, మేడిగడ్డ కూలినట్లుగానే సుంకిశాల పంప్ హౌస్సేఫ్టీ వాల్ కూలిపోయిందని, సుంకిశాల పథకం కోసమే ఎస్ఎల్బీసీ సొరంగంప్రాజెక్టును పడేయించారని కాంగ్రెస్ విమర్శలకు దిగింది. అయితే గత ఏడాదిడిసెంబర్ వరకు పనులు జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతపనులు మందకొడిగా సాగుతూ సరైన పర్యవేక్షణలేకనే ప్రమాదం జరిగిందని బీఆరెస్వర్గాలు విమర్శిస్తున్నాయి.బీఆరెస్ హయంలోనే సుంకిశాల నిర్మాణ పనులుహైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం జలమండలి రోజుకు 270 మిలియన్ గ్యాలన్లకృాఎష్ణాజలాలను తరలిస్తున్నది. ఇందుకోసం నాగార్జునసాగర్ నుంచి జలాలనుఏఎమ్మార్పీ ద్వారా అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్కు ఎత్తిపోయడంకొనసాగుతుంది అక్కడి నుంచి కోదండాపూర్ వద్ద నిర్మించిన నీటిశుద్ధికేంద్రంలో శుద్ధి చేసిన తర్వాత పైప్లైన్ల ద్వారా నగరానికి తరలిస్తారు.అయితే నాగార్జునసాగర్లో కనీసంగా 510 అడుగుల నీటిమట్టం ఉంటేనే ఏఎమ్మార్పీమోటర్ల ద్వారా నీటిని ఎత్తిపోయడం సాధ్యమవుతుంది. అందుకే తరచూ వేసవిలోఅత్యవసర మోటర్ల ద్వారా నీటిని పంపింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఈ సమస్యను అధిగమించేందుకు నాగార్జునసాగర్ జలాశయ డెడ్స్టోరేజీకి దిగువకుసుమారు 492 అడుగుల నీటిమట్టం నుంచి కూడా జలాలను తరలించేందుకు వీలుగాసుంకిశాల పథకాన్ని చేపట్టారు.తొలుత ఈ పథకాన్ని 1980 దశాబ్ధంలో తెరపైకి తీసుకొచ్చినప్పటికి ఎస్ఎల్బీసీసొరంగం ప్రాజెక్టు, ఏఎమ్మార్పీ ఎత్తిపోతలల రూపకల్పనతో సుంకిశాలతెరమరుగైంది. 1983లో ఏఎమ్మార్పీని మొదలు పెడితే 2004లో ఎస్ఎల్బీసీపనులను ప్రారంభించారు. సుంకిశాల పథకాన్ని పక్కనపెట్టిన చంద్రబాబునాయుడుప్రభుత్వం ఎస్ఎల్బీసీ పథకం ఆలస్యమవుతుందన్న ఆలోచనతో 2001-03లోఏఎమ్మార్పీ ఎత్తిపోతల పనులకు శ్రీకారం చుట్టి నగరానికి కృాఎష్ణాజలాలతరలింపు మొదటి దశ పనులను పూర్తి చేశారు.అనంతరం మరో రెండు దశలుపూర్తయ్యాయి. ఆసియా ఖండంలో అతి ఎత్తన ఎత్తిపోతల పథకంగా దీనికి పేరువచ్చింది. ఏఎమ్మార్పీ నిర్వహణా భారం కూడా ఎక్కువగా ఉండడంతో ఎస్ఎల్బీసీసొరంగం శాశ్వత పరిష్కార మార్గమని భావించారు. అయితే బీఆరెస్ ప్రభుత్వం2022 సంవత్సరంలో రూ.2,215 కోట్లతో సుంకిశాల పథకం పనులు మొదలుపెట్టించింది.ప్రమాదాన్ని అంచనా వేయలేని ఇంజనీర్లునాగార్జునసాగర్ డెడ్స్టోరేజీ నుంచి సొరంగ మార్గం ద్వారా సుంకిశాల వద్దనిర్మించిన పంవుహౌజ్ వరకు నీటిని తరలించి, అక్కడ మోటర్లతో లిఫ్టు చేసి,పైప్లైన్ల ద్వారా కోదండాపూర్ వరకు జలాలను తరలించడమనేది ఈ పథకం లక్ష్యం.నాగార్జునసాగర్లో నీటిమట్టం ఆధారంగా తెరిచేందుకుగాను మూడు స్థాయిల్లో(ఒక్కో లెవల్లో ఒక్కోటి చొప్పున) మూడు సొరంగ మార్గాలను నిర్మించారు.అయితే మొత్తం పథకం పనులు పూర్తయి, మోటర్లను బిగించిన తర్వాత సొరంగాలనువంద శాతం పూర్తి చేస్తారు. అప్పటివరకు నాగార్జునసాగర్ వైపు కొంతమేరతవ్వకుండా వదిలేస్తారు. తద్వారా సాగర్లోని నీళ్లు సొరంగంలోకి రాకుండాఉంటాయి. అదేవిధంగా సొరంగాల ద్వారా పంవుహౌజ్లోకి





నీళ్లు వచ్చే ప్రాంతంలోముందు జాగ్రత్త చర్యగా భారీస్థాయి రక్షణ గోడ (రిటెయినింగ్ వాల్) నిర్మించారు.ఇప్పటికే పథకంలో భాగంగా సుంకిశాల నుంచి కోదండాపూర్ వరకు పైప్లైన్పనులు దాదావు పూర్తి కావచ్చాయి. జలాశయంలో ఎనిమిది మీటర్ల వ్యాసంతో సొరంగనిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. 82 మీటర్ల లోతులో ఉన్న పంవుహౌజ్లోమోటర్ల ఏర్పాటుకుగాను ప్రాథమిక పనులను ఇటీవల మొదలుపెట్టారు. రానున్నరెండు నెలల్లోనే కొన్ని మోటర్ల ద్వారా నీటిని ఎత్తిపోయాలనే ఉద్దేశంతోఅధికారులు పది, పదిహేను రోజుల కిందట మధ్యస్థాయిలో ఉన్న సొరంగంలోరక్షణగోడకు వెనక భాగాన గేట్ను అమర్చారు. ఎలాగూ గేటు, రక్షణ గోడ ఉన్నదనేభావనతో ఆ సొరంగాన్ని పూర్తిస్థాయిలో ఓపెన్ చేశారు. దీంతో సాగర్లోరోజురోజుకీ నీటిమట్టం పెరుగుతుండటంతో గేటుపై జలాల ఒత్తిడి తీవ్రమైంది.సొరంగంలో నుంచి కృాఎష్ణాజలాలు వేగంగా వచ్చి గేటును తన్నుకొని, రక్షణ గోడనుకూల్చి పంవుహౌజ్ను ముంచెత్తాయి. ఈ పరిణామాన్ని ఇంజినీర్లు సరిగ్గా అంచనా వేయలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పంవుహౌజ్లో ప్రస్తుతం మోటర్ల బిగింవునకు సంబంధించిన సివిల్ పనులు జరుగుతున్నాయి. ఇందుకోసం పంవుహౌజ్లో వందమందికిపైగా కార్మికులు మూడు షిఫ్టుల్లో పని చేస్తున్నారు. ఈ నెల ఒకటో తేదీన ఉదయం ఆరు గంటలకువందమందికిపైగా కార్మికులు షిఫ్టు ముగించుకొని పంవుహౌజ్ నుంచి వాహనంలో బయటికి వస్తున్నారు. వారు పంవుహౌజ్ నుంచి బయటికి వచ్చిన సమయంలోనే పెద్ద పెద్ద శబ్దాలతో ఒక్కసారిగా రక్షణ గోడ కుప్పకూలిపోయింది వారి స్థానంలో పనికి వచ్చే వారు ఇంకా రాలేదు. అర గంట ముందైనా, తర్వాతనైనా ఈ ఘటన జరిగిఉంటే ప్రాణ నష్టం భారీగా ఉండేదని ప్రత్యక్షసాక్షి ఒకరు చెప్పారు. కండ్ల ముందే రక్షణ గోడ కుప్పకూలి పంవుహౌజ్ మొత్తం జలమయం అయిందని తెలిపారు.అప్పటికే అందులో ఒక భారీ క్రేన్, టిప్పర్లు, ఇతర పరికరాలు ఉన్నట్టు తెలిసింది. దీంతో రూ.కోట్లల్లోనే భారీ నష్టం వాటిల్లింది అని పలువురు ఇంజనీరింగ్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

## ఐటీ, పరిశ్రమల కోసం టాప్ 10 పారిశ్రామికవేత్తలతో చర్చిస్తాం



● పరిశ్రమ లఅభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో మంత్రి నారా లోకేశ్ సమీక్ష

అమరావతి: రాష్ట్రంలో ఐటీ అభివృాఎద్ధి, పరిశ్రమల స్థాపన కోసం దేశంలోని టాప్ 10 పారిశ్రామికవేత్తలతో చర్చించను న్నట్లు ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఉండవల్లిలోని నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగ అభివృాఎద్ధికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో ఆయన సమీక్షించారు. పెట్టుబడిదారులను ఆకర్షించడం, మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు. రియల్ టైం గవర్నెన్స్ను (ఆర్టీజీఎస్) మరింత మెరుగ్గా రూపుదిద్దాలని మంత్రి సూచించారు. తిరుపతి, పరిసర ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్ క్లస్టర్లను అభివృాఎద్ధి చేయడంతో పాటు విడి భాగాలు తయారుచేసే యూనిట్లను నెలకొల్పేందుకు కృాఎషి చేయాలన్నారు. ఇన్నోవేషన్ సెంటర్స్ లో ప్రోత్సహకాలు అందించి స్టార్టప్లకు అవసరమైన అనుకూల వాతావరణాన్ని మరింత మెరుగుపరచాలని చెప్పారు. ఈ సమావేశంలో ఐటీ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఎండీ ఏపీటీఎస్ రమణారెడ్డి, కమ్యూనికేషన్స్ డైరెక్టర్ డి.వెంకటాచలం, ఐటీ జాయింట్ సెక్రటరీ సూర్జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### సీతారామ ప్రాజెక్ట్ పనులను
## పరిశీలించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం,సూర్య ప్రతినిధి: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామం వద్ద సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల పురోగతిని గురువారం రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేసి రైతన్నలకు సాగునీరు అందించాలన్నారు. కార్యక్రమంలో నీటిపారుదల అభివృాఎద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాల కొరత లేకుండా చూడండి

● నూటికి నూరు శాతం ఈ-క్రాప్ నమోదు చేయాలి ● జులైలో భారీవర్షాలకు దెబ్బతిన్న పంటలకు రూ.36 కోట్లు ఇన్ పుట్ సబ్సిడీ
● పొలాల్లో పురుగు మందులు పిచికారికి డ్రోన్లు వినియోగించేలా ప్రోత్సహించాలి
● రాష్ట్రంలో డ్రోన్ టెస్టింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు ● రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ పరికరాల తయారీకి మ్యానుఫ్యాక్చరింగ్ పార్కు ఏర్పాటుకు కృషి
● వ్యవసాయ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలో రైతులకు ఎక్కడా విత్తనాలు కొరత రాకుండా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జూలైలో కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులు తిరిగి పంటలు వేసుకునేందుకు వీలుగా రూ.36 కోట్లను ఇన్ పుట్ సబ్సిడీ కింద విడుదల చేయాలని ఆర్థికశాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వందశాతం ఈ-క్రాప్ నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పెట్టుబడి వ్యయాన్ని తగ్గించి రైతుకు నికర ఆదాయం పెరిగేలా వ్యవసాయంలో తగిన మార్పులు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ అనుబంధ రంగాలపై సీఎం సమీక్షించారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యవసాయ శాఖకు సంబంధించిన కార్యక్రమాలను, పథకాలను, ఆ రంగం అభివృాఎద్ధికి తీసుకుంటున్న చర్యలపై సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ వ్యవసాయంలో ఉత్పత్తిని పెంపొందించడంతో పాటు రైతుకు నికర ఆదాయాన్ని పెంచేలా సాంకేతికతను వినియోగించాలన్నారు. సాగులో ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడం తోపాటు రైతుకు నికరాదాయాన్ని పెంచే రీతిలో సమగ్ర విధానాన్ని రూపొందించాలన్నారు. పంట పొలాల్లో పురుగు మందులు పిచికారి వంటి వాటికి డ్రోన్ వినియోగాన్ని పెంచాలని సూచించారు. కేంద్ర పౌర విమానయాన శాఖతో మాట్లాడి రాష్ట్రంలో డ్రోన్ టెస్టింగ్ కేంద్రం ఏర్పాటుకు కృాఎషి చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు చెప్పారు. నేలల్లో తేమను గుర్తించేందుకు శాటిలైట్ సేవలను వినియోగించు కోవాలని సీఎం సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత పథకానికి సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేస్తామన్నారు.

ఉద్యానవన పంటల్లో దేశంలోనే రాష్ట్రం ముందుం డేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలో అరటి, మామిడి, నిమ్మ, ఆయిల్ పామ్, కొబ్బరి, కాఫీ, టమోటా వంటి పంటల సాగులో దేశంలో మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నామని, రానున్న రోజుల్లో ఉద్యానవన పంటల్లో దేశంలో అగ్రగామిగా ఉండేదుకు తగిన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఉద్యానవన శాఖపై జరిగిన సమీక్షలో అధికారులు పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వచ్చే రెండు మూడేళ్లలో ఉద్యానవన పంటల్లో ఉత్పత్తి, ఉత్పాదకత గణనీయంగా పెంచి రైతులకు ఆదాయం పెరిగేలా చూడాలని సూచించారు. ఇందుకు గాను 2014-19 కాలంలో అమలు చేసిన ఉద్యానవన పంటల విధివిధానాలను పూర్తిగా అనుసరించాలని స్పష్టం చేశారు. 15 శాతం జీఎస్డీపీని సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఉద్యానవన పంటల ప్రోత్సాహానికి సంబంధించి అవసరమైన మౌలిక సదుపాయల కల్పన, మార్కెటింగ్, లాజిస్టిక్ సౌకర్యాలు, కోల్డ్ స్టోరేజీలు,తక్కువ ఖర్చుతో రవాణా వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 2024-25లో లక్ష ఎకరాలను సూక్ష్మ సేద్యం కింద అదనంగా సాగులోకి తేవాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. ఆయిల్ ఫామ్, కొబ్బరి, కోకో వంటి పంటల్లో మెరుగైన ఉత్పత్తి సాధించేందుకు సమగ్రమైన విధానాలు అవలంభించాలని అన్నారు. రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ పరికరాల మ్యాన్ ఫ్యాక్చరింగ్ పార్కు ఏర్పాటు చేయాలని గతంలో ప్రతిపాదించామని, దానిని ఆచరణ సాధ్యం చేసేందుకు వెంటనే తగిన ప్రయత్నం చేయాలని ఆదేశించారు. ఫుడ్ ప్రాసెసింగ్ కు సంబంధించి ఉత్తమ విధానాన్ని తీసుకొచ్చేందుకు నివేదక సిద్ధం చేయాలని చెప్పారు.

అనంతరం సహకార శాఖపై సమీక్ష జరగ్గా ఆ శాఖ కమిషనర్ ఎ.బాబు వివరిస్తూ ప్రసుత్తం రాష్ట్రంలో 13 డీసీసీబీలు ఉన్నాయని, ప్రతి జిల్లాకు ఒక డీసీసీబీని ఏర్పా టు చేయాల్సి ఉందని సీఎం దృాఎష్టికి తీసుకొచ్చారు. ప్రాథమిక సహకార సంఘాల ద్వారా ప్రస్తుతం 24 పెట్రో ల్ అవుట్ లెట్లు నిర్వహిస్తుండగా ఆయిల్ కంపెనీల నుండి మరో 64 ఎన్ఓసిలు వచ్చాయన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృాఎద్ధి-మత్స్య శాఖామాత్యులు కె.అచ్చెన్నా యుడు అధికారులు పాల్గొన్నారు.

### కార్యకర్తలను గుర్తుపట్టి, దగ్గరకు పిలిపించుకుని..
## ఆప్యాయంగా పలకరించిన సీఎం చంద్రబాబు

● మంచి చెడులు అడిగి తెలుసుకున్న సీఎం
● విలువ ఇస్తారన్నదానికి మచ్చుతునక
● మురిసిపోయిన ఫోటోలు దిగిన కార్యకర్తలు



అమరావతి: ప్రతిపక్షంలో పర్యటనలకు వెళ్లినప్పుడు తనపై అభిమానం చూపించిన కార్యకర్తలను గుర్తుపెట్టుకుని అప్యాయత చూపిస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు. గురువారం సచివాలయంలో దెందులూరు దుర్గాదేవి, వినుకొండ శివరాజును అప్యాయంగా పలకరించి, మంచి చెడులు అడిగి తెలుసుకున్నారు. సీఎం బాధ్యతలు చేపట్టాక క్షణం తీరిక లేకుండా పాలనా వ్యవహారాల్లో బిజీబిజీగా ఉంటున్న ఆయన.. గురువారం సచివాలయంలో ఇద్దరు కార్యకర్తలను గుర్తు పెట్టుకుని మరీ పిలిపించుకుని వారితో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉండగా తాను పర్యటనలకు వెళ్లినప్పుడు నిత్యం తనను అనుసరించి అభిమానాన్ని చూపించిన దెందులూరుకు చెందిన దుర్గాదేవి, వినుకొండకు చెందిన శివరాజు యాదవ్ ను అప్యాయంగా పలకరించి, మంచి చెడులు అడిగి తెలుసుకున్నారు. వారితో ఫొటోలు కూడా దిగారు. ఈ మేరకు చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ పర్యటనకు వెళ్లినా వారిద్దరూ అక్కడికి వచ్చేవారు.

దెందులూరుకు చెందిన దుర్గాదేవి చంద్రబాబును కాన్వాయ్ తో పాటు స్కూటీపై వచ్చి ఉత్సాహంగా పాల్గొనేది. వినుకొండకు చెందిన శివరాజు యాదవ్ చంద్రబాబు పర్యటనలను ముందుగానే తెలుసుకుని అక్కడికి చేరుకునేవాడు. గత ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిన సమయంలో కూడా ఆ ఇద్దరు కార్యకర్తలు కొన్ని రోజులు రాజమండ్రిలోనే ఉండి బాబు ఎప్పుడు బయటకు వస్తారా అని ఆతృాఎతగా ఎదురు చూశారు. తనపై అంతులేని అభిమానాన్ని కనబరిచిన ఆ ఇద్దరిని గుర్తించిన సీఎం చంద్రబాబు నాయుడు వ్యక్తిగత సిబ్బంది ద్వారా ప్రత్యేకంగా గురువారం పిలిపించుకున్నారు. అప్యాయంగా పలకరించి వారి కుటుంబ నేపథ్యాన్ని వాకబు చేశారు. సాక్షాత్తూ తమ అభిమాన నాయకుడే నేరుగా తమతో మాట్లాడటంతో దుర్గాదేవి, శివరాజు యాదవ్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పార్టీ కార్యకర్తలకు చంద్రబాబు ఎంతో విలువ ఇస్తారన్నదానికి ఇదొక మచ్చుతునక అంటూ మురిసిపోతున్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ కేశినేని



● అభివృద్ధి పనులు చేపట్టాలని వినతిపత్రం సమర్పణ ● ఎంపీ కేశినేని అభ్యర్థనపై కేంద్ర మంత్రి సానుకూల స్పందన

ఢిల్లీ: కేంద్ర మహిళా, శిశు అభివృాఎద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణదేవికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో 1,457 అంగన్ వాడీ కేంద్రాలు వుండగా వాటిలో 892 అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవని, అందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ లోని కేంద్ర మహిళా, శిశు అభివృాఎద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవిని గురువారం ఆమె ఛాంబర్ లో కలిసి ఎన్.టి.ఆర్ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి చేయాల్సిన అభివృాఎద్ధి పనుల అనుమతి కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. జిల్లాలో సొంత భవనాలు వుండి ప్రహరీ గోడలు లేని 357 అంగన్వాడీ కేంద్రాలకు ప్రహరీ గోడల నిర్మాణం, అదనంగా మరో 60 అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, సొంత భవనాలు లేని 892 అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాల్సిందిగా అభ్యర్థించటం జరిగింది. అలాగే విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం అంగన్వాడీ కేంద్రాలు 1,457 వుండగా, వీటిలో స్వంత భవనాలు కేవలం 583 అంగన్వాడీ కేంద్రాలకు మాత్రమే వున్నట్లు తెలియజేశారు. ఇందులో 226 కేంద్రాలకు మాత్రమే కాంపౌండ్ వాల్ వున్నట్లు వివరించారు. ఎం.పి కేశినేని శివనాథ్ చేసిన అభ్యర్థనపై కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవి సానుకూలంగా స్పందించారు.

### అవయవ దాతల భౌతిక కాయాలకు
# అధికార లాంఛనాలతో అంతిమ సంస్కారం



● జిల్లా కలెక్టర్ లేదా సీనియర్ అధికారి అంతిమ సంస్కారంలో పాల్గొనాలి
● అవయవ దాతల కుటుంబాలకు రూ.10,000 పారితోషికం ● పూలు, శాలువా, ప్రశంసా పత్రాలకు అదనంగా మరో వెయ్యి రూపాయలు ● మార్గదర్శకాలు జారీ చేసిన వైద్య ఆరోగ్య కుంటుం సంక్షేమ శాఖ
● వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో వెలువడిన ఉత్తర్వులు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: బ్రెయిన్ డెడ్ తో మరణించి అవయవదానంతో పలువురికి జీవదాతలుగా నిలిచిన వారి పార్థివ దేహాలకు గౌరవప్రదమైన వీడ్కోలు తెలపాలని, వారి కుటుంబాలకు రూ.10,000 పారితోషికాన్ని అందజేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను వివరిస్తూ వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి .కృష్ణబాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అవయవ దాతల భౌతిక కాయాల అంతిమ సంస్కారాన్ని గౌరవ ప్రదంగా నిర్వహించాలని, అలాగే వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు పారితోషికాన్ని అందజేసేలా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఉత్తర్వులు వెలువడేలా చర్యలు తీసుకుంటానని ఈనెల రెండో తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన ప్రపంచ అవయవ దాన దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయా జిల్లాల్లో జిల్లా కలెక్టర్ లేదా ఎస్పీ అంత్య క్రియలకు హాజరయ్యేలా ఆదేశాలిస్తామని కూడా మంత్రి సభావేదిక నుండి ప్రకటించారు. మంత్రి చొరవతో గురువారం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అవయవదానంతో పలువురికి జీవన దానం చేసిన జీవదాతల భౌతిక కాయాలకు గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఒక్కొక్కరికీ రు.10 వేల వంతున పారితోషికాన్ని మంజూరు చేసిందని, దీనితో పాటు అవయవ దాతల కుటుంబ సభ్యుల్ని గౌరవిస్తూ వారిని శాలువా, ప్రశంసాపత్రం, పుష్పగుచ్ఛాలతో సత్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను అనుసరించాలని అధికారులకు సూచించారు.

బ్రెయిన్ డెడ్ వ్యక్తి భౌతిక శరీరం నుండి అవయవాలను జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి లేదా సంబంధిత (ప్రైవేటు) ఆస్పత్రి ప్రధానాధికారి ద్వారా సేకరించిన తరువాత సంబంధిత జిల్లా కలెక్టర్ వారి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందచేయాలని ఆయన సూచించారు. అవయవ సేకరణ అనంతరం భౌతిక కాయాన్ని తగిన సమయంలో సగౌరవంగా అంతిమ సంస్కారాలను నిర్వహించాల్సి వుంటుందన్నారు. అవయవాల సేకరణ తరువాత దాత భౌతిక దేహానికి రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలను నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత జిల్లా కలెక్టర్ హాజరు కావాలని, ముందుగా నిర్ణయించిన అధికారిక కార్యక్రమాలతో హాజరు కాలేకపోతే జిల్లా స్థాయి సీనియర్ అధికారిని పంపాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అంతిమ సంస్కార కార్యక్రమానికి హాజరైన అధికారి మరణిం చిన జీవదాత భౌతిక దేహంపై పుష్పగుచ్ఛాన్ని వుంచి గౌరవించాలన్నారు. మరణించిన దాత కుటుంబ సభ్యులకు గౌరవచిహ్నంగా శాలువా, ప్రశంసాపత్రం, ఒక పుష్పగుచ్ఛాన్ని అందచేసి ప్రభుత్వం తరపున వారిని గౌరవించాలన్నారు. ఇందుకు దాత ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల వ్యయా నికి ప్రభుత్వం అనుమతిస్తోందని ఆయన తెలిపారు. దీనితో పాటు అంతిమ సంస్కార వ్యయం కింద రు.10వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందచేయాల్సి వుంటుందన్నారు. అంతేకాక దాతల కుటుంబ సభ్యులకు ప్రశంసాపత్రాన్ని జ్ఞాపికను కూడా అందచేయాలన్నారు. అవయవ సేకరణ అనంతరం ఆస్పత్రి నుండి దాత నివాసం లేదా స్మశాన వాటికకు భౌతిక కాయాన్ని ఉచితంగా తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. జీవదాత భౌతిక దేహానికి అంతిమ సంస్కారాలు నిర్వహించటానికి ముందు రాష్ట్రప్రభుత్వం తరపున కార్యక్రమానికి హాజరైన ఉన్నతాధికారి, స్థానికి ప్రజా ప్రతినిధుల వంటి వారు గౌరవ వందనంతో అంతిమ వీడ్కోలు పలకాలని సూచించారు. అనంతరం దాతకు సంబంధించిన ఫొటోతో ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలతో జిల్లా కలెక్టర్ ప్రతికా ప్రకటన జారీ చేయాలని క్రిష్ణబాబు తన ఆదేశాలలో సూచించారు.

## తీగ లాగితే కదిలిన డొంక కదిలింది

● చోరీ కేసులో విచారిస్తుండగా వెలుగులోకి గంజాయి వ్యవహారం
● గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు సభ్యుల ముఠా అరెస్ట్



తెనాలి మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా తెనాలిలో గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. చోరీ కేసులో నిందితుడిని విచారిస్తుండగా గంజాయి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకుని 21.096 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలను జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ వెల్లడించారు. ఏజన్సీ ప్రాంతాల నుండి గంజాయి తెచ్చి ఈ ముఠా విక్రయాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు కొల్లిపరకు చెందిన అమ్మిశెట్టి శివ చందుపై గతంలోనే 10 కేసులు నమోదైనట్లు చెప్పారు. బైక్ చోరీలు, ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతూ నిందితులు గంజాయి విక్రయాలు కూడా చేస్తున్నారు. వీరి వద్ద నుండి 13గ్రాముల బంగారంతో పాటు బైక్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రానున్న మూడు నెలల్లో గంజాయి పూర్తిగా నిర్మూలిస్తామని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. గంజాయి తరలిస్తున్నా, విక్రయిస్తున్నా, సేవిస్తున్నా సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. జిల్లాలో ఇప్పటికే 12 మందిపై పీడీ యాక్ట్ నమోదు చేశామని త్వరలో జైలుకు పంపిస్తామని పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఓటమి తప్పదా?

● విశాఖ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లో ఓటమి
● ఇప్పటికే బొత్సకు టిక్కెట్ ఇచ్చినా, గెలుస్తామా లేదా? అనే డైలమాలో జగన్..



విశాఖపట్నం : ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక.. రసవత్తరంగా మారుతోంది. విశాఖ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లో 10 స్థానాలు ఓడిపోవడంతో జగన్.. డైలమాలో పడ్డారు. 45 మంది కార్పొరేటర్లు ఉన్నా వైసీపీకి అత్యధికంగా వచ్చిన ఓట్లు 42, అత్యల్పంగా 21 ఓట్లు మాత్రమే వచ్చాయి. సొంత పార్టీ వాళ్లే స్టాండింగ్ కౌన్సిల్ అభ్యర్థులకు ఓట్లు వేయకపోవడంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఇదే రిపీట్ అవుద్దని జగన్ అనుమానిస్తున్నారు. ఇప్పటికే అరకు, పాడేరుకు చెందిన వైసీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీలను తాడేపల్లి పిలిపించి జగన్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రలోభాలకు ఎవరు గురికావొద్దంటూ హితబోధ చేశారు. అరకు, పాడేరులో ఎమ్మెల్యేలతో పాటు ఎంపీ కూడా వైసీపీ వాళ్లే కావడంతో ఎంపీటీసీ జడ్పీటీసీలను, వాళ్ల కుటుంబ సభ్యులను తాడేపల్లి పిలిపించుకున్నారు. కొన్ని రోజులు ఇక్కడ ఉండాల్సి వస్తుందని ముందుగానే చెప్పినట్లు తెలుస్తోంది. నేడు నర్సీపట్నం, పాయకరావుపేట, ఎలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల ఎంపీటీసీ, జడ్పీటీసీ మున్సిపల్ కౌన్సిలర్లతో జగన్ భేటీ కానున్నారు. రాత ఎంపిటిసి, జెడ్పి టిసిలు తాడేపల్లి ప్యాలెస్కు చేరుకున్నారు. విశాఖ కార్పొరేషన్ కార్పొరేటర్లు, పెందుర్తి, మాడుగుల, చోడవరం ఎంపీటీసీ జడ్పీటీసీలు.. కాసేపట్లో తాడేపల్లికి వెళ్లనున్నారు. ఉమ్మడి జిల్లాల వారితో మాట్లాడాక క్యాంపులకు తరలించనున్నారు. ఈనెల 29 వరకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు క్యాంపుల్లోనే ఉండనున్నారు. బెంగళూరు, హైదరాబాదులో క్యాంపులు ఏర్పాటుచేయడానికి వైసీపీ అధిష్టానం ప్లాన్ చేస్తోంది. అటు వైసీపీ.. స్థానిక ప్రజాప్రతినిధులను క్యాంపులకు తరలిస్తున్న నేపథ్యంలో టీడీపీ అధిష్టానం అప్రమత్తమైంది. ఈ మేరకు నేడు పొలిట్ బ్యూరో సమావేశం నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించనున్నారు.

# ఇంటర్ తర్వాత ఉజ్వల భవిష్యత్

● ఇంటర్ మీడియట్ తర్వాత ఐటి రంగంలో విద్య మరియు ఉపాధి ● టెక్బీ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు హెచ్సి ఎల్ టెక్ డిజిటల్ సపోర్ట్ విద్యను అందించి ఉద్యోగ అవకాశాలు కల్పన ● రాష్ట్రంలోని జిల్లాల వారీగా ప్రత్యేకమైన డ్రైవ్ల ద్వారా విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక ● ఇంటర్ మీడియట్లో ఒకేషనల్, సిఇసి, హెచ్ఇసి, బైపీసీ విద్యార్థులకు అర్హత ● ఆంధ్ర ప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ సిఇఓ ఎన్. సుర్జీత్ సింగ్




ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్ మీడియట్ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఐటి సేవలకు తోడ్పడే డిజిటల్ సపోర్ట్ విద్యను ఒక సంవత్సరం కాలం పాటు అందజేయనున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ సిఇఓ ఎన్. సుర్జీత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు భారత దేశంలో పేరొందిన ఐటి కంపెనీల్లో ఒకటైన హెచ్ సి ఎల్ కంపెనీ డిజిటల్ విద్యను అందించి ఉపాధి కల్పించడం జరుగుతుందని ఉపాధి పొందుతూనే విద్యార్థులు ఉన్నత విద్యను సైతం పొందవచ్చునని అయన తెలిపారు. ఈ ఐటి విద్యను పొందడానికి విద్యార్థులు ఇంటర్ మీడియట్ తత్సమాన కోర్సు ను 2022-23, 2023-24 విద్యా సంవత్సరాల్లో పూర్తి చేసి ఉండాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా ఒకేషనల్, సిఇసి, హెచ్ ఇ సి, బైపీసీ గ్రూప్ లలో చదివి ఉండాలన్నారు. ఏడాది కాలం పాటు టెక్బీ ప్రోగ్రాం కు ఎంపిక అయిన అభ్యర్థులు శిక్షణ అనంతరం 75 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే ఉపాధి పొందుటకు అర్హులుగా నిర్దేశించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మొదట హెచ్ సి ఎల్ కెరీర్ ఆప్టి ట్యూడ్ టెస్ట్ ఉంటుందని, అందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇంటర్ వ్యూ ఉంటుందన్నారు. ఇంటర్ వ్యూ లో ఎంపికైన అభ్యర్థులకు వర్సట్ కమ్యూనికేషన్ టెస్ట్ ఉంటుందన్నారు. ఈ ప్రక్రియల్లో విజయం సాధించిన విద్యార్థులకు నియామక పత్రం అందించడం జరుగుతుందని సిఇఓ చెప్పారు. అభ్యర్థులకు ఏడాదికాలం పాటు మధురై, చెన్నై నగరాల్లో నెలకొన్న హెచ్ సి ఎల్ కేంద్రాల్లో శిక్షణను అందించడం జరుగుతుందని చెప్పారు. మూడు నెలల పాటు తరగతి గదుల శిక్షణ, మిగిలిన 9 నెలలు ఇంటర్న్ షిప్ ఉంటుందని చెప్పారు.

అభ్యర్థులకు నెలకు 10 వేల రూపాయలు స్టైఫండ్ చెల్లిస్తారని చెప్పారు. పూర్తి స్థాయి ఉద్యోగులుగా ఎంపిక అయిన వారికి సంవత్సరానికి రూ. 1.7 లక్షల వేతనం ఉంటుందని పనితీరు ఆధారంగా ప్రతీ సంవత్సరం వేతనంలో పెంపు ఉంటుందని చెప్పారు. హెచ్ సి ఎల్ లో ఉద్యోగం చేస్తూనే శాస్త్ర, అమిటీ, కెఎల్ యూనివర్సిటీలలో ఉన్నత విద్య చేసుకునే అవకాశం సైతం ఉన్నదని చెప్పారు. ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ కోసం .. ను వీక్షించాలని చెప్పారు. 2024 విద్యా సంవత్సరానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం అయినదని సిఇఓ చెప్పారు. ఇతర వివరాలకు 9642973350, 7780323850, 7780754278, 6363095030 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చునారు. జిల్లాల వారీగా కృాఎష్ణా ఆగష్టు 6న, నెల్లూరు ఆగష్టు 8న, గుంటూరు, ప్రకాశం, చిత్తూర్ లలో ఆగష్టు 9న, కడప ఆగష్టు 10న, కర్నూలు ఆగష్టు 13న, అనంతపురం ఆగష్టు 17న, పశ్చిమ గోదావరి ఆగష్టు 19న, తూర్పు గోదావరి ఆగష్టు 20న, విశాఖ ఆగష్టు 22న, విజయనగరం ఆగష్టు 23న, శ్రీకాకుళం ఆగష్టు 24 తేదీలలో ఐటి కోర్సు లలో ఎంపికకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని సిఇఓ తెలిపారు.

**ఇంటర్ తర్వాత ఏడాది శిక్షణ - డిజిటల్ సపోర్టు ఉద్యోగం:** ఈ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు కొర్నాని యామిని, షేక్ అర్షద్, పడవల వినోద్ రాజ్, ఉప్పల వెంకట కావ్య లు మాట్లాడుతూ తాము హెచ్ సి ఎల్ లో ఉద్యోగం చేస్తూనే ఉపాధి పొందడంతో పాటుగా ఉన్నత విద్యను సైతం అభ్యసిస్తూ జీవితంలో రాణించామని చెప్పారు. ఈ కోర్సును పూర్తి చేయడం వలన మెరుగైన ఫలితాలను పొందడంతో పాటుగా ఉన్నత విద్య మరియు ఉన్నత ఉద్యోగం ఎక్కువ వేతనం పొంది జీవితాన్ని సార్థకత చేసుకున్నామని తమ మాటల్లో చెప్పారని ఆంధ్ర ప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ సిఇఓ ఎన్. సుర్జీత్ సింగ్ ఆ ప్రకటనలో చెప్పారు.

### అతి త్వరలోనే మహిళలకు
## ఉచిత బస్సు సౌకర్య నూతన బస్సులు ప్రారంభం

ఏలూరు, సూర్య బ్యూరో : సూర్యుడు వెళ్లిన ప్రతి చోటకు ఆర్టీసీ సేవలు వెళ్తాయని,అతి త్వరలోనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. స్థానిక ఏలూరు మొత్తం బస్టాండ్ లో నూతన బస్ సర్వీసులను ఆయన ప్రారంభించారు. ఏ సంస్థలు అయినా లాభాల కోసమే కాదని,ప్రజలు తమపై పెట్టుకున్న విశ్వాసాన్ని నిజం చేయటానికి కూడా కృాఎషి చేయాలన్నారు. గత 5ఏళ్ల వైసిపి పాలనలో ఆర్టీసీ మొత్తం నష్టాలలో కూరుకు పోయిందని,కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి ప్రగతి బాట పట్టిస్తున్నామని తెలిపారు. ఏలూరులో 30కి పైగా నూతన ఆర్టీసీ బస్సులను ప్రవేశ పెడుతున్నా మని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి వెల్లడించారు. అంతకముందు పెదవేగి మండలం దుగ్గిరాలలోని దెందులూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డితో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన మంత్రి రాం ప్రసాద్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. దెందులూరు నియోజకవర్గంలోని రవాణా శాఖ సంబంధిత పలు అంశాలపై మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డితో ఎమ్మెల్యే చింతమనేని చర్చించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం జరిగిన అల్పాహార విందులో పాల్గొన్న మంత్రి రాం ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజక వర్గ మండల పార్టీల అధ్యక్షులు మాగంటి మిల్లుబాబు, బొప్పన సుధా, లావేటి శ్రీనివాస్, నంబూరి నాగరాజు, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ సహా పలువురు ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇంచార్జీలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# 100 గ్రాముల బరువు
# కొంపముంచెన్...

## భారత్ రెజ్లర్ వినేష్ ఫోగట్‌పై అనర్హత వేటు

### ఇంత దారుణమా అంటున్న నెటిజన్లు - ప్రధాని సహా దేశం యావత్తు మద్దతు

*పారిస్ ఒలింపిక్స్ లో అత్యుత్తమ పెర్ఫార్మెన్స్ తో రెజ్లింగ్ లో ఫైనల్ కు దుకెళ్లింది వినేశ్ ఫోగాట్. దీంతో... ఈ ఘనత సాధించిన తొలి భారత మహిళా రెజ్లర్ గా ఆమె చరిత్ర సృష్టించింది. ఇక బుధవారం జరిగే ఫైనల్ మ్యాచ్ లో గెలిస్తే స్వర్ణం, కాదంటే రజతం.. పతకం మాత్రం ఫిక్స్ అని భారతావని మొత్తం ఎదురుచూసింది. 100 గ్రాములు ఎక్కువ బరువు ఉన్నదనే కారణంతో ఆమెను అనర్హురాలిగా తేల్చారు. పారిస్ ఒలింపిక్స్లో 50 కేజీల మహిళా రెజ్లింగ్ విభాగంలో ప్రపంచ ఛాంపియన్ సుసాకిని ఓడించి ఫైనల్స్లోకి దూసుకు వచ్చిన భారత్ మహిళా రెజ్లర్ వినేష్ ఫోగట్పై ఒలింపిక్స్ కమిటీ అనర్హత వేటు వేసింది. ఫైనల్స్లో ఆమె అమెరికా రెజ్లర్ సారా హిల్డేబ్రాంట్తో పోటీ పడేందుకు సిద్ధమవుతుండగా, నిబంధనల ప్రకారం నిర్వాహకులు ఆమె బరువు పరీక్షించారు. ఆమె 50 కేజీల కంటే 100 గ్రాములు అదనంగా బరువు ఉన్నట్లు గుర్తించడంతో ఒలింపిక్స్ కమిటీ ఆమెపై అనర్హత వేటు వేస్తున్నట్లు ప్రకటించింది. మరిన్ని వివరాలలోకి వెళితే....*

ప్రీ-క్వార్టర్స్కు ముందు కూడా ఆమె బరువు పరీక్షించి 50 కేజీలున్నట్లు నిర్ధారించుకున్నాకనే పోటీకి అనుమతించారు. ఆ పోటీలో నాలుగుసార్లు ప్రపంచ ఛాంపియన్గా నిలిచిన జపాన్ రెజ్లర్ యూయి సుసాకితో సహా మరో రెజ్లర్ని కూడా ఓడించారు. ఇంతవరకు ఓటమి ఎరుగని ప్రపంచ చాంపియన్ని ఓడించడమే గొప్ప అనుకుంటే ఫైనల్స్కు చేరడం ఇంకా గొప్ప విషయం. అందుకు ఆమెతో పాటు యావత్ భారత్ ఆనందంతో పొంగిపోతోంది. ఆమె తప్పక భారత్కు స్వర్ణ పతకం సాధిస్తుందని అందరూ ఆతృతగా ఎదురుచూస్తుంటే, వంద గ్రాముల బాదువు అధికంగా ఉందనే కారణంతో అనర్హత వేటు వేయడం చూసి ఆమెతో సహా అందరూ షాక్ అయ్యారు. ఇంకా విషాదం ఏమిటంటే మంగళ వారం ప్రీ-క్వార్టర్స్ లో నెగ్గిన తర్వాత రాత్రి బరువు చూసుకోగా సుమారు ఒక కేజీ వరకు అదనపు బరువు ఉన్నట్లు గుర్తించిన వినేష్ ఫోగట్ అది తగ్గించుకోవడం కోసం రాత్రంతా జాగింగ్, స్కిప్పింగ్, సైక్లింగ్ వగైరా చేస్తూనే ఉన్నారు. నిద్రాహారాలు మాని శ్రమించినా 100 గ్రాములు అదనపు బరువు కారణంగా ఒలింపిక్స్ నుంచి అనర్హత వేటు పడి నిష్క్రమించాల్సి రావడం చాలా బాధ, అవమానమే.

**రాత్రంతా విపరీతంగా శ్రమించడంతో**

ఆమె మంగళవారం రాత్రంతా నీళ్ళు కూడా తాగకుండా విపరీతంగా శ్రమించడంతో డీహైడ్రేషన్కు గురయ్యి బుధవారం ఉదయం స్పృహ తప్పి పడిపోయారు. వెంటనే వైద్యులు ఆమెకు చికిత్స అందించారు. ఆ పరిస్థితిలో కూడా ఆమె తనకు మరొక గంట సమయం ఇస్తే 100 గ్రాముల బరువు తగ్గించుకుంటానని వేడుకోవడం అందరినీ కన్నీళ్ళు పెట్టిస్తుంది. భారత్ ఒలింపిక్స్ కమిటీ ఆమె తరపున ఒలింపిక్స్ కమిటీకి, రెజ్లింగ్ కమిటీని అభ్యర్ధించింది. కానీ ఆమె అభ్యర్థనని తిరస్కరించిన్నట్లు తాజా సమాచారం. పారిస్ ఒలింపిక్స్లో భారత్కు స్వర్ణ పతకం సాధిద్దామని వినేష్ ఫోగట్ ఎంతో కృషి చేసి ఫైనల్స్ చేరుకున్నారు కానీ పోటీలో పాల్గొనలేక వెనక్కు తిరిగి రావలసి వస్తోంది. ఇది ఆమెకు ఎంత బాధ కలిగినస్తుందో ఊహించుకోవచ్చు.



**పోరాటం**

వినేష్ తన జీవితాన్ని తానే నిర్మించుకుంది. కష్టాలకు భయపడి ఎప్పుడూ వెనకడుగు వేయలేదు. జంతర్ మంతర్ రోడ్లపైన అయినా.. ఒలింపింక్స్లో అయినా పోరాడింది. వినేశ్ ఫోగాట్ విజయంలో కీలక పాత్ర పోషించిన అంశం క్రమశిక్షణ. ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన వినేష్ తన ప్రాక్టీస్, కెరీర్, వ్యక్తిగత జీవితంపై ఎప్పుడూ స్పష్టమైన ఆలోచనలతో ఉంటారు. క్రమ శిక్షణలో చిన్న లోపం కూడా రానివ్వరు. వినేష్ మారు మూల గ్రామం నుంచి వచ్చింది. అయినా ఒలింపిక్ పతకం సాధించాలన్న పెద్ద కల కనింది. దానిని నెరవేర్చుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేసింది. భవిష్యత్ తరాలు కూడా ఇలాంటి కలలు కనాలి. వాటిని సాధించేందుకు పోరాడాలి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు, పోలీసుల లాఠీ దెబ్బలు కూడా వినేశ్ ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయాయి. వినేష్ ఒలింపిక్స్కు అర్హత సాధించే ముందు ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నారు. అయినా పట్టు వదల్లేదు. ఆడపిల్లలకు క్రీడలు ఎందుకు అన్న మాటలు వినిపించినా ఆ మాటలకు వినేశ్ భయపడలేదు. చాలామంది అమ్మాయిలను క్రీడల్లో ఎదిగేందుకు స్ఫూర్తిగా నిలిచింది. వెయ్యి అసమానతలు ఉన్నా వినేశ్ వెనక్కి తగ్గలేదు. తన పోరాటం భవిష్యత్ తరాల కోసమే అని స్పష్టంగా ప్రకటించింది.



**నన్ను క్షమించండి**

పారిస్ ఒలింపిక్స్ 2024లో రెజ్లింగ్ మహిళల ఫ్రీస్టయిల్ 50 కిలోల విభాగంలో ఫైనల్ మ్యాచ్కు ముందు అధిక బరువు కారణంగా అనర్హత వేటును ఎదుర్కొన్న వినేష్ ఫోగాట్.. కొన్ని గంటలకే తాను రెజ్లింగ్కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్టుగా వెల్లడించింది. "అమ్మా కుస్తీ నాపై గెలిచింది. నేను ఓడిపోయాను.. క్షమించండి. మీ కల, నా ధైర్యం, ప్రతిదీ విచ్ఛిన్నమైంది. ఇంతకంటే బలం ఇప్పుడు నాకు లేదు. కుస్తీకి వీడ్కోలు 2001-2024. మీ అందరికీ నేను ఎప్పుడూ రుణపడి ఉంటానం, క్షమించండి" అని వినేష్ ఫోగాట్ పేర్కొంది.

**ఎన్ని విధాలుగానో**

. బరువు తగ్గడం కోసం వినేశ్ రాత్రంతా స్కిప్పింగ్, జాగింగ్, సైక్లింగ్ చేశారు. దీంతో ఆమె ఒక్క రాత్రే కేజీకి పైగా బరువు తగ్గారు. మరోవైపు 50 కేజీల విభాగంలో 100 గ్రాముల బరువు ఎక్కువగా ఉందని ఆమెపై ఒలింపిక్ సంఘం అనర్హత వేటు వేసింది. తన పతకం నిలుపుకునేందుకు వినేశ్ చేసిన ప్రయత్నం అంతా బూడిదలో పోసిన పన్నీరైంది. కానీ వినేశ్ పోరాటాన్ని మెచ్చుకుంటూ భారత అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

**ఆనందం 8 గంటల్లోనే కనుమరుగు**

ప్రపంచ చాంపియన్ ను ఓడించిన వినేశ్ కు... ఆ ఆనందం 8 గంటల్లోనే కనుమరుగు అయిం ది. ఈ బాధను దిగమిండటం అభిమానుల తరం కావడం లేదు.. ఈ తీవ్ర నిరాశతో అభిమానులు విచారంలో మునిగిపోయారు. కన్నీళ్ళను దిగమింగుతూ...తదుపరి పోరాటానికి సిద్ధమవుతున్నారు.

**భారత ఒలింపిక్ సంఘం**

వినేశ్ ఫోగాట్ అనర్హత వేటు గురించి భారత ఒలింపిక్ సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది. కేవలం కొన్ని గ్రాముల బరువు పెరగడంతో వినేశ్పై వేటు పడినట్టుగా తెలిపింది. అయితే ఈ విషయంలో వినేశ్ ప్రైవసీకి భంగం కలగకుండా ప్రవర్తించాలని తాము విజ్ఞప్తి చేస్తున్నామంది. అసలు అనర్హత వేటు వార్తలను పంచుకోవడం తమకు అత్యంత బాధ కలిగిస్తోందని భారత ఒలింపిక్ సంఘం వెల్లడించింది.



**ఎన్నో అనుమానాలు**

వినేశ్ ఫోగాట్ విషయంలో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ తీసుకున్న నిర్ణయం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయంపై సవాల్ చేసేందుకు ఐవోఏ సిద్ధమవుతున్నట్టు సమాచారం. అసోసియేషన్ నిబంధనల ప్రకారం ఏదన్నా పోటీ జరిగే రోజున కొన్ని గంటల ముందు బరువుతోపాటు వైద్య పరీక్షలను ఖచ్చితంగా నిర్వహిస్తారు. అయితే మంగళవారం రాత్రి సెమీస్ పోరులో తలపడిన ఫోగాట్, కొన్ని గంటల తరువాత, బుధవారం ఉదయానికే బరువు పెరగడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఒలింపిక్ కమిటీ ఈ విషయం పై పునఃసమీక్ష చేయటానికి నిరాకరిస్తే మాత్రం ఫోగాట్పై అనర్హత వేటు కొనసాగుతుంది. వినీష్ అనర్హతపై మాత్రం అభిమానులే కాదు పలువురు నేతలు సైతం తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వినేశ్ ఓడించిన వీరెవరూ తక్కువ వారు కాదు**

వినేష్ ఫోగట్ డిఫెండింగ్ ఒలింపిక్ ఛాంపియన్ జపాన్కు చెందిన యుయి సుసాకి ని ఓడించి క్వార్టర్ ఫైనల్కు చేరుకుంది. అక్కడ యూరోపియన్ ఛాంపియన్, ఉక్రెయిన్కు చెందిన ఒక్సానా లివాచ్పై గెలిచింది, .. సెమీ-ఫైనల్స్లో క్యూబాకు చెందిన పాన్ అమెరికన్ గేమ్స్ ఛాంపియన్ యుస్నీలిస్ గుజ్మాన్పై వినేశ్ విజయాలు సాధించింది. సెమీఫైనల్లో క్యూబా రెజ్లర్ యుస్నీలిస్ గుజ్మాన్ లోపెజ్పై ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ఒలింపిక్స్లో రెజ్లింగ్ ఫైనల్కు చేరిన తొలి భారతీయ మహిళగా వినేశ్ రికార్డు సృష్టించింది.

**నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్**



వినేశ్ ఫోగాట్‌పై అనర్హత వేటు పడడంపై భారత క్రీడాభిమానులతో పాటు భారతప్రధాని సహా పలువురు నిర్వేదం వ్యక్తం చేశారు. వినేశ్కు అండగా నిలుస్తూ ట్వీట్లు చేస్తున్నారు.పారిస్ ఒలింపిక్స్లో అనర్హత వేటు పడిన వినేశ్ ఫోగట్కు ప్రధాని మోదీ అండగా నిలిచారు. 'వినేశ్ నువ్వు భారత్కు గర్వకారణం. నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్. దేశ ప్రజలందరిలో స్ఫూర్తి నింపావు. ఇలా జరగడంపై నాకు కలిగిన నిరాశ మాటల్లో చెప్పలేకపోతున్నాను. నీ పట్టుదల నాకు తెలుసు. సవాళ్లను ఎదుర్కోవడమే నీ సహజతత్వం. మరింత బలంతో ముందుకెళ్లాలి. మీ గెలుపు కోసం చూస్తున్నామంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.స్వర్ణ పతక రేసులో ఉన్న ఫొగాట్పై అనూహ్యంగా అనర్హత వేటు పడటంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది పీడకల అయితే బాగుండు... నిజం కాకపోతే బాగుండని మహింద్ర ట్వీట్ చేశారు.



నిత్య




# భారత హాకీ జట్టుకు కాంస్యం

## 2-1తో స్పెయిన్‌పై గెలుపు

పారిస్: ఒలంపిక్స్లో భారత హాకీ జట్టు కాంస్య పతకం సాధించింది. గురువారం జరిగిన కాంస్య పతక పోరులో 2-1తో స్పెయిన్పై గెలుపొందింది. కెప్టెన్ హర్మన్ప్రీత్ సింగ్ (30వ నిమిషం, 33వ నిమిషం) రెండు గోల్స్ చేసి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. తొలి క్వార్టర్లో ఇరు జట్లు గోల్ చేయలేకపోయాయి. రెండో క్వార్టర్ ఆరంభంలో (18వ నిమిషం) స్పెయిన్ ఆటగాడు మార్క్ మిరలెస్ పెనాల్టీ స్ట్రోక్ను గోల్గా మార్చాడు. దీంతో ఆ జట్టు ఆధిక్యంలోకి వెళ్లింది. 29వ నిమిషంలో భారత్కు పెనాల్టీ కార్నర్ లభించింది. దానిని హర్మన్ప్రీత్ గోల్గా మలిచేందుకు ప్రయత్నించినా స్పెయిన్ గోల్కీపర్ అడ్డుకున్నాడు. వెంటనే మరో పెనాల్టీ కార్నర్ లభించగా భారత్ దానిని సద్వినియోగం చేసుకుంది. ఈ సారి హర్మన్ప్రీత్ ఎలాంటి పొరపాటు చేయకుండా బంతి గోల్ పోస్టోకి పంపి స్కోరును 1-1తో సమం చేశాడు. మూడో క్వార్టర్ మొదలైన కాసేపటికే పెనాల్టీ కార్నర్తో హర్మన్ప్రీత్ మరో గోల్ చేశాడు. దీంతో భారత్ 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత మూడు పెనాల్టీ కార్నర్లు సాధించిన ఇండియా వాటిని గోల్స్గా మలచలేకపోయింది. మ్యాచ్ మరో నిమిషంలో ముగుస్తుందనగా స్పెయిన్కు ఓ పెనాల్టీ కార్నర్ లభించింది. భారత్ దాన్ని సమర్థంగా అడ్డుకుంది.

## సెమీస్‌కు దూసుకెళ్లిన

# రెజ్లర్ అమన్ సహ్రావత్



పారిస్: పారిస్ ఒలింపిక్స్లో భారత రెజ్లర్ అమన్ సహ్రావత్ అదరగొడుతున్నాడు. పురుషుల 57 కేజీల విభాగంలో సెమీస్కు చేరి పతక ఆశలు రేపుతున్నాడు. క్వార్టర్స్లో అమన్ 12-0 తేడాతో అబాకరోవ్ (అల్బేనియా)పై విజయం సాధించాడు. తొలి రౌండ్లో మూడు పాయింట్లు సాధించిన అమన్.. రెండో రౌండ్లో జోరు పెంచాడు. ప్రత్యర్థికి ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. అబాకరోవ్ను ఐదుసార్లు కిందపడేసి 10 పాయింంట్లు సాధించి తిరుగులేని ఆధిక్యంలో నిలిచాడు. చివర్లో మరో పాయింట్ సాధించి అద్భుతమైన విజయంతో సెమీస్కు దూసుకెళ్లాడు. గురవారం రాత్ర జరగనున్న సెమీస్లో హిగుచి (జపాన్)ను ఓడిస్తే భారత్కు రెజ్లింగ్లో పతకం ఖాయమైనట్లే.

అంతకుముందు అమన్ ప్రిక్వార్టర్స్లో 10-0 తేడాతో వ్లాదిమిర్ (నార్త్ మాసిడోనియా)ని మట్టికరిపించాడు.

అమన్ ప్రత్యర్థిపై తొలి రౌండ్ ఆరంభం నుంచే ఆధిపత్యం ప్రదర్శించాడు. మొదటి రౌండ్లో వ్లాదిమిర్ను రెండుసార్లు కిందపడగొట్టి నాలుగు పాయింట్లు సాధించాడు. తర్వాత కూడా జోరు కొనసాగించి మరో రెండు పాయింట్లు రాబట్టాడు. రెండో రౌండ్లో కూడా భారత్ రెజ్లర్కు ప్రత్యర్థి నుంచి పెద్దగా ప్రతిఘటన ఎదురుకాలేదు.

**నిరాశపర్చిన అంశు మాలిక్**

మరోవైపు, మహిళల 57 కేజీల ప్రిక్వార్టర్స్లో అంశు మాలిక్ నిరాశపర్చింది. 2-7 తేడాతో హెలెన్ లూయిస్ (అమెరికా) చేతిలో ఓటమి చవిచూసింది. తొలి రౌండ్లో అమెరికా రెజ్లర్ రెండు పాయింట్లు సాధించింది.

రెండో రౌండ్లో ఆమె మరింత జోరు పెంచింది. మాలిక్కు ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. అంశును రెండుసార్లు కిందపడగొట్టి నాలుగు పాయింట్లు సాధించి భారీ ఆధిక్యం సాధించింది.

భారత రెజ్లర్ చివర్లో రెండు పాయింట్లు రాబట్టినా ఫలితం లేకపోయింది.అయితే, హెలెన్ ఫైనల్కు చేరితే మాలిక్ రెపిచేజ్ రౌండ్ ద్వారా కాంస్య పతకం కోసం పోరాడేందుకు అవకాశం ఉంటుంది.



# వినేశ్ ఎదుర్కొన్న కష్టాన్ని అర్థం చేసుకోగలను

## బంగారు పతక విజేత సారా హిల్డర్‌బ్రాంట్

పారిస్: రెజ్లర్లు బరువు తగ్గించుకోవడంలో ఎదుర్కొనే కష్టాన్ని అర్థం చేసుకోగలనని పారిస్ ఒలంపిక్స్లో స్వర్ణం గెలిచిన అమెరికా రెజ్లర్ సారా హిల్డర్బ్రాంట్ వెల్లడించింది. బుధవారం అర్ధరాత్రి (భారత కాలమానం ప్రకారం) జరిగిన ఫైనల్లో క్యూబా రెజ్లర్ గుజ్మన్ లోపేజ్పై విజయం సాధించిన సారా గోల్డ్ను కైవసం చేసుకుంది. లోపేజ్కు రజతం దక్కగా.. జపాన్ క్రీడాకారిణి సుసాకీ, చైనా రెజ్లర్ జికీ ఫెంగ్ కాంస్యాలు అందుకొన్నారు. ఈ సందర్భంగా రెజర్ల బరువుపై గోల్డ్ విన్నర్ సారా కీలక వ్యాఖ్యలు చేసింది. వినేశ్ బాధను అర్థం చేసుకోగలనని పేర్కొంది. వినేశ్ గొప్ప అథ్లెట్. అద్భుతమైన రెజ్లర్. ఆమెపై అనర్హత వేటు పడటం బాధాకరం. బరువు కోసం నేను కూడా చాలా చేశా.

ఆమె కష్టాన్ని అర్థం చేసుకోగలను. ఈ వార్త తెలియగానే ఫైనల్లో తలపడకుండానే బంగారు పతకం వచ్చిందనుకున్నా. పారిస్ ఒలింపిక్స్లో విజేతగా నిలిచానని భావించా. కానీ, గంట వ్యవధిలోనే నా సంబరాలకు బ్రేక్ పడింది. ఫైనల్లో లోపేజ్తో తలపడాలని తెలిసింది. చివరికి విజేతగా నిలవడం ఆనందంగా ఉంది. నేను కూడా చాలా బరువు తగ్గాల్సి వచ్చింది. అందుకోసం తీవ్రంగా శ్రమించా. వినేశ్ విషయంలో ఇలా జరుగుతుందనుకోలేదు. సెమీస్లోనూ చాలా అద్భుతంగా ఆడింది. కానీ, ఆమెకు ఒలింపిక్స్ ఇలా ముగుస్తుందనుకోలేదు. మనస్ఫూర్తిగా వినేశ్కు నా మద్దతు తెలుపుతున్నా. ఆమె గొప్ప పోరాటయోధురాలు. రెజ్లర్గానే కాకుండా వ్యక్తిగతంగానూ మంచి మనిషి అని సారా తెలిపింది

# ‘మూడేళ్ల నిషేధం’పై అంతిమ్ ఆసక్తికర కామెంట్స్


పారిస్ (ఫ్రాన్స్): యువ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ ఆమె సోదరిని ఒలంపిక్ గేమ్స్ విలేజ్లోకి తన అక్రిడిటేషన్తో పంపించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీంతో క్రమశిక్షణ రాహిత్యం కింద భారత ఒలింపిక్ సంఘం ఆమెపై చర్యలు చేపట్టే అవకాశం ఉంది. ఈ వ్యవహారంపై అంతిమ్ తొలిసారిగా స్పందించింది. తనను, తన సోదరిని అరెస్టు చేసినట్లు వార్తలు వస్తున్నాయని, వాటిలో నిజం లేదని చెప్పింది. ఈ మేరకు ఓ మీడియా ఛానల్కు వెల్లడించింది.

నిన్న నాకేదీ కలిసి రాలేదు. పారిస్ ఒలంపిక్స్ క్వార్టర్స్లో నా బౌట్ ఓడిపోయా. ఆ తర్వాత నుంచి నేను, నా సోదరి అరెస్టు అయినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కానీ, అలాంటిదేమీ జరగలేదు. ఓటమి తర్వాత నాకు జ్వరం వచ్చింది. ఓపిక లేకపోవడంతో నా సోదరి హోటల్కు తీసుకెళ్తానంది. కోచ్ల అనుమతి తీసుకుని హోటల్కు వెళ్లిపోయాం. ఒలింపిక్ గ్రామంలో ఉన్న నా వస్తువుల్లో కొన్ని మాకు అవసరమయ్యాయి. నేను నిద్రపోయిన తర్వాత నా సోదరి అక్రిడిటేషన్ కార్డు తీసుకుని ఒలింపిక్ గ్రామానికి వెళ్లింది. వస్తువులను తీసుకెళ్లొచ్చా? అని అక్కడి అధికారులను అడిగింది. వాళ్లు ఆమె

### అవన్నీ అవాస్తవాలు.. నన్ను అరెస్టు చేయలేదు

దగ్గరున్న అక్రిడిటేషన్ కార్డు తీసుకుని నా సోదరిని పోలీసు స్టేషన్కు తీసుకెళ్లారు. వెరిఫికేషన్ కోసం మాత్రమే ఆమె స్టేషన్కు వెళ్లింది. మమ్మల్ని అరెస్టు చేయలేదు. కొంతసేపటి తర్వాత కార్డు ఇచ్చి ఆమెను పంపించారు అని అంతిమ్ వివరించింది.

క్యాబ్లో ప్రయాణించి సొమ్ము చెల్లించలేదంటూ తన వ్యక్తిగత సిబ్బందిపై వచ్చిన ఆరోపణలపైనా అంతిమ్ స్పందించింది. వాటిల్లో నిజం లేదు. నా ఓటమితో కోచ్లు నిరాశ చెందారు. నాతో మాట్లాడేందుకు హోటల్కు వచ్చారు. నా గది చాలా పైన ఉండటంతో డబ్బులు తీసుకురావడానికి కొంత ఆలస్యమైంది. దీంతో క్యాబ్ డ్రైవర్ వాదనకు దిగాడు. సమాచారలోపం కారణంగా ఇదంతా జరిగింది అని ఆమె తెలిపింది. ఇక, దుర్వినియోగం ఆరోపణలతో ఆమె అక్రిడిటేషన్ను ఒలింపిక్ నిర్వాహకులు రద్దు చేసిన సంగతి తెలిసిందే.



# అదంతా జోక్.. విజయదాహం తీరదు



## శ్రీలంక సిరీస్‌పై స్పందించిన రోహిత్

ముంబై: టీ20 సిరీస్ నెగ్గాక.. శ్రీలంకపై అలవోకగా వన్డే సిరీస్ను కూడా కొట్టేస్తుందని భారత్పై భారీ అంచనాలే ఉన్నాయి. అనూహ్యంగా మూడు వన్డేల సిరీస్ను 2-0 తేడాతో (ఒక మ్యాచ్ టై) శ్రీలంక సొంతం చేసుకుంది. మరీ ముఖ్యంగా నిర్ణయాత్మకమైన మూడో మ్యాచ్లో కనీసం పోరాడకుండానే భారత బ్యాటర్లు చేతులెత్తేయడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. మ్యాచ్ ఫలితంపై కెప్టెన్ రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

స్పిన్ను ఎదుర్కోవడంలో భారత బ్యాటర్లు ఇబ్బందిపడటంపై ఆందోళన అక్కర్లేదు. అయితే, కొన్ని అంశాలపై మేం తీవ్రంగా దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

ఈ సిరీస్ సందర్భంగా తీవ్ర ఒత్తిడిని చవిచూశాం. టీ20 ప్రపంచకప్ నెగ్గాక ఆత్మసంతృప్తితో ఉన్నామనేది జోక్ మాత్రమే. నేను కెప్టెన్గా ఉన్నంతకాలం విజయదాహం తీరదు. ఈ సిరీస్లో శ్రీలంక చాలా బాగా ఆడింది. పిచ్ పరిస్థితులను అర్థం చేసుకోవడంలో మేం విఫలమయ్యాం. చివరికి మెరుగైన ప్రదర్శన ఇవ్వలేదు.

మిడిల్ ఓవర్లలో ఎలా ఆడాలనేది తెలుసుకొనేందుకు ఈ సిరీస్ ఉపయోగపడింది.

మేం ఎక్కడ మెరుగవ్వాలనే దానిపై చర్చించుకుంటాం. సిరీస్ పోయినంత మాత్రాన ప్రపంచం ముగిసిపోదు. మా ప్లేయర్లు చాన్నాళ్లుగా నిలకడైన ఆటతీరు కొనసాగిస్తున్నారు అని రోహిత్ తెలిపాడు.

**మా కోచ్ చాలా యాక్టివ్: శ్రీలంక కెప్టెన్**

నేనిప్పుడు అత్యంత సంతోషకరమైన కెప్టెన్ను. సిరీస్ ఆసాంతం మా జట్టు అద్భుతంగా ఆడింది. భారత్ బ్యాటింగ్ లైనప్ బలమైందని తెలుసు.

దీంతో మేం ఎంతో మెరుగ్గా ఉండే స్పిన్పై దృష్టిసారించాం. మా కోచ్ సనత్ జయసూర్య చాలా యాక్టివ్. ఆటగాళ్లకు కావాల్సినంత స్వేచ్ఛ ఇచ్చాడు. జట్టులోని వాతావరణం చాలా బాగుంది అని శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక వ్యాఖ్యానించాడు.

**మరికొన్ని మ్యాచ్ విశేషాలు..**

భారత్ 27 ఏళ్ల తర్వాత శ్రీలంకకు ద్వైపాక్షిక సిరీస్ను కోల్పోయింది. చివరిసారిగా 1997లో టీమ్ఇండియాపై లంక సిరీస్ను సాధించింది.

భారత్పై ఒక వన్డేలో స్పిన్నర్లే అత్యధిక వికెట్లు తీయడం ఐదోసారి.


ప్రతిసారీ లంకనే ప్రత్యర్థి. కొలంబో వేదిక కావడం గమనార్హం.

ఒక ద్వైపాక్షిక సిరీస్లో స్పిన్నర్లకే అత్యధిక వికెట్లు ఇచ్చిన తొలి జట్టుగా భారత్ నిలిచింది. గరిష్ఠంగా 3 వన్డేల సిరీస్లో స్పిన్నర్లకే 27 వికెట్లు దక్కాయి.

## రాజ్యసభ నుంచి విపక్షాలు వాకౌట్

# వినేశ్‌ను అవమానించినట్లే

- సభలో విపక్ష నేతల తీరుపై ఛైర్మన్ అసహనం
- విపక్షాలపై ధన్‌ఖడ్ సీరియస్



ఢిల్లీ: పారిస్ ఒలంపిక్స్ లో ఫైనల్కు చేరి చరిత్ర సృష్టించిన స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ పై అనర్హత వేటు పటడం యావత్ భారతావనిని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆమెకు న్యాయం జరిగేలా చూడాలంటూ విపక్ష నేతలు కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలోనే వినేశ్ అనర్హతకు దారితీసిన పరిస్థితులపై చర్చకు రాజ్యసభ లో విపక్షాలు పట్టుబట్టాయి. ఇందుకు ఛైర్మన్ జగదీప్ ధన్ఖడ్ నిరాకరించడంతో ప్రతిపక్ష ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేశారు.

ఈ పరిణామాలతో విపక్ష నేతల తీరుపై ఛైర్మన్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. వినేశ్పై అనర్హత పడినందుకు వారి (ప్రతిపక్షాలు) హృదయం మాత్రమే ద్రవిస్తున్నట్లు వారు మాట్లాడుతున్నారు. ఆ అమ్మాయి పరిస్థితి చూసి దేశం మొత్తం బాధపడుతోంది. కానీ, దీన్ని రాజకీయం చేస్తే అది ఆమెను అవమానపర్చినట్లే. ఆమె ప్రయాణం సుదీర్ఘంగా ఉంది అని ధన్ఖడ్ అన్నారు.

అంతకుముందు సభలో కేంద్రమంత్రి జేపీ నడ్డా దీనిపై మాట్లాడారు.

వినేశ్కు యావత్ దేశం అండగా ఉంది. ఆమె ఛాంపియన్లకే ఛాంపియన్ అని మోదీ నిన్న అన్నారు. 140 కోట్ల మంది భావన కూడా అదే.

దురదృష్టవశాత్తూ ఈ అంశాన్ని సభలో మనం విపక్షం, అధికార పక్షం అన్నట్లు విభజిస్తున్నాం. ఆమె విషయంలో కేంద్రం, క్రీడాశాఖ, భారత ఒలింపిక్ మండలి సాధ్యమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయి అని నడ్డా వివరించారు.

కేంద్రం మౌనం ఎందుకు?: కాంగ్రెస్

మరోవైపు ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ రణ్దీప్ సుర్జేవాలా మాట్లాడుతూ.. ఈ కష్ట సమయం నుంచి ఆమె కోలుకుని మళ్లీ బలంగా తిరిగొస్తుందని దేశమంతా విశ్వసిస్తోంది.

కానీ కేంద్రం ఎందుకు దీనిపై మౌనంగా ఉంటోంది? చేజారిన ఆ పతకం వినేశ్ ఒక్కదానిదే కాదు..


మన దేశానిది.

దీనిపై భారత ఒలింపిక్ సంఘం.. అంతర్జాతీయ ఒలింపిక్ సంఘంతో మాట్లాడాలి.

ఆమెకు రజతం వచ్చేలా చూసే బాధ్యత కేంద్రానిదే అని అన్నారు.

# వినేశ్.. నిర్ణయం మార్చుకో

## స్పందించిన ఆమె పెద్దనాన్న మహావీర్ ఫొగాట్



ఢిల్లీ: పారిస్ ఒలంపిక్స్ నుంచి అనర్హత వేటుకు గురైన భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ వీడ్కోలు పలకడం సంచలనంగా మారింది. దేశవ్యాప్తంగా ఆమెకు మద్దతు తెలుపుతూ పోస్టులు పెట్టారు. వినేశ్ చిన్ననాటి కోచ్, ఆమె పెద్దనాన్న మహావీర్ ఫొగాట్ స్పందించారు. వీడ్కోలు నిర్ణయంపై పునరాలోచన చేయాలని.. అవసరమైతే తాను కూర్చొని మాట్లాడతానని మహవీర్ వెల్లడించారు. ఫ్రీస్టైల్ 50 కేజీల విభాగంలో ఫైనల్కు చేరిన వినేశ్పై అదనపు బరువు కారణంగా అనర్హత వేటు పడిన విషయం తెలిసిందే.

రెజ్లింగ్కు వీడ్కోలు పలుకుతున్నట్లు ఉదయం 5 గంటలకు చెప్పింది. పతకం సాధించేందుకు చేరువగా వచ్చి కోల్పోవడం మానసికంగా ఇబ్బందికి గురిచేసింది. దీంతో ఆమె ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, రిటైర్మెంట్ నుంచి వెనక్కి రావాలని చెబుతున్నా. ఆమెతో కూర్చొని అర్థమయ్యేలా వివరిస్తా. మళ్లీ తీవ్రంగా సాధన చేస్తే విజేతగా నిలవడం పెద్ద కష్టం కాదు. ఎవరైనా సరే మెడల్కు దగ్గరగా వచ్చినప్పుడు ఈ ఆలోచనలే వస్తాయి. అయితే, కోపంగా ఉన్నప్పుడు ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారు అని మహవీర్ ఫొగాట్ వెల్లడించారు. అనర్హత వేటు పడిన వెంటనే వినేశ్కు మద్దతుగా మహవీర్ స్పందించారు. వచ్చే ఒలంపిక్స్కు సిద్ధం చేస్తానంటూ హామీనిచ్చారు.

**వ్యవస్థలతో అలసిపోయింది: శశిథరూర్**

వినేశ్ రిటైర్మెంట్ తీసుకోవడంపై ఎంపీ శశిథరూర్ ఎక్స్ వేదికగా స్పందించారు. వ్యవస్థలతో ఈ యువతి అలసిపోయింది. అలాగే పోరాటంతోనూ ఈ యువతి అలసిపోయింది అని శశిథరూర్ పోస్టు పెట్టారు. సాంకేతికంగా ఆమెపై అనర్హత వేటుపడటంపై శశిథరూర్ మాట్లాడుతూ.. ఈ వార్త వినగానే చాలా నిరుత్సాహపడ్డా. అక్కడ ఏం జరిగిందనేది నాకు తెలియదు. దీనిపై అవసరమైన చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. ఎంపీ, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ సోషల్ మీడియా వేదికగా తన మద్దతును తెలియజేశారు. వినేశ్.. బాధపడొద్దు. దేశం మొత్తం నీతో ఉంది అని పోస్టు చేశారు.

# లక్ష్యసేన్ పోరాటం సూపర్బ్



పారిస్: సెమీస్ వరకు అద్భుతంగా ఆడిన లక్ష్యసేన్.. అక్కడ కాస్త తడబాటుకు గురయ్యాడు. దీంతో పతక రేసులో వెనుకబడిపోయాడు. పారిస్ ఒలంపిక్స్లో బంగారు పతకం సాధించిన విక్టర్ ఆక్సెల్సెన్ భారత స్టార్ షట్లర్పై ప్రశంసల వర్షం కురిపించాడు. సెమీస్లో వీరిద్దరే తలపడిన సంగతి తెలిసిందే. అయితే, ఒలింపిక్స్లో సెమీస్కు చేరిన తొలి భారత షట్లర్గా 22 ఏళ్ల లక్ష్య సేన్ ఘనత సాధించాడు. ఇక కాంస్య పోరులోనూ చివరి వరకూ పోరాడి మలేషియా ఆటగాడు లీ జి జియా చేతిలో లక్ష్యసేన్ పరాజయం చవిచూశాడు.

లక్ష్యసేన్.. మున్ముందు మరింతగా శ్రమించాలి బ్రదర్. నీ ఆటపట్ల ఎల్లవేళలా గర్వపడుతూ ఉండు. లక్ష్య అద్భుతమైన ఆటగాడు. ఈ ఒలింపిక్స్లో అతడు చూపించిన పోరాటం సూపర్బ్. నేను ఎదుర్కొన్న కఠిన ప్రత్యర్థుల్లో అతడు ఒకరు. రాబోయే నాలుగేళ్లలో ఒలింపిక్స్ బంగారు పతకం సాధించే వారిలో అతడే హాట్ ఫేవరెట్. ఆల్ ది బెస్ట్ లక్ష్యసేన్. ఇప్పుడు ఈ పారిస్ ఒలింపిక్స్లో సెమీస్కు చేరిన ప్రతి ఒక్కరూ పతకం సాధించేందుకు అర్హులే. ఒలింపిక్స్లో అద్భుతమైన ప్రదర్శన చేసిన వారందరికీ కంగ్రాట్స్ అని విక్టర్ ఆక్సెల్సెన్ తెలిపాడు. భారత స్టార్ షట్లర్ లక్ష్యసేన్లో ఛాంపియన్కు కావాల్సిన అన్ని లక్షణాలు ఉన్నాయని.. మానసికంగా దృఢంగా మారాల్సిన అవసరం ఉందని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ సూచించాడు.

# రాజ్యసభకు ఫొగాట్...?

- ధైర్యానికి ప్రతీకగా నిలిచిన వినేశ్ ఈ పదవికి తగిన వ్యక్తి
- కోట్లాది మంది ప్రజల హృదయాలను గెల్చుకున్నారు
- గోల్డ్ మెడల్ విజేతలకిచ్చే సౌకర్యాలనే కల్పించాలి
- హరియాణా మాజీ సీఎం భూపిందర్ సింగ్ డిమాండ్



ఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్కు చేరిన వినేశ్ ఫొగాట్ పతకం సాధిస్తుందని గంపెడంత ఆశతో ఎదురుచూసిన భారతీయులకు అనర్హత రూపంలో షాక్ తగిలింది. ఈ క్లిష్ట సమయంలో ఆమెకు దేశమంతా అండగా నిలిచింది. హరియాణా మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత భూపిందర్ సింగ్ హుడా ఒక అడుగు ముందుకు వేసి, ఆమెను రాజ్యసభకు నామినేట్ చేయాలన్నారు.

అలాగే ఆయన కుమారుడు దీపిందర్ సింగ్ హుడా కూడా ఇదే తరహాలో స్పందించారు. ఫైనల్కు చేరిన వినేశ్ ఆట నుంచి వైదొలగాల్సి వచ్చినప్పటికీ.. కోట్లాది మంది ప్రజల హృదయాలను గెల్చుకున్నారు. క్రీడా వ్యవస్థ ఓడిపోయింది. బంగారు పతక విజేతలకు ఇచ్చే సౌకర్యాలనే ఆమెకు కల్పించాలి. ధైర్యం, స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన ఆమే ఈ పదవికి తగిన వ్యక్తి అని దీపిందర్ హుడా అన్నారు.

దీనిపై వినేశ్ పెదనాన్న మహవీర్ ఫొగాట్ స్పందించారు. మరి భూపిందర్ సింగ్ హుడా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గీతా ఫొగాట్ (మహవీర్ కుమార్తె)ను ఎందుకు రాజ్యసభకు పంపలేదు..? అని ప్రశ్నించారు.

ఒలింపిక్స్ ఫైనల్లో అనర్హతకు గురైన భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ రెజ్లింగ్కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఎక్స్లో పోస్టు చేసింది. తల్లిలాంటి కుస్తీ నా మీద గెలిచింది. నేను ఓడిపోయాను. నన్ను క్షమించండి. మీ కల, నా ధైర్యం విచ్ఛిన్నమయ్యాయి. ఇక పోరాడే బలం లేదు. మీ అందరికి ఎప్పటికీ రుణపడి ఉంటా అని పేర్కొంది. పారిస్ ఒలింపిక్స్లో ఫైనల్ చేరిన వినేశ్.. అనూహ్య రీతిలో అదనపు బరువుతో అనర్హతకు గురికావడం ఆమెపై తీవ్ర ప్రభావం చూపింది.

# అక్కినేని ఇంటికి కొత్త కోడలు



అక్కినేని నాగచైతన్య మరో పెండ్లికి సిద్ధమయ్యాడన్న వార్తలపై అధికారిక అప్‌డేట్ వచ్చేసింది. ముందుగా వచ్చిన వార్తల ప్రకారం నాగచైతన్య -నటి శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం జరిగింది. ఇవాళ ఉదయం 9:42 గంటలకు నిశ్చితార్థం పూర్తయింది. ఈ విషయాన్ని నాగార్జున స్వయంగా ప్రకటించాడు. శోభితా ధూళిపాళ్ల - నాగచైతన్య నిశ్చితార్థం వేడుక గురువారం ఉదయం 9:42 గంటలకు జరిగినట్లు హీరో నాగార్జున ఎక్స్‌వేదికగా ప్రకటించారు. దీంతో వారి ఎంగేజ్‌మెంట్ అధికారికంగా ధృవీకరించినట్లు అయింది. హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంతల బంధం గురించి అందరికి తెలిసిందే. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట.. కొన్ని సంవత్సరాలకే విడాకులు తీసుకున్నారు. టాలీవుడ్‌లో సమంత -నాగచైతన్య జంట బెస్ట్ పెయిర్‌గా నిలుస్తుందని అందరు భావించారు. కాని వీరి మధ్య విభేదాలు రావడంతో విడాకులు తీసుకుని ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు. 2017 అక్టోబర్‌లో పెళ్లి చేసుకోగా, 2021లో విడాకులు తీసుకున్నారు. 2021 నుంచి ఒంటరిగా ఉంటున్న నాగచైతన్య.. అందరూ ఊహించినట్లే శోభితా ధూళిపాళ్ల ను వివాహమాడబోతున్నారు. సమంతతో విడాకులు తీసుకున్న తర్వాత దాదాపు మూడేండ్ల తర్వాత శోభితాతో నాగచైతన్య నిశ్చితార్థం జరిగింది. ఈ నిశ్చితార్థ వేడుకకు ఇరు కుటుంబాల సభ్యులు హాజరయ్యారు.

## ప్రేమికులంతా కనెక్ట్ అయ్యే పాగల్ వర్సెస్ కాదల్



దేవరకొండలో విజయ్ ప్రేమకథ", "ఫోకస్" వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు యంగ్ టాలెంటెడ్ హీరో విజయ్ శంకర్. ఆయన హీరోగా నటించిన కొత్త సినిమా "పాగల్ వర్సెస్ కాదల్". ఈ చిత్రంలో విషిక హీరోయిన్‌గా నటిస్తోంది. శివత్రి ఫిలింస్ బ్యానర్‌పై పడ్డాన మన్మథరావు నిర్మిస్తున్నారు. రాజేశ్ ముదునూరి దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కిన "పాగల్ వర్సెస్ కాదల్" సినిమా ఈ నెల 9న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో తన కెరీర్‌తో పాటు చిత్ర విశేషాలను తాజా ఇంటర్వ్యూలో తెలిపారు హీరో విజయ్ శంకర్. డైరెక్టర్ రాజేశ్ ముదునూరి "పాగల్ వర్సెస్ కాదల్" కథ చెప్పినప్పుడు యూనిక్‌గా ఉందనిపించింది. ప్రతి కామన్ ఆడియెన్‌కు రీచ్ అయ్యే సబ్జెక్ట్ ఇది. మనం మన లైఫ్‌లో ఇలాంటి సందర్భాలు, క్యారెక్టర్స్ చూశామనే ఫీల్ కలుగుతుంది. "పాగల్ వర్సెస్ కాదల్" సినిమాలో నేను కార్తీక్ అనే క్యారెక్టర్ చేస్తున్నాను. అతనో సాఫ్ట్ వేర్ ఎంప్లాయ్. చాలా ఇన్నోసెంట్ పర్సన్. అతను ఓ గయ్యాలి అమ్మాయిని లవ్ చేస్తుంటాడు. ఇలాంటి భిన్న వ్యక్తిత్వాలు ఉన్న ప్రేమికుల మధ్య రిలేషన్ ఎలా ముందుకు సాగింది అనేది ఎంటర్ టైన్ మెంట్, రొమాంటిక్ ఎలిమెంట్స్ తో ఆకట్టుకునేలా ఉంటుంది. ఈ తరం ప్రేమికులంతా "పాగల్ వర్సెస్ కాదల్" కథకు కనెక్ట్ అవుతారు. ప్రతి ప్రేమికుడి జీవితంలో ఇలాంటి సందర్భం ఒకటి వచ్చిందని అనిపిస్తుంది. సినిమా చూస్తే మీకు ఈ ఫీల్ తప్పకుండా కలుగుతుంది. ఈ టైటిల్ మా స్టోరీకి పర్ఫెక్ట్‌గా యాప్ట్‌గా పెట్టాం. మా మూవీలో సిచ్యువేషనల్ కామెడీ ఉంటుంది.

## పూజా కార్యక్రమాలతో పారంభమైన "దిల్ రెడ్డి"

అంజన్ కస్తూరి, సాంచి బార్తి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "దిల్ రెడ్డి". ఈ చిత్రాన్ని అంధీరజ్ ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నెం.1గా నిర్మిస్తోంది. అమ్మగారి రామరాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. చంద్రశేఖర్ వై. సి. ఈశ్వర్ రెడ్డి కో ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో పూజా కార్యక్రమాలతో దిల్ రెడ్డి సినిమా ఘనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి నటుడు తనికెళ్ల భరణి హీరో హీరోయిన్లపై క్లాప్ నిచ్చారు. త్రినయని ఫేమ్ భరద్వాజ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. దర్శక నిర్మాత అమ్మగారి రామరాజు మాట్లాడుతూ - మా ధీరజ్ ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నెం.1గా దిల్ రెడ్డి సినిమాను నిర్మిస్తున్నాం. సరికొత్త కథా కథనాలతో కంటెంట్ ఓరియెంటెడ్ మూవీ ఉంటుంది. లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చిత్రమిది. తనికెళ్ల భరణి గారు కీ రోల్ చేస్తున్నారు. చంద్రశేఖర్, ఈశ్వర్ రెడ్డి నాకు ప్రొడక్షన్ లో సపోర్ట్ గా నిలుస్తున్నారు. త్వరలోనే మా చిత్రాన్ని సెట్స్ మీదకు తీసుకెళ్తాం. మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాం అన్నారు. హీరో అంజన్ కస్తూరి మాట్లాడుతూ - నేను నటిస్తున్న మొదటి చిత్రమిది.



## 'కమిటీ కుర్రోళ్లు' ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది - నిర్మాత నిహారిక కొణిదెల



నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని ఆగస్ట్ 9న వంశీ నందిపాటి విడుదల చేసున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో గురువారం నాడు నిర్మాత నిహారిక కొణిదెల మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన సంగతులివే..

కథ విన్నాక ఈ చిత్రంలో నా పేరు మాత్రం కనిపించాలని అనుకున్నాను. ఫీచర్ ఫిల్మ్ చేయాలని అనుకున్న టైంలో అంకిత్ ద్వారా ఈ కథ నా దగ్గరకు వచ్చింది. మ్యూజిక్‌తో పాటుగా ఈ కథను నాకు వినిపించారు. అనుదీప్‌గారు అప్పటికే మ్యూజిక్ చేసేశారు. సిటీలో పుట్టి పెరిగిన నేను జాతర ఎక్స్‌పీరియెన్స్ చేయలేదు. కానీ నాకు కళ్లకు కట్టిన ట్టుగా వంశీ చూపించాడు. నెరేషన్ అద్భుతంగా ఇచ్చాడు. ఓటీటీలో అయినా థియేటర్లో అయినా సినిమా మేకింగ్ ప్రాసెస్ ఒకటే. అందుకే ఈ కథను ఎలాగైనా నిర్మించాలని ఫిక్స్ అయ్యా.

పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే జాతర చుట్టూ ఈ కథను రాసుకున్నాడు. మూడు తరాలను చూపించేలా ఈ కథ ఉంటుంది. వంశీ గారి పర్సనల్ ఎక్స్‌పీరియెన్స్‌లు కూడా ఇందులో ఉన్నాయి. వంశీ గారు పవన్ కళ్యాణ్ గారికి అభిమాని. 2019 ఎన్నికల ప్రచార టైంలో జరిగిన విషయాలను కూడా ఇందులో తన స్టైల్లో, కాస్త సెటైరికల్‌గా చూపించారు.

ముద్దపప్పు ఆవకాయ్ టైంలో నేను నటించాను. ఆ టైంలో నేను అందులో డబ్బులు కూడా పెట్టాను. అదే ప్రొడక్షన్ హౌస్ అయింది. కావాలని నిర్మాత అవ్వలేదు. అలా అయిపోయానంతే. నాకు నటించడమే ఇష్టం.

పదకొండు మంది అబ్బాయిల కారెక్టర్లో నన్ను నేను ఊహించుకొన్నాను. సినిమాను చూసే ప్రతీ ఆడియెన్ ఏదో ఒక కారెక్టర్‌తో ట్రావెల్ చేస్తారు. ప్రతీ ఒక్కరూ సినిమాకు కనెక్ట్ అవుతారు.

టాలెంట్ మాత్రమే కాదు.. క్రమశిక్షణ ఉంటేనే ఇండస్ట్రీలో ఎదుగుతారని చిరంజీవి గారు చెబుతుంటారు. ఆ క్రమశిక్షణ నేను వంశీలో చూశాను. ఆయన సినిమా కోసం చాలా కష్టపడ్డారు.

## 'మిస్టర్ బచ్చన్' అందరి అంచనాలని అందుకుంటుంది

మాస్ మహారాజా రవితేజ, హరీష్ శంకర్ కాంబో 'మిస్టర్ బచ్చన్'తో మరో మాస్ సునామీని సృష్టించడానికి సిద్ధంగా ఉంది. మూవీ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున విడుదల కానుంది. ఈ సినిమాకి సంబందించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి, టీజర్‌తో పాటు పాటలు హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్ ను లాంచ్ చేశారు. రవితేజ చెప్పిన పవర్ ఫుల్, ఇంపాక్ట్ ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. "సరిహద్దు కాపాడేవాడే సైనికుడు కాదు... సంపద కాపాడేవాడు కూడా సైనికుడే.."అనే డైలాగ్ సినిమాకి టోన్ సెట్ చేస్తుంది. రవితేజ కమాండింగ్ ప్రెజెన్స్ కట్టిపడేసింది. బచ్చన్ తన ఊర్లో జిక్కీ అనే అమ్మాయితో ప్రేమలో ఉం టాడు. ట్రైలర్‌లోని రెప్పల్ డప్పుల్ అనే హై-ఎనర్జీ నంబర్ ఒక హైలెట్‌గా నిలి చింది. పవర్ ఫుల్ వ్యక్తికి వ్యతిరేకంగా ఐటీ దాడులకు నాయకత్వం వహించడా నికి హీరో యాక్షన్‌లోకి దిగడంతో ట్రైలర్ లో ఇంటెన్స్, కాన్ఫ్లిక్ట్ నెక్స్ట్ లెవల్ కి చేరుకుంది. ట్రైలర్ ప్రామిస్ చేసినట్లుగా, ఈ మూవీ రొమాన్స్, డ్రామా, యాక్షన్ గ్రేట్ బ్లెండింగ్ ని అందిస్తోంది. టైటిల్ రోల్‌లో రవితేజ పెర్ఫార్మెన్స్, ఎనర్జీ, చరిష్మా అద్భుతంగా వుంది. మాగ్నెటిక్ ప్రెజెన్స్‌తో స్క్రీన్‌పై అదరగొట్టారు. జగపతి బాబు పవర్ ఫుల్ రోల్ ని పోషించారు.




## కాలం రాసిన కథలు ట్రైలర్

ఎం.ఎన్.వి సాగర్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం కాలం రాసిన కథలు ఈ చిత్ర ట్రైలర్ ని పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్ జగన్నాథ్ లాంచ్ చేశారు అనంతరం ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ ఆగస్టు 29న థియేటర్లో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ నేను లాంచ్ చేయడం చాలా సంతోషంగా ఉంది ట్రైలర్ చాలా అద్భుతంగా ఉంది నటీనటులు కొత్తవాళ్లయిన పరిణితి చెందిన నటన కనబడుతుంది ముఖ్యంగా ట్రైలర్లో ఐదు కథల మధ్య ఉన్న లవ్ కంటెంట్ మరియు డైలాగ్స్ చాలా ఇంట్రెస్ట్‌గా ఉన్నాయి దర్శకనిర్మత ఎంఎన్వి సాగర్ ఈ చిత్రాన్ని చాలా కాన్ఫిడెంట్గా తెరకెక్కించారని ట్రైలర్ చూస్తేనే అర్థమవుతుంది కచ్చితంగా ఈ సినిమా యూత్ ని అట్రాక్ట్ చేస్తుంది మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అని టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. దర్శకనిర్మాత ఎం. ఎన్. వి. సాగర్ మాట్లాడుతూ నేను నా అభిమాన గురువుగా భావించే డేరింగ్ డాషింగ్ డైరెక్టర్ పూరిజగన్నాథ్‌గారి తనయుడు ఆకాష్ జగన్నాథ్ మా సినిమా ట్రైలర్ లాంచ్ చేయడం నాకు చాలా సంతోషంగా ఉంది ఈనెల ఆగస్టు 29న థియేటర్లలో రాబోయే ఈ చిత్రం పూర్తి గ్రామీణ నేపథ్యంలో సాగే యూత్ ఫుల్ లవ్ మరియు ఫ్యామిలీ ఎంటర్టైనర్ డ్రామా నేచర్‌కి చాలా దగ్గరగా ఉంటుంది 60 సంవత్సరాల తర్వాత పునర్జన్మలో ఊపిరి పోసుకున్న బంధాలు నమ్మకానికి మోసానికి మధ్య బలౌవుతున్న మనసు నలిగిపోయిన మనిషి జీవితాల్లో 30 సంవత్సరాల క్రితం మొదలైన పరువు హత్యల మధ్య ఈ కథ సాగుతుంది సినిమా ఫైనల్ అవుట్ పుట్ చాలా బాగా వచ్చింది.



## బన్వర్ సింగ్ షెకావత్



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటి స్తున్న తాజా చిత్రం 'పుష్ప-2'. ది రూల్ బ్రిలి యంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్మాత్మకమైన పాన్ ఇండియా చిత్రంగా ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. డిసెంబరు 6న చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించి ఈ చిత్రంలో కీలక పాత్రను పోషిస్తున్న ఫహాద్ ఫాజిల్ క్యారెక్టర్‌కు సంబం ధించిన పోస్టర్‌ను ఫహాద్ ఫాజిల్ పుట్టిన రోజు సంద ర్భంగా విడుదల చేశారు. బన్వర్ సింగ్ షెకావత్‌గా పుష్ప ది రైజ్‌లో ఆకట్టుకున్న ఫహాద్ ఈ చిత్రంలో అంతకు మించి క్రేజీగా ఆడియన్స్‌ను ఆకట్టుకోబో తున్నాడు. గల్ల లుంగీ ధరించి.. ఒక చేతిలో గన్‌తో... మరో చేతిలో గొడ్డలితో ఫహాద్ ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నాడు.

## 'హరి హర వీరమల్లు' లో అనుపమ్ ఖేర్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీరమల్లు'పై దేశ వ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ పీరియాడికల్ యాక్షన్ చిత్రానికి మరో అదనపు ఆకర్షణ తోడైంది. లెజెండరీ భారతీయ నటులలో ఒకరైన అనుపమ్ ఖేర్ 'హరి హర వీరమల్లు'లో భాగ మయ్యారు. ఈ చిత్రంలో ఆయన అత్యంత విలువైన, గౌరవనీయమైన పాత్ర పోషిస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తొలిసారిగా లెజెండరీ నటుడు అనుపమ్ ఖేర్‌తో తెరను పంచుకోబోతున్నారు. ఈ ఇద్దరు అగ్ర నటుల కలయికలో వచ్చే సన్నివేశాలు సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అభిమానులను ఎంతగానో అలరిస్తాయని నిర్మాతలు చెబుతున్నారు.

## 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'

బాక్సాఫీస్ సెన్సేషన్ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా బెంగళూరులో భారీ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి సినిమాపై



భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించనున్నారు. పూజా కార్యక్రమాల్లో సంప్రదాయానికి అనుగుణంగా నటుడు, నిర్మాత యశ్, నిర్మాత వెంకట్ కె.నారాయణ, వారి కుటుంబ సభ్యులతో కలిసి సినిమా విజయం సాధించాలని దేవుడి ఆశీస్సులు కోరారు. పూజా కార్యక్రమాల్లో చిత్ర యూనిట్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరై టీమ్‌కి అభినందనలు తెలిపారు. కెజియఫ్ తర్వాత యశ్ ఎలాంటి సినిమా చేస్తారోనని ఆసక్తిగా ఎదురు చూసిన అభిమానుల నిరీక్షణకు ఈరోజుతో తెరపడింది.







PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.